ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు  : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 10 పేజీలు: 12 వెల: 6.50



పెండింగ్ నిధులు మంజూరు చేయండి: సిఎం జగన్ 2లో

ఆడుదాం ఆంధ్రా.. రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు 3లో







# మన పివి భారత 'రత్న'ం



## ఆర్థిక సంస్కరణల అగ్రనేతకు అత్యున్నత గౌరవం

### బహుభాషా కోవిదుడు, రాజనీతిజ్ఞుడైన తెలుగు బిడ్డ మాజీ ప్రధాని పివి



పివి నరసింహారావు, స్వామినాథన్, చరణ్‌సింగ్‌లపై మరికొన్ని కథనాలు- 9లో



డా. ఎం.ఎస్. స్వామినాథన్



మాజీ ప్రధాని చరణ్ సింగ్

### హరిత విప్లవ పితామహుడు డా. ఎం.ఎస్. స్వామినాథన్
### రైతు సంక్షేమనేత, మాజీ ప్రధాని చౌధురి చరణ్‌సింగ్‌లకు కూడా 'భారతరత్న' పురస్కారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదిలో ఐదుగురికి భారతరత్న పురస్కారాలనుప్రకటించింది. మాజీ ప్రధానమంత్రులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్‌లతోపాటు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు తాజాగా భారతరత్న ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రధానిమోడీ ఈమేరకు తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ఈ వివరాలు ప్రకటించారు. అంతకుముందే బీహార్ మాజీ సిఎం కర్పూరీఠాకూర్, బిజెపి వ్యవస్థాపకనేతల్లో ఒకరైన లోహపురుష్ ఎల్కే అద్వానీలకు కేంద్రం భారతరత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. పాములపర్తి వెంకట నరసింహారవు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో జన్మించారు. ఉస్మా >>2

# భిన్నత్వంలో ఏకత్వమే భారత్ మంత్రం

## విభజనకు ఆస్కారం లేదు: ప్రధాని మోడీ


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భిన్నత్వంలో ఏకత్వం అనేది మన మంత్రమని, దానిలో విభజనకు ఆస్కారమే లేదని ప్రధాని నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఆధ్యాత్మిక గురువు, గౌడీయ మిషన్ వ్యవస్థాపకుడు శ్రీల ప్రభుపాద 150వ జయంతిని పురస్కరించుకుని గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'దేశం పురోగమిస్తున్నకొద్దీ అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం కలిసే ప్రయాణిస్తాయి. ఒకపక్క అయోధ్య, మధుర-బృందావనం రూపురేఖలు మార్చుకుంటుంటే మరోపక్క వందేభారత్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 15వ శతాబ్దికి చెందిన చైతన్య మహాప్రభుకు శ్రీకృష్ణుడంటే మిక్కిలి ఆరాధన. ఆధ్యాత్మిక ప్రక్రియను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఖ్యాతి ఆయనదే. ఆనందంతో దైవాన్ని చేరుకునే మార్గాన్ని ఆయన చూపించారు. ఎంతో భక్తితో జీవిస్తున్నా నాకు నేను ఒక దశలో ఏదో తెలియని శూన్యాన్ని అనుభవించాను. భజన కీర్తనలతో మళ్లీ ఆనందాన్ని పొందాను. చైతన్య మహాప్రభు సంప్రదాయ శక్తి ఏమిటో >>2

# పోల'వరం' పూర్తి చేయండి

## వెంటనే రూ.12,911 కోట్లు విడుదల చేసి ప్రాజెక్టుకు సహకరించాలని ప్రధానిని కోరిన సిఎం జగన్

## ప్రత్యేక హోదా హామీని నెరవేర్చండి

### ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభి వృద్ధికి ప్రధాని నేతృత్వంలో కేంద్రం నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర అభ్యున్నతికి విభజన హామీలు, రెవెన్యూలోటు పరంగా రావాల్సిన నిధులను అందించి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.ప్రత్యేక హోదాను రాష్ట్రానికి కల్పించడం ద్వారా ఏపీ సమగ్రాభివృద్ధికి సహకరించాలని అభ్యర్థించారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావడానికి సంపూర్ణం సహకారం ఇవ్వాలని పీఎం మోడీని సీఎం జగన్ అభ్యర్థిం చారు. విభజన సమయంలో ఇచ్చిన హామీమేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు.శుక్రవారం ఉదయం11.30గంటల తరువాత తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు.ఆయనను సముచిత రీతిన సత్కరించారు.తెలుగువారి ఆరాధ్యదైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందించారు. ఏపీ రాష్ట్రాభివృద్ధికి సీఎం జగప్ అనుసరిస్తున్న విధానాలు కేంద్ర,రాష్ట్ర సంబంధాలను పాలనపరంగా బలపరిచేవిగా ఉన్నాయని ప్రధాని సీఎంను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో పరిపాలన దక్షతలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాలు,ఇతరంశాలు ప్రశంసనీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను సీఎం జగన్ అభినందించారు.ఇటీవల ఆమెరికాతో సహా ఆయా దేశాల్లో ప్రధాని మోడీ భారతీయ ప్రతిష్టకు వన్నె తీసుకుని అనుసరించి విధానాలు స్పూరిదాయకమని ప్రశంసించారు. అనంతరం ప్రధానితో బేటీ అయ్యారు.రాష్ట్రానికి సంబంధించిన వివిధంశాలపై ఆయన పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ పూర్తికి కేంద్రం నుంచి 17,148 కోట్లు నిధుల మంజూరుకు అంగీకరించిన నేపథ్యంలో అత్యావరసర నిధులుగా రూ.12,911 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రధాని మోడీకి సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్ట్‌లో కంపొనెంట్ వారిగా సీలింగ్ ఎత్తివేయాలని కోరారు. ఇందుకు గతంలో ఆర్థికశాఖ జలశక్తివనరుల శాఖ,తమరు అంగీకరించారని సీఎం జగన్ ప్రధాన మంత్రికి గుర్తు చేసారు.డయాఫ్రం వాల్ నిర్మాణాపికి రూ.2020 కోట్లు నిధులు కేటాయింపు చేసారని, నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయాలని >>2

# రింగ్‌రోడ్డు కేసులో సిఐడి ఛార్జిషీట్ దాఖలు

## మాజీ సిఎం చంద్రబాబు, మరికొందరిపై అభియోగాలు

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త ప్రతినిధి :** అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోకుండానే సీఐడీ అధికారులు అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మరికొందరిపై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం అభియోగపత్రాన్ని (ఛార్జిషీట్) దాఖలు చేశారు.గవర్నర్ అనుమతి లేనం దున ఛార్జిషీట్‌ను న్యాయస్థానం రిటర్న్ చేసే అవకాశం ఉందని టీడీపీ న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.అయితే సీఐడీ అన్ని జాగ్రత్తలతో చార్జీషీటు దాఖలు చేసిం దంటున్నారు. ఈఎస్ఐ కేసులో మాజీ మంత్రి అచ్చెన్నాయుడిపై దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కాగ్నిజెన్స్‌కు తీసుకునే విషయం లోనూ సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోవాలని ఏసీబీ కోర్టు ఇటీవల అభిప్రాయం వ్యక్తం చేసింది. ఐఆర్ఆర్ కేసు లో నిందితులుగా చంద్రబాబు,ఇతరులు సీఐడీ దాఖలుచేసిన అభియోగపత్రంలో నిం దితులుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ,హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్‌గా వ్యవహరించిన నారా లోకేశ్,వ్యాపారవేత్త లింగమనేని రమేశ్,ఆయన సోదరుడు రాజశేఖర్ లను ప్రధాన నిందితులుగా ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు,నారాయణ ఏపీ సీఆర్‌డీఏకి ఎక్స్‌అఫీషియో ఛైర్మన్,వైస్ చైర్మన్లుగా వ్యవహరిస్తూ సింగపూర్ ప్రభుత్వానికి,ఏపీకి మధ్య అవగాహన ఒప్పందం జరిగిందని మంత్రి మండలికి,ప్రభుత్వానికి తప్పుగా చూపారు.అలాంటి ఒప్పందానికి అను మతి తీసుకోలేదు. నామినేషన్ ప్రాతిపదికన విదేశీ మాస్టర్‌ప్లానర్ సుర్బానా జురాంగ్‌ను అక్రమ మార్గం లో నియ మించారు. చట్టవిరుద్ధంగా రుసుము రూపంలో ఆ సంస్థకు కోట్ల రూపాయలు చెల్లించారు. రింగ్‌రోడ్డు, స్టార్టప్ ఏరియా మాస్టర్‌ప్లాన్‌ను నిందితులకు అనుకూలంగా,తమకు చెందిన సమీప భూముల >>2

# నారాయణ మెడికల్ కాలేజీలో సోదాలు

## నెల్లూరులో రెవెన్యూ, ఐటీ, పోలీసులు మూకుమ్మడిగా తనిఖీలు

**నెల్లూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీమంత్రి, టీడీపీ నేత పొంగూరు నారాయణ మెడికల్ కళాశాలపై పలు విభాగాలకు చెందిన అధికారులు శుక్రవారం దాడులు చేశారు. రెవెన్యూ, ఐటీ, ఔషధ, పోలీసు శాఖలు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించాయి. సుమారు 50మంది ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పోలీసులు నెల్లూరులోని నారాయణ క్యాంపు కార్యాలయాన్ని సైతం, ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నారాయణ మెడికల్ కాలేజీలో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. క్యాంపు కార్యాలయం, మెడికల్ కళాశాల నుండి వెలుపలికి వచ్చే ప్రతి వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీ చేస్తూ అణవణువూ గాలించారు. పెద్దమొత్తంలో నగదు ఉన్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఔషధ నియంత్రణ అధికారులు మందులకు సంబంధించిన మూడేళ్ళ రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. దాడులు జరిగే సమయానికి మాజీమంత్రి నారాయణ నెల్లూరులో లేరు. ఆయన సతీమణి రమాదేవితోపాటు పలువురిని అధికారులు గంటలపాటు ప్రశ్నించారు. విషయం తెలిసిన పలువురు టీడీపీ మద్దతుదారులు, నాయకులు నారాయణ మెడికల్ కళాశాలకు చేరుకున్నారు. పోలీసులు వీరెవరిని లోనికి అనుమతించకుండా అడ్డుకున్నారు. మెడికల్ కళాశాలలోని నారాయణ క్యాంపు కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీసులు బయట నుంచే రహస్యంగా నిచ్చెన ఎక్కి లోపలికి వెళ్ళారు. పోలీసులు నారాయణతోనే ఉన్న కొంతమంది సన్నిహితుల సమాచారంతోనే ఈ దాడులకు పూనుకున్నట్లు సమాచారం. నగదు దంపింగ్‌తోపాటు, మందుల ధరలు అమ్మకాల్లో అవకతవకలపై అధికారులు అక్కడివారిని, నారాయణ సతీమణి రమాదేవిని ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. ఇలా ఉండగా ఈ సమాచారాన్ని దాడులు నిర్వహించిన శాఖల అధికారులు బయటకి పొక్కనియ్యకుండా రహస్యంగా ఉంచారు. పొద్దుపోయే వరకుకూడా సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియా >>2


## ఐఎఫ్‌ఎస్ అధికారి ఇంట్లో కోట్లకొద్దీ నోట్లు 9లో


# 2026 మార్చిలోగా పోలవరం పూర్తి

## కేంద్రమంత్రి బిశ్వేశ్వర్ టుడూ

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** ప్రతినిధి :పోలవరం ప్రాజెక్టు తొలి దశ నిర్మాణం (ఈఎల్ 41.15 మీటర్లు)పూర్తికి తాజా గడువును 2026 మార్చిగా నిర్ధారించినట్లు కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడూ తెలిపారు.గురువారం లోక్‌సభలో నంద్యాల వైకాపా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులపై అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు.437 వేలహెక్టార్లకు సాగునీటిని అందించే సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారని,ఆసామర్థ్యాన్ని ఇంకా సృష్టించాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 8ప్రాజెక్టులకు ప్రధానమంత్రి కృషి సంచాయీ యోజన-ఏఐబీపీ కింద కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమాకూరుస్తున్నట్లు చెప్పారు.అందులో మద్దిగడ్డ ప్రాజెక్టు ఒక్కటే పూర్తయిందని వెల్లడించారు. ఇంకా 7 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నట్లు వివరించారు.పోలవరం ప్రాజెక్టు సత్వరం పూర్తికావడానికి >>2

# సిఎం జగన్ అవినీతికి ప్రధాని మోడీ సహకారం

## కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్రరావు



విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న కేవిపి రామచంద్రరావు

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం జగన్ అవినీతికి ప్రధాని మోదీ సహకరిస్తున్నారని మాజీ ఎంపీ సీనియర్ కాంగ్రెస్‌నే కేవీపీ రామచంద్రరావు ఆరోపించారు.విజయవాడ ఆంధ్రరత్న భవనంలో శుక్రవారం ఆయన పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు మస్తాన్‌వలీతో కలిసి మీడియాతో మాట్లాడారు.దేశంలో అత్యధిక పర్యాయాలు ప్రధానిని కలిసిన సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు.ఆయనగారికి ప్రధాని దర్శనం దొరికనందుకకు అభినందించాలన్నారు. సీఎం జగన్ పరిపాలన అసమర్ధంగా ఉందన్నారు. తల్లిని,చెల్లిని సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా ట్రోల్ చేస్తుం అవినీతి ఆరోపణలతో రాష్ట్రాల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్ట వుతారు కానీ ఏపీలో ఎందుకు జరగడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలపు మోదీ అంగీకరించరని చెప్పారు. ఇసుక,మద్యం, కుంభకోణంలో దేశంలో చాలా మంది నేతలు అరెస్ట్ అయ్యారన్నారు. కానీ ఏపీలోని నేతలకు మాత్రం మినహాయింపు లభించిందన్నారు.బిజెపి దృష్టిలో మరకలు లేని రాష్ట్రం ఏపీ ఒక్కటేననుకుంటానన్నారు. ఏపీలోని మంత్రులు,ఎంపీలపై కేసులు ఎందుకు లేవో బిజెపి చెప్పాలన్నారు.దేశం అంతా నగదు రహితలావాదేవిలు ఉన్నా ఏపీలో మాత్రం ఇంకా నగదుతోనే విక్రయాలు జరిగినా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మ పెట్టుకుని ఓట్లు అడిగే హక్కు జగన్‌కు లేదన్నారు.పోలవరం విషయంలో ఏపీ భావితరాలు జగన్ ప్రభుత్వాన్ని,గత టీడీపీ ప్రభుత్వాన్ని క్షమించవన్నారు. ఢిల్లీ వెళ్ళిన జగన్ ఏం సాధించుకోచ్చారు? పాత విషయాలు చెప్పి తప్పించుకోవడం తప్పా అన్నారు.ఏ పనులు చేయకుండా జగన్ ఇన్ని లక్షలకోట్ల రూపాయలు అప్పులు ఎలా చేయగలరా అని ప్రధాని >>2



శుక్రవారం న్యూఢిల్లీలో నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందిస్తున్న సీఎం జగన్

# పెండింగ్ నిధులు మంజూరు చేయండి

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రయోజనాలను దృష్టిలో విభజన చట్టాన్ని అనుసరించి ఏపీకి రావాల్సిన నిధులను విడుదల చేయాలని సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించారు..ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్ శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు.రాష్ట్రాభ్యున్నతికి అవసరమైన సమయంలో భారీగా నిదులు అందజేసి సహకరిస్తున్నందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రానికి మరిన్ని నిధులు ఇచ్చి సంక్షేమాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తిచేసారు. ఆమెకు సముచిత రీతిన సత్కరించారు.శ్రీవెంకటేశ్వ రుని ప్రతిమను జ్ఞాపికను అందజేసారు.అనంతరం ఆమెతో సుమారు 40 నిమిషాలు భేటీ అయ్యారు.

# సీఎం జగన్ అవినీతికి ప్రధాని మోడీ సహకారం

>> ప్రశ్నించారా ?అని అడిగారు,రాజధాని విషయంలో కలుషిత మట్టి.జలాలు తెచ్చారన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతాలు సాధిస్తుందన్నారు.

**చంద్రబాబుపైనా కేవి విమర్శలు:** చంద్రబాబు సమయాలకూల రాజకీయ చతురుడు, మహామ హులను పల్టీలు కొట్టించిన ఘనత ఆయనకే చెందుతుందని కేవీపీ విమర్శించారు. తన రాజకీయ అవసరాల కోసమే చంద్రబాబు పొ త్తులు పెట్టుకుంటారని, 2019లో పొత్తుల విషయంలో రాహుల్ గాంధీని పల్టీ కొట్టించారని వెల్లడించారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నాయకుడు చంద్ర బాబు నాయుడి ఢిల్లీ పర్యటనలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవీపీ రామచంద్రరావు పలు ప్రశ్నలు సంధించారు. విజయవాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇద్దరూ ఎందుకు ఢిల్లీ వెళ్లారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమా, స్వప్రయోజనాల కోసమా అంటూ నిల దీశారు. జగన్, చంద్రబాబు ప్రధాని మోదీని ప్రసన్నం చేసుకోవడానికే హస్తిన బాట పట్టారని కేవీపీ ఆరోపించారు. ఢిల్లీ పర్యటనతో రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.

# నారాయణ మెడికల్ కాలేజీలో సోదాలు

>> ల్సి ఉంది. దాడుల విషయం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది.

**అంతా రహస్యం:** దాడుల సమాచారం గురించి ఎవరికి అధికారుల విషయం బయటకి పొక్కనీయలేదు. కనీసం మీడియాకి సైతం దాడులు ఎందుకు చేస్తున్నారనే విషయాన్ని తెలియచేయలేదు, విశ్వసనీయ సమాచారం మేరకు దాడుల్లో అధికారులకు ఎలాంటి అవినీతి ఆధారాలు లభించలేదని తెలుస్తుంది. దీంతో చేసేది ఏమీలేక అధికారులు రాత్రికి వెనుతిరిగారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక పోలీసులతోపాటు నెల్లూరు నగరం, సమీప మండలాలకి చెందిన పలువురు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మన పివి భారత'రత్నం'

>> నియా యూనివర్సిటీ, బనారస్, నాగ్‌పూర్ విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నారు. స్వాతంత్ర్యోద్యమం సమయంలో దేశం కోసం పోరాడిన పివి ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1955-77 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకిప్రాతినిధ్యం వహించిన ఆయన పలు మంత్రిపదవులు నిర్వహించారు. 1971నుంచి 1973వరకు ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా కొనసాగారు. కేంద్రంలో మాజీప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రభుత్వాల్లో పనిచేసారు. హోం, రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలబాధ్యతలునిర్వర్తించారు. 1991లోనే రాజకీయాలనుంచి రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్న పివి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో ఆనిర్ణయం విరమించుకున్నారు. 1991నుంచి 1996 వరకు భారతప్రధానిగా ఉన్న ఆయన ఆ పదవిచేపట్టిన తొలి దక్షిణాది వ్యక్తిగా తెలుగు వ్యక్తిగా ఘనత సాధించారు. నెహ్రూ గాంధీ కుటుంబసభ్యులు కాకుండా కాంగ్రెస్‌నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలివ్యక్తికూడా ఆయనే. 1991లో నంద్యాల లోక్‌సభ స్థానంనుంచి ఏకంగా ఐదు లక్షలమెజార్టీతో గెలిచారు. ప్రధానిగా పివి అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. సంగీతం, సినిమా, నాటకాలంటే అమితాసక్తి. తెలుగులో సుప్రసిద్ధ నవల వేయిపడగలను ఆయన సహస్రఫణ్‌పేరుతో హిందీలోకి అనువదించారు. పివి 14 భాషలు అనర్గళంగా మాట్లాడేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలున్నారు.

**హరిత విప్లవపితామహుడు స్వామినాథన్**

ఎంఎస్‌స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకె సాంబశివన్ సర్జన్. మెట్రిక్‌పూర్తిచేసిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్‌లో చేరారు. కానీ 1943లో బెంగాల్ కరువు కల్లారాచూసిన ఆయన చలించిపోయారు. దేశాన్ని ఆకలినుంచి కాపాడాలన్న లక్ష్యంతో వైద్యరంగంనుంచి తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనలవైపు అడుగువేసారు. భారత్‌లో హరిత విప్లవానికి నేతృత్వం వహించారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగాపెంచడంలో స్వామినాథన్ విశేషకృషిచేసారు. అధిక దిగుబడులిచ్చే వరి,గోధుమ వంగడాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు.

**కర్షక పక్షపాతి చరణ్‌సింగ్**

చౌదరి చరణ్ సింగ్ 1903 డిసెంబరు 23న యుపిలోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. మహాత్మగాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర్య సంగ్రామంలోకి అడుగుపెట్టారు. మొదట ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరుపున చురుగ్గా వ్యవహరించిన ఆయన 1967లో భారతీయ క్రాంతిదళ్‌ను సొంతంగా పార్టీని స్థాపించారు. జనతాపార్టీ, జనతాపార్టీ సెక్యులర్‌లోనూపనిచేసి 1980లో లోక్‌దళ్‌పేరిట సొంతంగాపార్టీని స్థాపించారు. 1967-68, 1970లో రెండుదఫాలు యుపి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ఎమర్జెన్సీ రోజుల్లో జైలుకుసైతం వెళ్లిన చరణ్‌సింగ్ రైతుల రుణవిముక్తి కోసంప్రత్యేక చట్టం తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను నివారించారు. మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న కాలంలో డిప్యూటిప్రధాని, హోంశాఖ బాధ్యతలు చూసారు. అంతేకాకుండా 1979 జులై 28నుంచి ఆగస్టు 20లమధ్య కేవలం 23రోజులపాటు దేశ ఐదోప్రధానిగా సేవలందించారు. చరణ్‌సింగ్‌కు ఆరుగురు సంతానం. ఆయనకుమారుడే ప్రస్తుత రాష్ట్రీయ లోక్‌దళ్ వ్యవస్థాపకుడు అజిత్‌సింగ్.

# పివికి భారత రత్న: సిఎం జగన్ హర్షం

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హర్షం వ్యక్తం చేసారు.ఎక్స్ వేదికగా ఆయన ఒక ప్రకటన ట్వీట్ చేస్తూ పీవీ నరసింహారావు రాజనీతిజ్ఞుడు, ఉన్నత రాజకీయ,నైతిక విలువలు కలిగిన పండితుడు,ఆయనకు అత్యున్నత పౌరపురస్కారాన్ని ప్రకటించడం తెలుగు ప్రజలందరికి గౌరవం అన్నారు. రైతుల కోసం పాటుపడిన మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయరంగంలో అనేక ప్రయోజనాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిన, హరిత విప్లవ పితామహుడు వ్యవసాయశాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాధన్‌కు భారతరత్న ప్రధానం చేయడం యావత్ జాతి గర్వించదగ్గ విషయం అంటూ జగన్ తన ట్వీట్‌లో ప్రశంసించారు.

## పోలవరం పూర్తి

>> సవరించిన అంచనాలను అనుసరించి నిధులను కేటాయించాలని శుక్రవారం సీఎం జగన్ తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ,ఆర్థికమంత్రిని కలుసుకుని విజ్ఞప్తి చేసారు.

## భిన్నత్వంలో ఏకత్వమే

>> వ్యక్తిగతంగా నాకు తెలుసు. ఆయన కీర్తన వినగానే ఒక ప్రధానిగా కాకుండా ఒక భక్తునిగా నేను చప్పట్లు కొడుతున్నా' అని మోడీ చెప్పారు.

**మానవాళి సంక్షేమానికి దారి చూపిస్తున్న భక్తి**

'విజ్ఞానాన్ని, పరిశోధనను సంయుక్తంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రస్తుత యువత.. తమ సంస్కృతిని సగర్వంగా తలకెత్తుకుంటున్నారు. దేశానికి యువత నేతృత్వం వహిస్తున్నప్పుడు వారు చందమామపైకి రోవర్‌ను దింపగలరు, ఆ ప్రాంతానికి శివశక్తి అనే పేరు పెట్టడం ద్వారా సంప్రదాయాలను కాపాడగలరు. ఆధ్యాత్మికతతో పాటు అంకురాల ప్రాధాన్యం వారికి తెలుసు.



బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డా. హసన్ మహమూద్ శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మూతో భేటీ దృశ్యం

# పోల'వరం' పూర్తి చేయండి

>> కోరారు. రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్,పోలవరం ప్రాజెక్టు విష యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్త వరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి ఖర్చు చేసిన నిధులు భారీగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని విడుదల చేయాలని కోరారు..పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు.మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలనా న్నరు. ప్రాజెక్టు నిరా ్మణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. తెలంగాణా డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు.2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు.వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్దత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోందన్నారు.దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు.ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచి ్చందన్నారు.ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు.ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనభా ఉన్నారు.కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్ ్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు.జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త ్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నానన్నారు.2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్లు రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన బోగాపురం,భీమిలి,రుషికొండ, విశాఖపట్టణం పోర్టులను కలిపే 55కిలో మీటర్ల ఆరు వరుసల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానిని కోరారు.విభజన చట్టంలో పేర్కొన్న విశాఖ- కర్నూలు హైస్పీడు కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకు పొడిగించాలని,దీనిపై తగిన పరిశీలనలు పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు.కడప-పులివెందుల-ముదిగబ్బ- సత్యసాయి ప్రశాంతి నిలయం- హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని,ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి అనుసంధానత ఏర్పడుతుందని ప్రధానికి సీఎం జగన్ వివరించారు.విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని ప్రధానిని కోరారు. సుమారు గంటన్నరపాటు పీఎం నరేంద్రమోడీతో సీఎం జగన్ పలు అంశాలపై మాట్లాడారు.సీఎం జగన్‌తో పాటు వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి పీఎం జగన్‌ను కలుసుకున్నారు,.ప్రధాని మోడీ సీఎం జగన్‌తో బేటీ సందర్భంలో రాష్ట్రంలో తాజా రాజకీయాలపైన పలు అంశాలు గురించి ఆరా తీసారంటున్నారు.సీఎం జగన్‌కు ఆయన ముందుగానే విజయోత్స వ అభినందనలు తెలుపుతున్నామని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించినట్లు వైకాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# రింగ్‌రోడ్డు కేసులో సీఐడీ ఛార్జిషీట్ దాఖలు

>> కు దగ్గరగా రూపొందించుకున్నారు.మాజీమంత్రి నారాయణ సొమ్ము పెట్టుబడిగా పెట్టి బంధువుల పేరున 58 ఎకరాలు కొన్నారు.సీడ్ క్యాపిటల్ ఏరియాను ఈభూములకు సమీపంలో డిజైన్ చేశారు.క్యాపిటల్ సిటీ ఏరియాలోని ఇతర ప్రాంతాల కంటే ముందుగా ప్రజాధనం రూ.5500 కోట్లతో సీడ్ క్యాపిటల్ ఏరియాను అభివృద్ధి చేస్తామని కమిట్‌మెంట్ ఇచ్చారు.తమ భూముల విలువ పెరిగేలా చేసినందుకు క్విడ్ ప్రోకోలో భాగంగా వ్యాపారవేత్త లింగమనేని రమేశ్..చంద్రబాబు,ఆయన కుటుంబ సభ్యులకు అద్దె లేకుండా ఇంటిని బహుమతిగా ఇచ్చారు.ఇన్నర్ రింగ్‌రోడ్డు డిజైన్ చేసిన స్థలానికి పక్కనే హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ 14 ఎకరాలు కొనుగోలు చేసింది.ఈ ఘటనలు ఐపీసీ సెక్షన్120(బి)409, 420,34,35,36,37 అవినీతి నిరోధక చట్టం సెక్షన్13(2) రెడ్‌విత్ 13(1)సీ,డీ కింద శిక్షార్హం అని పేర్కొన్నారు.ఈఛార్జిషీట్‌ను సీల్డ్‌కవర్లో ఏసీబీ కోర్టుకు అందజేశారు.

# ఒకే ఏడాదిలో ఐదుగురికి భారతరత్న పురస్కారాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వం ఈసారి ఒకే ఏడాదిలో ఐదుగురికి భారత రత్న పురస్కారాలనుప్రకటించింది. ఒకే సంవత్సరంలో ఎక్కువమందికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించడం ఇదే మొదటిసారి. గతంలో 1999లో గరిష్టంగా నలుగురికి ప్రధానంచేసారు. 1954మొదలు ఈ అవార్డు జాబితాలో చోటు దక్కించుకన్నవారి సంఖ్య మొత్తం 53కిచేరింది. కేంద్రం 1954లో రెండు అత్యున్నత పౌరపురస్కారాలు భారతరత్న పద్మవిభూషణ్‌లను ఏర్పాటుచేసింది. పద్మవిభూషణ్‌లో మూడు విభాగాలు ఉండేవి. 1955లో వీటిని పద్మవిభూషణ్; పద్మభూషణ్, పద్మశ్రీలుగా మారినచంది ఏదైనా రంగంలో అసాధారణ సేవలందించి మంచి పనితీరు చూపినవారికి భారత రత్న అందచేస్తోంది. ప్రధానమంత్రి ఈపురస్కారానికి సంబంధించిన సిఫారసులు రాష్ట్రపతికి నివేదిస్తారు. అవార్డుకింద రాష్ట్రపతి సంతకంచేసిన ధృవపత్రం పతకం అందచేస్తారు. ఎలాంటి నగదు ప్రోత్సాహం ఉండదు. మొదటి ఏడాది 1954లో సర్వేపల్లి రాధాకృష్ణన్; సీ.రాజగోపాలాచారి, సీవీరామన్‌లకు ఈపురస్కారం లభించింది. 2019లో మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఈపురస్కారం అందుకోగా భూపేన్ హజారికా, నానాజీ దేశ్‌ముఖ్‌లకు మరణానంతరంప్రకటించారు. 2020-23 మధ్యకాలంలో ఎవరికీ అందలేదు. 2024లో ఇప్పటివరకూ ఐదుగురికిఅందించారు. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, బిజెపి వ్యవస్థాపకనేతల్లో ఒకరయిన అగ్రనేత లాల్‌కృష్ణ అధ్వాని, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్; వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవకారుడు ఎంఎస్ స్వామినాధన్‌లకు అందాయి.

# తాతకు భారత రత్న, మనవడు ఎన్డీయే కూటమిలో చేరిక

**లక్నో, ఫిబ్రవరి 9:** రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి చేరుతారని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే చౌదరి చరణ్‌సింగ్‌తో పాటు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథ్‌కు భారత రత్న ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే చౌదరీ చరణ్‌సింగ్ మనవడే ప్రస్తుత ఆర్ఎల్డీచీఫ్ జయంత్‌చౌదరి, తన తాతకు భారత రత్న ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమిలో చేరికకు సంబంధించిన ప్రచారాన్ని దృవీకరించారు. గత ప్రభుత్వాలు చాలా యేళ్ల నుంచి చేయని పనిని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దార్శనికతతో ఈ రోజు మాజీ ప్రధదాని చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించారని ఆనందం వ్యక్తం చేశారు. వెలుగులోకి రాని వ్యక్తులను ప్రధానస్రవంతిలోకి తీసుకువచ్చిన ప్రధాని మోడీ ప్రభుత్వానికి కృతజతలు తెలిపారు. అయితే ఇదే సమయంలో బిజెపి సారథ్యంలోని ఎన్డీయేలో చేరుతారన్న ప్రశ్నకు మీకేమైనా అనుమానం ఉందా? నేను ఈ రోజు ఎలా తిరస్కరించగలను అని అన్నారు. దీంతో జయంత్ చౌదరి ఎన్డీయే కూటమి చేరిపోతారని సంకేతాలు అందించినట్లు అయింది. సమాజ్‌వాది పార్టీకి మిత్రపక్షంగా ఉన్న ఆర్ఎల్డీ, బిజెపి ఎన్డీయే కూటమిలో చేరుతుందని తెగ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. పార్టీలను ఎలా విడగొట్టాలో బిజెపికి బాగా తెలుసని, ప్రతర్థులపై ఎలా దాడి చేయాలో కూడా బిజెపికి తెలుసునన్నారు. పార్టీల్లో, నాయకుల్లో చీలికలు తీసుకురావడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఇడి, సిబిఐ, ఐటిను ఎలా వాడుకోవాలో బిజెపి వాళ్లకు తెలుసుని ఆరోపించారు. ఎలా మోసం చేయాలో మొన్నటి చండీగఢ్ మేయర్ ఎన్నికల పోలింగ్‌తో అర్థం అవుతుందన్నారు. ఎవరిని ఎలా కొనుగోలు చేయాలో కూడా బాగా తెలుసని విదానాల్లోనే బిజెపి అతి పెద్దపార్టీగా అవతరిస్తోందని ధ్వజమెత్తారు. గత 2019లో లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఎస్పీ, బిఎస్పీ కూటమిలో భాగంగా ఆర్ఎల్డీ బరిలోకి దిగినప్పటికీ పోటీ చేసిన మూడు స్థానాల్లో ఓటమి పాలు కావటం గమనార్హం. జాట్ వర్గంలో ఆర్ఎల్డీకి మంచిపట్టు ఉండటం విశేషం.

## వారం - వర్జ్యం

తేది : 10-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
మాఘ శు.పాడ్యమి రా.12.48
ధనిష్ఠ రా.6.33, వ.రా.2.53-తె.4.17
దు.ఉ.06.45-8.19, ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వారఫలం

**మేషం :** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. రాజకీయాలు అనుకూలంగా జరుగుతాయి.

**వృషభం :** కుటుంబ సభ్యులలోని ఒకరికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. శుభవార్త శ్రవణం.

**మిథునం :** ఒక పొరపాటు సమాచారాన్ని విని అదే నిజమని భ్రమిస్తారు. వస్త్ర కొనుగోలు.

**కర్కాటకం :** స్థిరాస్తి వ్యవహారాలు కొనుగోలుకు సంబంధించిన అంశాలు వివాదాలలో ఉంటాయి.

**సింహం :** ఉద్దేశ్యపూర్వకంగానే అందివచ్చిన ఒక అవకాశాన్ని జారవిడుస్తారు. ధనలాభం.

**కన్య :** మాతృవర్గ బాంధవ్యాలు దృఢమవుతాయి. స్తంభించిన ఆర్థిక వ్యవహారాలలో కదలిక ఏర్పడుతుంది.

**తుల :** కనుమరుగైనా యనుకున్న కొన్ని వస్తువులు తిరిగి మీకు చేతికందివచ్చే పరిస్థితి గోచరిస్తోంది.

**వృశ్చికం :** ముఖ్యమైన కార్యక్రమాలు సవ్యంగా సాగుతాయి. ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు :** భూ వివాదాలు పరిష్కారమై లబ్ధిని పొందుతారు. ఆరోగ్య నియమాలు పాటిస్తారు.

**మకరం :** నూతన గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు.

**కుంభం :** కుటుంబవ్యక్తులు కొత్తగా ముఖ్యులతో వ్యవహరిస్తారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు వహిస్తారు.

**మీనం :** కుటుంబంలో జరిగిన పొరపాటుకు బాధ్యత వహిస్తారు. వేడుకలు చేయగలుగుతారు.

- శ్రీమతి ముదిగొండ శివప్రసాద్, ఫోన్, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 439109
2nd Prize Rs.7000/- 47117
3rd Prize Rs.3500/-
01594 04931 06270 32708 42934
44472 53349 60238 73952 78674
4th Prize Rs.200/-
1185 1324 3072 4045 5379 5516 6929
6946 9429 9804
5th Prize Rs.100/-
0095 0479 1231 2382 4278 4377 5726
6316 8492 8858
6th Prize Rs.50/-
0008 2088 3415 5269 6267 7927 9112
0052 2257 3539 5290 6312 7962 9168
0708 2531 3904 5347 6419 8090 9261
0714 2574 4020 5352 6439 8145 9417
0725 2667 4149 5391 6578 8177 9583
0814 2713 4182 5434 6597 8281 9620
0925 2849 4234 5533 6932 8370 9636
0985 2861 4256 5627 7253 8554 9671
1054 2866 4440 5703 7441 8568 9755
1092 2940 4755 5844 7672 8608 9825
1377 2999 4792 5874 7734 8658
1394 3028 4807 5879 7815 8676
1447 3229 4862 5959 7824 8757
1639 3325 5076 6046 7883 8825
1771 3378 5224 6179 7887 9010

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 234861
2nd Prize Rs.7000/- 82430
3rd Prize Rs.3500/-
24499 25705 30294 35839 49313
60475 73819 90949 93065 99103
4th Prize Rs.200/-
1976 2298 3332 4023 4902 4956 5231
5934 6504 8552
5th Prize Rs.100/-
0140 1572 2830 2983 3333 5907 7191
8416 9061 9403
6th Prize Rs.50/-
0011 1470 2617 4352 5506 7971 9178
0036 1575 2683 4405 5531 8180 9222
0042 1594 2699 4453 5609 8191 9262
0144 1666 2745 4481 5663 8247 9290
0165 1667 3044 4517 5860 8248 9448
0305 1721 3106 4563 6470 8255 9580
0378 1753 3205 4765 6513 8325 9625
0384 1800 3473 4817 6597 8423 9644
0460 1806 3768 4877 6657 8448 9654
0789 2104 4034 4894 6718 8488 9694
0927 2153 4042 4977 7282 8528
0965 2225 4060 5026 7563 8619
0989 2274 4237 5118 7592 8775
1049 2292 4251 5182 7662 9168
1107 2316 4279 5493 7974 9168

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 562253
2nd Prize Rs.7000/- 76017
3rd Prize Rs.3500/-
03307 10567 24185 24370 26809
40227 15507 75964 78436 83281
4th Prize Rs.200/-
0354 3283 3505 5282 5971 7308 7485
7570 9058 9156
5th Prize Rs.100/-
1077 1734 1825 3253 4633 5889 6136
6321 7611 8399
6th Prize Rs.50/-
0171 0856 2166 4623 6104 7735 8998
0252 1083 2973 4757 6292 7737 9013
0380 1474 3007 5018 6375 7921 9115
0413 1526 3422 5049 6512 7970 9516
0513 1548 3483 5058 6538 8086 9540
0524 1578 3670 5166 6903 8201 9622
0559 1654 3745 5434 6992 8229 9794
0571 1691 3802 5540 7005 8336 9799
0574 1840 3871 5773 7059 8456 9801
0576 2003 3973 5779 7070 8535 9902
0581 2416 3960 5836 7379 8598
0666 2578 3981 5947 7483 8621
0694 2727 4119 5991 7488 8637
0797 2840 4373 5998 7685 8665
0872 2847 4593 6060 7703 8772

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 373497
2nd Prize Rs.7000/- 70107
3rd Prize Rs.3500/-
07858 05638 28934 31877 39989
59878 66149 71688 74120 83937
4th Prize Rs.200/-
1224 1438 2185 2686 4722 4960 6759
7080 7615 9155
5th Prize Rs.100/-
0206 0244 1424 4730 4907 5996 7699
8935 9059 9601
6th Prize Rs.50/-
0141 0461 2086 3585 5160 6833 8704
0181 1067 2177 3725 5381 6895 8909
0228 1358 2271 3735 5228 6975 9001
0287 1448 2384 3836 5366 7359 9044
0318 1457 2554 3966 5679 7518 9326
0351 1465 2758 4010 5833 7667 9569
0398 1489 2769 4073 5976 7696 9647
0508 1605 2911 4144 6000 7697 9655
0521 1633 3020 4250 6090 7710 9710
0561 1644 3218 4303 6128 7914 9848
0606 1841 3359 4308 6139 8096
0746 1894 3465 4443 6567 8157
0933 1928 3509 4527 6601 8165
0959 1972 3528 4987 6813 8217
0965 1957 3575 5086 6826 8620

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 121345
2nd Prize Rs.7000/- 18564
3rd Prize Rs.3500/-
01135 03730 14246 35949 36484
40752 43448 67773 76158 84652
4th Prize Rs.200/-
0391 1086 2529 5526 5629 5870 6956
7708 8845 9378
5th Prize Rs.100/-
1807 5607 6480 6672 7121 7141 8396
8970 9878 9926
6th Prize Rs.50/-
0178 0881 2314 3671 5276 6745 8480
0209 0903 2440 3876 5308 6769 8835
0231 0971 2448 3995 5309 6789 8879
0239 0986 2583 4101 5636 6866 8960
0344 1060 2602 4114 5654 7143 9087
0348 1294 2646 4164 5677 7192 9352
0463 1331 2916 4182 5936 7239 9429
0623 1600 3015 4375 6244 7314 9831
0652 1676 3023 4828 6251 7331 9949
0670 1727 3033 4852 6328 7361 9971
0682 1745 3034 4873 6408 7405
0684 1783 3070 5077 6500 7843
0696 2066 3203 5164 6571 7930
0782 2205 3388 5219 6674 8012
0813 2251 3522 5271 6716 8303

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 725461
2nd Prize Rs.7000/- 42271
3rd Prize Rs.3500/-
06752 17686 18864 25220 31077
42510 46146 54375 58268 85841
4th Prize Rs.200/-
1012 1961 2803 4410 4571 5093 5218
6385 6443 9242
5th Prize Rs.100/-
0124 0271 3180 3424 4662 4992 5338
6404 8652 9551
6th Prize Rs.50/-
0198 1462 2629 4794 6238 8098 9187
0326 1521 3075 4871 6426 8190 9514
0522 1715 3088 5059 6722 8211 9709
0533 1805 3091 5125 6745 8219 9726
0606 1866 3148 5349 6750 8287 9784
0649 1878 3255 5422 6841 8309 9793
0663 2025 3430 5574 6896 8493 9797
0729 2147 3654 5445 7082 8564 9829
0822 2210 4004 5755 7254 8694 9838
0953 2241 4015 5775 7293 8744 9913
1005 2329 4417 5780 7669 8745
1024 2406 4488 5908 7764 8858
1110 2423 4654 6104 7771 9150
1351 2472 4747 6135 7816 9018
1426 2572 4764 6222 7856 9134

VALLABHAM MANI CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - VALLABHAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 659296
2nd Prize Rs.7000/- 11581
3rd Prize Rs.3500/-
28243 30592 33345 40834 50253
50984 56412 64657 85749 87782
4th Prize Rs.200/-
0661 4716 6049 6651 6672 7552 8130
8212 8457 9874
5th Prize Rs.100/-
0428 1485 2390 3049 3248 3709 6749
7967 8019 9225
6th Prize Rs.50/-
0026 1653 3098 4025 5851 7344 8758
0136 1692 3099 4289 6068 7432 8869
0384 1714 3156 4350 6074 7487 8879
0403 1876 3184 4404 6137 7725 8923
0589 2035 3317 4455 6194 7746 9248
0606 2345 3382 4574 6267 7765 9263
0613 2365 3525 4593 6414 7819 9435
0719 2450 3539 4658 6439 7872 9560
1096 2547 3621 4629 6639 7874 9577
1187 2569 3669 4860 6767 7921 9606
1279 2716 3706 4959 6809 7950
1290 2742 3886 5209 6920 8027
1361 2745 3947 5354 6934 8318
1413 2836 3969 5546 6978 8390
1452 2840 3974 5566 7038 8519
1641 2885 3985 5725 7259 8646

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 971959
2nd Prize Rs.7000/- 94132
3rd Prize Rs.3500/-
10939 22605 28598 33641 40348
52141 65240 65961 88703 97603
4th Prize Rs.200/-
0784 0924 1410 2817 4498 5256 6480
7125 8993 9675
5th Prize Rs.100/-
0198 0684 3049 3267 5140 5217 5316
5899 6469 9759
6th Prize Rs.50/-
0080 1409 2805 3901 6438 8258 9157
0119 1475 2824 4020 6444 8286 9271
0208 1550 2947 4164 6497 8541 9364
0283 1773 2948 4859 6612 8557 9394
0529 1871 3018 5046 6757 8571 9630
0639 1970 3126 5114 6842 8580 9642
0667 2011 3197 5119 6957 8586 9705
0554 2038 3229 5153 7275 8599 9777
0671 2134 3339 5283 7462 8621 9874
0825 2140 3537 5468 7492 8639 9953
0942 2338 3569 5631 7623 8660
1097 2516 3617 5673 7665 8770
1146 2613 3624 5695 7836 8908
1216 2684 3702 5877 7875 8932
1401 2730 3887 5950 8007 9071

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 826536
2nd Prize Rs.7000/- 83272
3rd Prize Rs.3500/-
02160 24207 41572 47112 49392
51773 67799 71526 79654 94219
4th Prize Rs.200/-
0149 1419 1545 2168 3291 3651 4539
7513 8021 9279
5th Prize Rs.100/-
2486 6154 6190 6734 7054 7567 8275
8995 9038 9823
6th Prize Rs.50/-
0035 1412 2917 4584 6167 7381 9438
0123 1404 3216 4954 6214 7763 9460
0133 1500 3262 4976 6434 7873 9464
0247 1621 3406 4990 6465 7895 9542
0278 1644 3481 5150 6481 7957 9568
0298 1942 3484 5182 6535 8507 9636
0530 2113 3494 5278 6545 8520 9644
0642 2166 3600 5362 6546 8529 9865
0743 2336 3640 5478 6553 8616 9868
0751 2428 3937 5516 6555 8664 9868
0893 2668 4028 5519 6619 8710
0899 2736 4042 5523 6987 8776
1022 2752 4126 5842 7198 8900
1058 2818 4366 5930 7216 9308
1191 2891 4524 6023 7316 9426

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 583400
2nd Prize Rs.7000/- 67351
3rd Prize Rs.3500/-
01255 04575 14056 25903 28961
30386 33751 60228 64128 87968
4th Prize Rs.200/-
0767 1330 2562 2778 2785 4562 5546
5667 7772 8424
5th Prize Rs.100/-
3325 3672 3746 3758 3968 4520 4569
5115 5162 5582
6th Prize Rs.50/-
0015 1435 2873 4483 5937 8212 8976
0038 1690 2905 4624 5968 8273 9139
0412 1852 2942 4754 6061 8311 9407
0461 1939 3150 4794 6429 8334 9419
0528 1975 3187 4911 6647 8412 9541
0739 2055 3275 5025 7061 8537 9564
0753 2155 3277 5029 7095 8566 9912
0781 2180 3407 5108 7099 8597 9930
0949 2200 3476 5182 7213 8662 9959
1028 2342 3726 5362 7262 8665 9970
1143 2465 3732 5372 7303 8728
1173 2466 3776 5439 7356 8751
1216 2646 4004 5458 7356 8796
1392 2670 4061 5545 7398 8766
1523 2775 4246 5701 7742 8802
1588 2810 4431 5712 8065 8923

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 948638
2nd Prize Rs.7000/- 37480
3rd Prize Rs.3500/-
15496 15902 26959 48256 59181
61631 72331 72814 83528 94282
4th Prize Rs.200/-
1116 1144 1932 3188 3442 6155 8123
8142 8151 8387
5th Prize Rs.100/-
1429 2797 5542 6296 6439 6965 7309
7427 8080 8225
6th Prize Rs.50/-
0159 0626 2042 4241 6227 7563 8985
0336 1039 2160 4288 6301 7572 9005
0354 1250 2473 4423 6453 7666 9006
0111 1282 2697 4507 6467 7729 9018
0189 1312 2612 4538 6174 7745 9139
0277 1539 2889 4542 6265 7756 9280
0317 1684 2973 4615 6341 8273 9592
0604 1685 3079 4616 6414 8296 9572
0635 1727 3140 5132 6452 8313 9657
0736 2024 3239 5212 6658 8373 9670
0789 2053 3499 5222 6770 8439 9724
0821 2138 3676 5431 6887 8441
0829 2213 3721 5523 7065 8455
0926 2376 3833 5524 7282 8560
0970 2489 3843 5597 7321 8672
1212 2621 4065 5695 7333 8911

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 469363
2nd Prize Rs.7000/- 93334
3rd Prize Rs.1500/-
14401 14785 25616 36256 47649
56730 69988 71430 82201 93839
4th Prize Rs.200/-
2469 2517 3311 5125 5200 6175 7159
8655 9762 9963
5th Prize Rs.100/-
0378 1560 2770 2810 3109 4067 4852
7236 7678 7945
6th Prize Rs.50/-
0051 1358 2779 4369 5490 7001 8505
0086 1388 2918 4384 5609 7111 8652
0147 1395 2931 4563 5658 7174 8683
0163 1438 2972 4648 6188 7412 8729
0243 1571 3078 4661 6196 7571 8995
0306 1635 3516 4727 6228 7866 9047
0398 1558 3158 4694 6214 7772 9470
0343 1641 3229 4868 6288 7781 9516
0527 2023 3828 4732 6531 7948 9642
0538 2164 3881 4813 6556 8054 9719
0740 2248 3968 4856 6616 8200
0671 2272 3991 4990 6690 8224
1060 2291 4042 5101 6748 8294
1068 2381 4042 5113 6878 8312
1065 2573 4222 5205 6902 8441
1356 2699 4306 5390 6961 8532



# 'ఆడుదాం ఆంధ్ర' రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు

## - ప్రారంభించిన పర్యాటక, సాంస్కృతిక క్రీడా మంత్రి ఆర్ కె రోజా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర అనే బ్రాహత్తర కార్యక్రమంను క్రికెట్ , బాడ్మింటన్ , ఖో-ఖో కబడ్డి , వాలిబాల్ ఐదు క్రీడాంశాలలో గ్రామ, వార్డు మండల నియోజకవర్గం జిల్లా , రాష్ట్ర స్ధాయిలో (5దశలలో) సుమారు 41రోజులు పాటు డిసెంబర్ 26, 2023 నుంచి ఫిభ్రవరి 13,2024 వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నం ఇందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర స్థాయి పోటీలని ప్రారంభించటకు రాష్ట్ర పర్యాక సాంస్కృతిక క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి క్రీడా కారుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. జగనన్న ఈ కార్యక్రమం నిర్వహణ కీ 120కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ పోటీలకు 37.35లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారు. అందులో 13.77క్రీడాకారిణిలు పాల్గొన్నారు అని తెలిపారు. నియోజకవర్గ స్థాయి లో విజేత జట్టుకు రూ.8,92,50,000/- జిల్లా స్ధాయిలో గెలపొందిన జట్టకి రూ. 8,,92,50,000/- జిల్లా స్ధాయిలో గెలపోందిన జట్లకి రూ. 2,41,80,000/- లకు 68,742 క్రీడాకారులకు నగదు బహుమతిగా అందించడం జరిగింది. ప్రాముఖ్యత కలిగిన ఈ క్రింద ఫ్రాంచిజీలు నియోజకవర్గం జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ గల క్రికెట్ బాడ్మింటన్ ఖో-ఖో ,కబడ్డీ క్రీడాకారులను గుర్తించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తుంచడం కోరకు ఫ్రాంచైజులు సిఎస్‌కె , ఏసిఏ, ప్రోఖబాడీ,బ్లాక్ హెక్స్ వాలిబాల్ , శ్రీకాంత్ సింధు బ్యాంట్‌మ్మెంటన్ అకాడమి, ఖో-ఖో అసోసియేషన్ విశాఖపట్నం విచేస్తున్నారు అని తెలిపారు. మన ముఖ్యమంత్రి జగనన్న ప్రారంభించిన ఈ పోటీలు మళ్లీ జగనన్న చేతలు మీదనే ముగియబోతున్నాయి. సుమారు 45రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలను క్రీడాకారులు నుంచే కాకుండా ఉత్సాహం ఉన్న సామాన్యుల నుంచి కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈకార్యక్రమంలో ఇండియన్ క్రికెట్ ప్లేయర్ భరత్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిదార్ధ రెడ్డి, విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రాద్యుమ్న , విశాఖ జిల్లా కలెక్టర ఎ. మల్లికార్జున, శాప్ విజిఎండి ధ్యాన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పివి, చరణ్‌సింగ్, స్వామినాధన్‌లకు 'భారతరత్న'ను స్వాగతిస్తున్నాం

## - కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్,హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాధన్‌లకు భారతరత్న ప్రకటించటం చాలా సంతోషకరమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. బహుభాషా కోవిదుడైన పీవీ నరసింహారావు, ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులుపెట్టించారని అన్నారు. నేడు మనదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందంటే ఆందుకు ఆర్జోఉ ఆయన వేసిన పునాదులే కారణమని తెలిపారు. ప్రధానిగా చరణ్‌సింగ్ అందించిన సేవలు మరువలేనివని, అలాగే ఎంఎస్ స్వామినాధన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్తమక మార్పులకు శ్రీకారం చుటారన్నారు. తన పరిశోధనలతో నూతన వంగడాలు సృష్టించటంతో భారతదేశ వ్యవసాయ ముఖచినరతమే మారి పోయిం దన్నారు.. ఇటువంటి భరతమాత ముద్దు బిడ్డలకు దేశం లోనే అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న' ఇచ్చినకేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు ..అంటూ అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# పివి, చరణ్‌సింగ్, స్వామినాధన్‌లకు 'భారతరత్న' అభినందనీయం: చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా తెలుగువాందరికీ గర్వకారణమైన మాజీ ప్రధాని పివి నరసింహారావుకు 'భారతరత్న' ప్రకటించటం అభినందనీయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. ప్రముఖ పండితుడు, నాయకుడు, ఆర్థికవేత్త, బహుభాషావేత్త, మానవతావాది పివి అని కొనియాడారు. ఆయన నాయకత్వం, మార్గదర్శక ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని కష్ట సమయాల్లో నడిపించాయన్నారు. మన గొప్ప దేశాన్ని ప్రపంచ వేదికపై ఉంచారన్నారు. అనేక సందర్భాల్లో ఆయన్ని కలిసే గొప్ప అదృష్టం కల్గిందన్నారు. రాష్ట్రం, దేశం కోసం ఆయన సారించిన దృష్టి ప్రేరణగా నిలిచిం దన్నారు. అదేవిధంగా ఎంఎస్ స్వామినాధన్, చౌదరి చరణ్‌సింగ్‌లకు భారతరత్న ప్రకటించటం పట్ల సంతోషిస్తున్నానని తెలిపారు. భారతదేశ అభివృద్ధికి వారు చేసిన విశేష కృషికి ఈ పురస్కారం నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సంక్షేమం, వ్యవసాయం, హరిత విప్లవపితామహుడిగా కూడ పిలవబడే డాక్టర్ స్వామినాథ్ భారతదేశాన్ని ఆహార లోపభూయిష్ట దేశం నుంచి స్వయం సమృద్ధిగా మార్చటంలో కీలకపాత్ర పోషించారన్నారు. చౌదరి చరణ్‌సింగ్ రైతుల కోసం అవిశ్రాంతంగా పోరాడారని పేర్కొన్నారు.



# పరాకాష్టకు చేరిన జగన్‌రెడ్డి కులపిచ్చి

## సొంత సామాజిక వర్గానికే పెద్దపీట

### - రేపల్లె ఎమ్మెల్యే సత్యప్రసాద్

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** పదవులన్నీ తన సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టి బడుగు,బలహీనవర్గాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అణచివేస్తున్నారని బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. రాష్ట్రం కంటే తన సామాజిక వర్గమే ఎక్కువని రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో జగన నిరూపించారన్నారు.. మూడు రాజ్యసభ సీట్లలో రెండు సొంత వర్గానికి కేటాయించటమేనా జగన్‌రెడ్డి చెబుతున్న సామాజిక న్యాయమంటే ? అంటూ నిలదీశారు.. రాయలసీమలో ప్రధానమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్‌కు మొదట రాజ్యసభ సీటు ఇస్తున్నట్టు ప్రకటించారని, తడి ఆరకముందే ఆయనను తొలగించి సొంత సామాజిక వర్గానికి చెందిన మేడా రఘునాధరెడ్డికి కేటాయించటం బలిజల గొంతు కోయటం కాదా? అని ప్రశ్నించారు.. రాజంపేట లోక్‌సభ సీటుకూడా సొంత సామాజిక వర్గానికే అప్పగించారని అన్నారు. ఇపుడు మరోసారి వంచించారని పేర్కొన్నారు. నమ్మించి మోసం చేయటం, నమ్మించి గొంతులు కోయటం మీ జీన్స్‌లోనే ఉందన్నారు. బడుగు, బలహీనవర్గాలంటే జగన్‌రెడ్డికి ముందునుంచీ చిన్నచూపే అని తెలిపారు. కులపిచ్చితో కక్షకట్టి రాజకీయ అవకాశాలకు వారిని దూరం చేశారని దుయ్యబట్టారు.. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బడుగు, బలహీనవర్గాలను అణచివేస్తున్న జగన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ఆయా వర్గాలు తగ్గిన బుద్ధి చెప్పటం ఖాయమని 'అనగానిపేర్కొన్నారు.

# 11న విజయవాడలో 'మహా స్వాప్నికుడు' ఆవిష్కరణ

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై రూపొందిన 'మహా స్వాప్నికుడు' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈనెల 11న విజయవాడలో జరగనున్నట్టు ఆహ్వాన కమిటీ ఒక ప్రకటన చేసింది. ఆరోజు సాయంత్రం 4 గంటలకు రింగ్‌రోడ్ ఎన్టీఆర్ కాలనీలోని ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగేకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ, తెదేపా నేతలు యనమల రామకృష్ణుడు,టిడి జనార్ధన్, రాష్ట్ర సిపిఐ సెక్రటరీ కె.రామకృష్ణ,మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డాక్టర్ రవికుమార్ వేమూరి,ఎన్నారై టిడిపి జీసిపి ప్రెసిడెంట్ రాధాకృష్ణ రావి, ప్రవాసాంధ్ర టిడిపి, కువైట్ మాజీ అధ్యక్షుడు సుబ్బారాయుడు ములకల తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# గంజాయి కేసులో ఇద్దరు ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** గంజాయి పట్టుబడిన కేసులో ఇద్దరు ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసినట్లు సీఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజు చెప్పారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టౌన్ ఎస్సై వి.సత్యన్నారాయణకు అందిన సమాచారం మేరకు చిదంబరేశ్వర ఆలయం వద్ద ఇద్దరు మహిళలు అనుమానస్పదంగా ఉండడంతో వారి వద్ద నాలుగు సూట్‌కేసులు, నాలుగు బ్యాగులు రెవెన్యూ సిబ్బంది సమక్షంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి 72 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పర్లాఖిమిడికి చెందిన ఉత్తర గౌడ, కుషా బుయాన్, రంజు గొమాంగో ఈ ముగ్గురు మరో మహిళ మరియు రెండేళ్ల చిన్న పాపతో సహా ఈ నెల 5న పర్లాఖిమిడి నుంచి బరంపురం చేరుకుని బరంపురం నుంచి గంజాయి ప్యాకెట్లు తీసుకుని ఇచ్ఛాపురంలో పూణె వెళ్లేందుకు ట్రైన్‌టిక్కెట్లు తీసుకుని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు సిద్ధంగా



ఉండగా ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లు దుదిష్టి బెహరా, బినోద్ బెహరాలు వీరిని బెదిరించి 5వేల రూపాయలు నగదును తీసుకున్నారని చెప్పారు. మరో 20వేల రూపాయలు కావాలని డిమాండ్ చేయగా కానిస్టేబుల్ బైక్‌పై ఎటిఎం వద్దకు వెళ్లి సంబంధిత యజమానితో ఫోన్‌పే చేయించి కుషా బుయాన్ ఎటిఎం నుంచి 10వేల రూపాయలు డ్రా చేశారు. ఫోన్‌పే ద్వారా మరో 8వేలు మొత్తం 23వేలరూపాయలు వసూలు చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో రైలు తప్పిపోవడంతో చిదంబరేశ్వర ఆలయం వద్ద ఉన్న వీరిని పట్టుకుని విచారించగా వ్యవహారం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఒక్కొక్కటి రెండు కిలోలు చొప్పున 36 ప్యాకెట్లులో 72 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కుషా బుయన్, రంజు గొమాంగ్ ఇద్దరు ప్రేమికులు కాగా ఉత్తర గౌడ భర్త అత్యాచారం కేసులో శిక్ష పడి పర్లాఖిమిడిలో జైలులో ఉన్నారని పరారీలో ఉన్న పింకి అనే మరో మహిళ భర్త కూడా క్రిమినల్ కేసులో ఇదే పర్లాకిమిడి జైలులో ఉన్నారని చెప్పారు. తరచూ జైలు దగ్గర పరిచయం ఏర్పడి గంజాయి తరలించేందుకు ఒక్కొక్కరికి 8వేల రూపాయలు చొప్పున నగదు తీసుకుని తరలిస్తున్నారని చెప్పారు. వీరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు చెప్పారు.సమావేశంలో టౌన్ ఎస్సై సత్యన్నారాయణ, రూరల్ ఎస్సై లక్ష్మణరావు, కవిటి ఎస్సై కె.రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కృష్ణాజిల్లాలో 'నిజం గెలవాలి'

## నందిగామ, జగ్గయ్యపేటల్లో భువనేశ్వరి పర్యటన

**అమరా వతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించారు.. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో నలుగురు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. కంచికచర్లలో దేవినేని చంద్రశేఖరరావు నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పలకరించారు.. అనంతరం చంద్రశేఖరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావును భువనేశ్వరి పరామర్శించారు. చంద్రశేఖరరావుతల్లి సీతమ్మ, భార్య పల్లవి, కుమార్తెలను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు.



కంచికచర్లలో దేవినేని చంద్రశేఖరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనేశ్వరి. చిత్రంలో మాజీ మంత్రి దేవినేని ఉమ

**'నిజం గెలవాలి' ప్రత్యేక వీడియో సాంగ్**

'నిజం గెలవాలి' కార్యక్రమంపై విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు దంపతులు తయారుచేయించిన వీడియో సాంగ్‌ను నందిగామ నియోజకవర్గం కోనాయపాలెంలో భువనేశ్వరి ఆవిష్కరించారు. పాటను వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. మంచి పాట తయారు చేయించారంటూ గద్దె అనురాధను ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చంద్రాలపాడు మండలం కొనాయపాలెం గ్రామంలో కార్యకర్త వనపర్తి మల్లి కార్జునరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతోగత సెప్టెంబర్ 13న మల్లికార్జునరావు మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కును ఆర్థిక సాయంగా అందజేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలులో కార్యకర్తల అలవాల గోపయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గోపయ్య అక్టోబర్ 22నగుండె పోటుతోమృతి చెందారు.. గోపయ్య కుటుసభ్యులను ఓదార్చి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. జగ్గయ్యపేట రూరల్ మండలం గౌరవానిపాలెంలో కార్యకర్త కుక్కల ప్రకాశరావు, బలుసుపాడు గ్రామంలోకార్యకర్త గండమాల వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

# తెలుగువారందరికీ నిజమైన గౌరవం: లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి ముద్దుబిడ్డ పివి నరసింహారావుకు 'భారతరత్న' పురస్కారం లభించటం తెలుగువారందరికీ నిజమైన గౌరవం అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తన సంస్కరణలతో మన దేశ ఆర్థిక పరిస్థితిని మార్చిన ఘనత ఆయనిది అని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచానికి నేడు పవర్‌హౌస్‌గా మార్చటానికి చాలా కృషిచేశారన్నారు. లక్షలాది మంది జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిన గొప్పనాయకుడైన పివీకి వినయపూర్వక నివాళులు అని లోకేష్ ట్వీట్ చేశారు.

# జగన్ తీరు అవమానకరం: లోకేష్ వ్యాఖ్య

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధాని దివంగత పివీ నరసింహారావుకు 'భారతరత్న' వంటి అత్యున్నత పురస్కారం దక్కటం తెలుగువారిగా మనమంతా గర్వపడాల్సిన సందర్భమని పేర్కొంటూ, దీనిపై స్పందించాలని ఎపి సిఎం జగన్‌ను నేషనల్ మీడియా కోరితే,, అందుకుఆయన తప్పించుకున్న ధోరణి చాలా అవమానకరమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇదేమీ సంస్కారం జగన్.. అంటూ లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు న్యూఢిల్లీలో దీనికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌ను కూడ లోకేష్ విడుదల చేశారు.

# భరద్వాజతీర్థంలో స్వామి అమ్మవార్లకు గంధం అభిషేకం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం తై అమావాస్య సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. స్థానిక భక్తులే కాక పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.దాంతో ఆలయంలో ఉదయం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో 'తై అమావాస్య'కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాశివరాత్రికి ముందు వచ్చే ఈ ఉత్సవాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. శివుని కోసం తపస్సు చేసుకుంటూ స్నానమాచరించటానికి భరద్వాజ మహాముని కొలనను నిర్మించుకున్నారు. ఇక్కడకు ఏడాదిలో ఒకరోజు తై అమావాస్య సందర్భంగా మాత్రమే స్వామి అమ్మవార్ల ఇక్కడకు వస్తారు. భక్తుల పూజలందుకుంటారు.దర్శనమిస్తారు.వరాలు కురిపిస్తారు.శనివారం ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కొందరు సభ్యులు హాజరు కాగా స్వామి అమ్మవార్లను చక్కగా ఆలంకరించి సన్నిధి వీధి గుండా ఊరేగింపుగా భరద్వాజ తీర్థంలోని భరద్వాజేశ్వరాలయం వద్దకు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని చేర్చారు.మేళ తాళాలు మంగళవాయిద్యాలతో బోయిలు మోసుకుంటూ స్వామి అమ్మవార్లను చేర్చి అక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఉత్సవం ప్రాధాన్యతను స్థల పురాణంలో పేర్కొన్నట్లు వేదపండితులు అర్ధగిరి వివరించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి నైవేద్యం సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రతి ఉత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది.ఈ నేపధ్యంలో శనివారం జరిగిన తై అమావాస్య ఉత్సవంలో భరద్వాజ తీర్థంలో షోడషాభిషేకాలు నిర్వహించిన తరువాత స్వామి అమ్మవార్లను ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద ప్రతిష్టించి నైవేద్యాలు సమర్పించారు. తరువాత పట్టణంలో ఊరేగింపు జరిపారు.

# తిరుమల సమాచారం

## భగవన్నామస్మరణతోనే కష్టాలు తొలగిపోతాయి

### -పురందరదాసు కీర్తనలు యావత్తు లోకోక్తులే:విద్యాధీశతీర్థస్వామి

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే ఎంతటి కష్టమైనా దూరం అవుతుందని ఉడిపి పాలిమార్ మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి తెలిపారు. హరినామస్మరణ చేస్తే ప్రజలకు మోక్షం లభిస్తుందన్నారు. పురందరదాసు కీర్తనలు యావత్తు లోకోక్తులేనన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో రెండవరోజు శుక్రవారం తిరుమలలోని ఆస్థానమండపంలో విద్యాదీశతీర్థస్వామి మంగళశాసనాలు, అనుగ్రహభాషణం చేశారు. కలియుగంలో కేవలం ధనార్జనే ప్రధానంగా భావించిన వ్యక్తి తాను ఎదుర్కొన్న కొన్ని సంఘటనల ద్వారా జ్ఞానసిద్ధిపొంది ప్రఖ్యాత హరిదాసులుగా ఖ్యాతిచెందారన్నారు. దాస పదాల ద్వారా అందరికీ అర్థమయ్యేలా సులువుగా



భగవంతుని తత్వాన్ని ,శరణాగతి విధానాన్ని ,ధర్మాన్ని, నైతిక విలువలను తెలియజేశారని వివరించారు. అనంతరం దాససాహిత్యంలో విశేష కృషి చేసిన 12మంది యువ కళాకారులకు ప్రతిభ పురస్కారాలు విద్యాదీశతీర్థస్వామి ,పాలిమార్ మఠం ఉత్తరాధికారి విద్యారాజేశ్వరతీర్థస్వామి కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి 3,500మంది భజనమండళ్ళ సభ్యులు పాల్గొన్నారు.

## 215మంది టిటిడి విద్యాసంస్థల విద్యార్థులకు అచీవర్ అవార్డులు ప్రదానం


**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరూ ఎంతో అదృష్టవంతులని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఇతర కళాశాలల విద్యార్థులకు అదర్శంగా నిలవాలని ఆయన కోరారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం "స్టూడెంట్స్ సక్సెస్‌మీట్-అఛీవర్ అవార్డుల" ప్రదానోత్సవం జరిగింది. అకడమిక్స్,ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ గేమ్స్, కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్‌మెంట్స్ తదితర అంవాల్లో ఉత్తమ



ప్రతిభ కనబరిచిన 215మంది విద్యార్థినీవిద్యార్థులకు 5గ్రాముల వెండిడాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. టిటిడి ఆధ్వర్యంలో 27 విద్యాసంస్థల విద్యార్థులందరినీ ఒక వేదికపైకి తీసుకువచ్చి అవార్డులు అందించడం సంతోషకరమన్నారు. అధ్యాపకులు విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో రాజీపడకుండా చక్కగా చూసుకోవాలని, అవసరమైన పక్షంలో వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. టిటిడి కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీర్చడానికి త్వరలో 120మంది జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్ల నియామకానికి చర్యలు చేపట్టినట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, టిటిడి డిఇఒ డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి, టిటిడి ముఖ్యగణాంకాధికారి శేషశైలేంద్ర, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, పిఆర్ఒ నీలిమ.పద్మావతి మహిళ డిగ్రీకళాశాల తెలుగుఅధ్యాపకురాలు డాక్టర్ కృష్ణవేణి,కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణగిరి ఉద్యానవనంలో దాసపదాల సంకీర్తనగానం

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో శుక్ర వారం సాయంత్రం తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో పురందరదాసు కీర్తనలతో మారుమోగాయి. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఊరేగింపుగా ఉద్యానవనం చేరుకున్నారు. ఇక్కడ చల్లటిగాలులు వీస్తుండగా స్వామివారు ఉభయదేవేరులతో కలసి



ప్రశాంతంగా దాసపదాల సంకీర్తనలను ఆలకించారు. పులకించారు. ఈ కార్యక్రమంలో డిపి పాలిమార్ మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి,టిటిడి పండితులు,అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ జడ్జి జస్టిస్ నంద



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సూరేపల్లి నంద దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి అభిషేక సేవలో అనిల్‌సింఘాల్

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో మాజీ టిటిడి ఇఒ. ఐఏఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ పాల్గొన్నారు. ఆయనకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సంక్షేమపథకాలే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయి

### -రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ళలో అమలైన సంక్షేమ పథకాలు, అన్ని వర్గాల ప్రజలకు వరంగా మారిందని, ఈ పథకాలే మళ్ళీ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేస్తాయని రాష్ట్రహోంమంత్రి తానేటి వనతి తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయి, మళ్ళీ జగన్‌ను సిఎంగా చేయాలని తాపత్రయపడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన మంచిపనులు చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని, ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్‌ను సిఎం చేస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అవసరమైన శక్తిని ప్రసాదించాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. శుక్రవారం ఉదయం హోంమంత్రి తానేటి వనిత కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఆమెకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ ఆమెవెంట ఉన్నారు.

వార్త

ఓర్పు చేదుగా ఉంటుంది. కానీ దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# భారత 'రత్నాలు'

ఒక్క ఏడాదిలోనే ఐదుగురికి భారతరత్న పురస్కారాలనుప్రకటించి ప్రస్తుత ప్రభుత్వం తన బాధ్యతను గుర్తుచేసుకుంది. విభిన్నరంగాల్లో మహోన్నత సేవలందించిన మహనీయులకు ఇచ్చే అత్యుతన్నత పురస్కారాలుకొందరికి సకాలంలో అందినా మరికొందరికి ఆలశ్యంగా అయినా అందిందనే చెప్పాలి. లోహపురుష్, బిజెపి వ్యవస్థాపకుల్లో ఒకరయిన లాల్‌కృష్ణ అద్వానితోపాటు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితాంతం కృషిచేసిన బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు తొలివిడతగా పురస్కారాలుప్రకటించిన కేంద్రం తాజాగా మరో ముగ్గురు మహనీయులకు ప్రకటించింది. వారే సంస్కరణల రూపశిల్పి మాజీప్రధాని పీవీ నరసింహారావు, ఆహారోత్పత్తుల్లో స్వయం సమృద్ధికి కృషిచేసిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాధన్ మరొకరు కాగా కర్షకపక్షపాతిగా ఎనలేని సేవలందించిన ఐదో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌లను అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది. వ్యవసాయ రంగ సంస్కరణలపై ధీరోదాత్తుడిగాపోరాడిన లోక్‌దళ్‌నేతగా చరణ్‌సింగ్ పేరు పొందారు. ఆపద్ధర్మప్రధానిగా కూడా తనదైన ముద్రవేసుకుని తనజీవితాన్ని భావితరానికి స్ఫూర్తిగా నిలిపారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి హరిత విప్లవానికి ఆద్యునిగా గణుతికెక్కిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాధన్. బెంగాల్‌కరవును కళ్లారా చూసి చలించిపోయిన ఆయన ఆకలినుంచి దేశాన్ని రక్షించాలన్న ఏకైక లక్ష్యంతో వైద్యరంగంనుంచి వ్యవసాయ పరిశోధనలవైపు తనదృష్టిని మళ్లించి ఆహారధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడంలో అవిరళ కృషిచేసిన శాస్త్రజ్ఞుడు. ఆహార ఉత్పత్తుల్లో స్వయసమృద్ధిని భారత్ సాధించేందుకు విశేష కృషిచేసిన విజ్ఞానవేత్త స్వామినాధన్. వివిధరరంగాల్లో సమున్నతసేవలందించిన వీరికి అత్యున్నత పురస్కారంతో గౌరవించుకోవడం మన పాలకుల ప్రధాన బాధ్యత కర్తవ్యం కూడా. వీరందరిలోను మనకు పీవీ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయనే చెప్పాలి. సంక్షోభం ఊబిలో కూరుకుపోతున్న భారతావనికి కొత్త రెక్కలు తొడిగి సంస్కరణల శరవేగంగా అమలుచేసి ప్రపంచ వ్యాప్తంగా భారత కీర్తిపతాకను ఎగురవేసిన వ్యక్తికి ఆలశ్యంగా అయినా భారత ప్రభుత్వం స్పందించింది. మహోన్నత రాజకీయ కోవిదుడికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించి తన గౌరవాన్ని ఇప్పటికయినా చాటుకుంది. వాస్తవానికి ఏనాడో రావాల్సిన భారతరత్న పివి నరసింహారావుకు ఆలశ్యంగానే అందిందని చెప్పాలి. అంతర్గత భద్రతనుంచి ఆర్థికరంగం, భారత విదేశాంగ విధానం వరకూ అన్నింటిపైనా తనదైన ముద్రవేసిన తెలుగు బిడ్డ రాజకీయ కోవిదుడు, సాహిత్యాభిమాని, బహుముఖ ప్రజ్ఞాకోవిదుడుగా పీవీ గణుతికెక్కిన సంగతి తెలియనిది కాదు. ప్రధాని పదవిని చేపట్టిన తొలి దక్షిణాది ఏకైక తెలుగు వ్యక్తిగా నరసింహారావు ఘనతను సాధించారు. నెహ్రూగాంధీయేతర నేతగా కాంగ్రెస్‌నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలివ్యక్తి అందులోనూ తెలంగాణకు చెందిన మహనీయుడు పీవి కావడం విశేషం. దేశాన్ని ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేసిన వ్యక్తి మన పీవీ. ప్రపంచంలోనే అత్యంత అప్పులున్న మూడో దేశంగా నిలిచిన భారత్‌ను ఆదుకునేందుకు ఆసమయంలో ప్రధాని అయిన పీవీ నాటి ఆర్థిక మంత్రి మన్మోహన్‌ను తోడుగాచేసుకుని సంస్కరణలను పరుగులుపెట్టించారు. లైసెన్స్ రాజ్‌ను బ్రేక్‌చేసి విశ్వవిపణికి భారత్‌ను అనుసంధానం చేసారు. 92నాటికి ఆర్థికసంక్షోభం అదుపుచేసి తాను పదవినుంచి దిగిపోయేనాటికి జిడిపి వృద్ధిని 7.6 శాతానికి చేర్చిన ఆర్థికరంగ నిపుణుడు పీవి అని చెప్పుకోవాల్సిందే. సంస్కరణల దార్శనికత, ధైర్యం పీవి చూపించడంవల్లనే భారత్ ఒడ్డునపడిందని అప్పటి విదేశీ రంగ నిపుణులుసైతం అంగీకరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలుచేపట్టేనాటికి భారత స్థూల దేశీయోత్పత్తి విలువ 26వేల కోట్ల డాలర్లు అయితే 2021నాటికి సుమారు మూడులక్షలకోట్ల డాలర్లకు పెరిగింది. యుపిఎ పాలనలో అమలుకు వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి రూపశిల్పి మన పీవీ వల్లనే పదేళ్ల తర్వాత అయినా ఆస్కీం అమలుకు వచ్చింది. విదేశాంగ విధానం లో తూర్పువైపుచూపు విధానానికి మన పీవీయే ప్రాణం పోసారు. అంతర్గత భద్రతకు పెనుసవాళ్లు ఎదురవుతున్న తరుణంలో జమ్ముకాశ్మీర్‌లో శాంతిభద్రతలు, ఈశాన్య రాష్ట్రాల్లో సామరస్య వాతావరణానికి పీవీ విశేష కృషి చేసారని నిస్సందేహంగా చెప్పాలి. సంస్కరణలతో భారత్ అభివృద్ధిని పరుగులు పెట్టించినా తర్వాత వచ్చిన ఎన్నికల్లో పరాజయంచూసి విదేశాలు సైతం విస్తుపోయాయి. పీవీ వల్ల జరిగినమేలును భారత ఓటర్లు విస్మరించారని విదేశీ దౌత్యనిపుణులుసైతం ఆనాడుచేసిన వ్యాఖ్యలు పీవీ దౌత్యనీతికి నిదర్శనంగా నిలుస్తాయి. పదవినుంచి దిగిపోయిన తర్వాత వెంటాడిన కేసుల్లో తన తరపు వాదించిన న్యాయవాదులకు చెల్లించేందుకు తనసొంత ఇంటిని సైతం అమ్మకానికి పెట్టి చిత్తశుద్ధి, నిజాయితీని నిరూపించుకున్నారు. మహానుభావులు ఎందరో చెప్పినట్లు రాజకీయ వ్యవస్థకన్నా దేశం గొప్పదని విశ్వసించే దేశభక్తుడయిన రాజకీయ వేత్త పీవీ మనవాడు కావడం మనకెంతో గర్వకారణం. అటు ఆర్థికవ్యవస్థను చక్కదిద్దిన నిపుణుడిగాను, ఎలాంటి సవాళ్లను అయినా సరే ఎదురొడ్డి నిలబడి సుస్థిర ప్రభుత్వాన్ని నడిపించిన మహనీయుడిగా పీవీ పేరు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందనడంలో సందేహంలేదు. భారతప్రభుత్వ అత్యున్నత పురస్కారం'భారతరత్న'కు పీవీ అర్హుడని చెప్పడంకంటే పీవీకి భారతరత్న ప్రధానంతో ఆ పురస్కారానికే గౌరవం వచ్చిందని భావించాలి.

జీవితం జీవించదగ్గది అని విశ్వసించండి. మీ నమ్మకం ఆ నిజాన్ని సృష్టించడంలో మీకు సహాయపడుతుంది.



విలియం జేమ్స్

ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను నిర్ణయించేది అతడి ఆదాయానికీ, ఖర్చుకీ మధ్య ఉన్న వ్యత్యాసం మాత్రమే.



డేనియల్

# ప్రజావాక్కు



## మద్యాన్ని నిషేధించాలి

హైదరాబాద్ సహా పలునగరాల్లో, కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనవాసాలు, పాఠశాలలు, కళాశాలలుఉన్నచోట వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంత మంది వ్యాపారులు పట్టించుకోకుండా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మద్యం దుకాణాలు ఉండడంవల్ల అక్కడ గొడవలు, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి అధికశాతం రాబడిమద్యం ద్వారానే కొన్ని వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో వీటినుంచి వచ్చే ఆదాయం మరింత పెరుగుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కొంత మంది సంబంధిత అధికారులుజనవాసాలున్నచోట మద్యందుకాణాలు ఏర్పాటుచేసి వ్యాపారంచేసే వారిపైచర్యలు తీసుకోవడం లేదు.

-ఇట్టబోయిన రాజు, కొండాపూర్

## మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలి

దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగాఎందరో మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం మన సాంప్రదాయం. ఈవేడుకలు ప్రభుత్వసంస్థలు, పాఠశాలలు, పోలీసు స్టేషన్లు, వివిధశాఖపరమైన కార్యాలయాల్లో కూడా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. మరీ పూర్తిస్థాయిలోఅన్ని కార్యాలయాల్లో ఆ మహనీయుల చిత్రపటాలులేవు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో తండాలు, గ్రామాలు పంచాయతీలుగా కొన్ని మండలాలుగా, మరికొన్ని పట్టణాలు రెవెన్యూ డివిజన్‌లు ఏర్పడ్డాయి. నూతనంగా ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగా దేశ, రాష్ట్ర నాయకులచిత్రపటాలుఏర్పాటు చేసేలాచర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణరాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో వెల్లడించింది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-జి.యామిని, ములుగు జిల్లా

## పేదరికం తగ్గిందా?

పేదరికం నిజంగా తగ్గిందా అని అనిపిస్తుంది. ప్రపంచ ఆకలి సూచిలో 111వస్థానంలో ఉన్నది అంటే పేదరికం తగ్గినట్టేనా? దేశంలో 47శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతుంటే దేశంలో పేదరికం తగ్గినట్టేనా?దేశంలో పేదరికం తగ్గింది అని చెప్పడానికి అనుసరించిన ప్రామాణికాలు ఏమిటి అనేది స్పష్టత లేకుండా పేదరికం తగ్గింది అనుకుందామా? దేశంలో మానవ వనరుల అభివృద్ధి జరగకుండా పేదరికం ఎలా తగ్గుతుంది? దేశంలో వినియోగ వ్యయాల సర్వేలు జరపకుండానే పేదరికం తగ్గిందని చెబుతామా? దేశంలో నిజంగా పేదరికం తగ్గితే సికిల్‌సైకిల్ మిషన్ ఎందుకు ప్రారంభం చేయాల్సి వచ్చిందనేది పెద్ద ప్రశ్న. కాబట్టి మానవ వనరుల అభివృద్ధిని ఆధారంగా మాత్రమే పేదరిక అంచనాలు కట్టాలి.

-భారత అవినాష్, జనగామ

## క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం, కుశాగ్రబుద్ధిని పెంపొందించడానికి పాఠశాలల్లో ఆటవిడుపు దోహదపడాలి. కానీ మనదేశంలో ప్రస్తుతమున్న విద్యావ్యవస్థలో ఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరుగవుతూవస్తున్నాయి. ఇందుకు సంబంధించిన తగిన వసతుల కల్పనే ప్రధాన సమస్యగా మారింది. ఇటీవలే నిర్వహించిన అఖిల భారత పాఠశాల విద్యా సర్వే ప్రకారం మనదేశంలో 62 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాలు లేవు. అలాగే 52 శాతానికిపైగా ప్రైవేట్ స్కూళ్లలోను ఇదే దుస్థితి నెలకొంది. 2009 నాటి విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో విద్యార్థులందరూ ఆడుకోవడానికి ఆటస్థలాలు ఉండితీరాలి. అలాగే అవసరమైన క్రీడా పరికరాలను అందచేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## డాక్టరేట్లను గౌరవించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జన్మదినోత్సవం సందర్భంగా 14 ఏప్రిల్2024వ తేదీన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంబేద్కర్‌గారి స్ఫూర్తితో ఉన్నత విద్యలను అభ్యసించిన రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పట్టా పొందిన పరిశోధకులను సన్మానించాలి. ప్రశంస పత్రాలు ఇవ్వాలి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అప్పుల సాగులో అన్నీ తిప్పలే!

**నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్య్ర ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆ కోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇంతపెద్ద జనాభాకు కావలసిన ఆహార పంటలు వారి 'చెమట' పుణ్యమేననేది విస్మరించరాదు.**

దామెర్ల సాయిబాబ

'తల్లిగర్భం నుండి ధనం తేడెవ్వడు, వెళ్లిపోయేనాడు వెంటరాదు, లక్షాధికారైనా లవణమన్నమేకానీ మెరుగు బంగారం మింగబోడు, విత్తమార్జన చేసి విర్రవీగుటే కానీ కూడబెట్టిన సొమ్ము కుడువబోడు, పొందుగా మరుగైన భూమిలోపల పెట్టి దానధర్మంలేక దాచిదాచి తుదకు దొంగలకు ఇత్తురో, దొరలకవునో తేనేజుంటీగలీయ్యవా తెరువరులకు..' అని నర్సింహ్మశతకకారుడు ఏనాడోచెప్పాడు. ఇందులోని పరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ సంపాదన ఆరాటంలో మంచి, చెడులు, నీతి నియమాలు అన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడం లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో, ఎవరిలో ఉన్నదో సామాన్యులకు అర్థంకావడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది మంది రైతులపై ఈ భారం పడుతున్నది. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులుదాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటిమనిషి చేస్తున్న దోపిడీతో రైతు కుదేలైపోతున్నాడు. విత్తే దగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు లోనవుతున్నాడు. మరో జీవనోపాధిలేక, రాక, ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాల బాటపట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాలబాట పట్టారు. కరోనా ఉధృతసమయంలో ఎన్నికోట్ల మంది వ్యవసాయ కూలీలు, రైతులు వలసవెళ్లారో బయటపడింది. మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. అతివృష్టి, అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు. అలాని పాలకులు వ్యవసాయంపట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఇంత చేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు?అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళుతున్నట్లు కన్పించదు. అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రుణమాఫీ హామీ ఒక రాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీ ఇచ్చినా సకాలంలో చేయకపోవడంతో వడ్డీలకు వడ్డీలు పెరిగి ఉపయోగం లేకుండాపోతున్నది. ఇంకొకపక్క ఈ రుణమాఫీ

## ఒక్క మాట

ఆశతో రుణాలు చెల్లించకుండా వేచి చూడడంతో రైతులకు అది గుదిబండలా తయారవుతున్నది. మళ్లీ కొత్తగా అప్పులు పుట్టడంలేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారుల వద్దకు పోని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయం చెప్పాల్సిన పనిలేదు. నలభైశాతం మందికిపైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పులభిస్తుండగా పదిహేనుశాతం నుంచిముప్పై శాతంవరకు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. అప్పటికాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయం చేయకుండా ప్రైవేట్ అప్పులపై మారిటోరియం విధించడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులకు రుణసహాయం అందించడం కోసమే ఏర్పాటు చేసిన సహకార రంగం రాజకీయజోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒక ఎత్తైతే వ్యవసాయరంగాన్ని నకిలీ, నాసిరకం విత్తనాలు సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేరే చెప్పక్కర్లేదు. ఆ పరిణామాలు లోకంపోకడ తెలియని అమాయక బక్క రైతులపై పడుతున్నది. వ్యవసాయానికిమూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. ఆ విత్తనాల్లో కల్తీ జరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తల తాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి పెట్టుబడి పెట్టి నెలల తరబడి ఇంటిల్లపాది కాయకష్టం చేసి నోటికందుతున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆయన కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏంచేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థంకాదు. పంటకోసం చేసిన అప్పులు ఎలాతీర్చాలో ఆలోచనలకు అందని పరిస్థితి. ఇంకోపక్క అప్పుల ముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకొని నిలబడలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గిట్టుబాటుధర కూడా పెద్ద సమస్యే. ఈ ఆటుపోట్లను అన్నింటిని తట్టుకొని పంటలు చేతికి వచ్చినతర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల గగనమైపోతున్నది. రైతుల సంక్షేమం కోసమే ఏర్పాటైన మార్కెట్ కమిటీల్లో అధికశాతం దళారుల ప్రయోజనాలనే కాపాడుతున్నాయి. ఇక ఇవన్నీ ఒక ఎత్తైతే గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమేనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతానికి మించిలేదు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్‌వంటి సేవలపరంగా ఎంతటి అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్రపెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభైశాతం ఉన్న ప్రజలమీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాల్లో, పట్టణాల్లో లక్షాధికారుల సంఖ్యఎంత పెరిగిపోతున్నదో గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పదిరెట్లుగా పెరుగుతున్నది. ఇక పొరుగునున్నచైనా, తైవాన్, కొరియా, జపాన్‌వంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలద్వారా పంటల దిగుబడి పెంచడమేకాక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు అడుగులువేస్తుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలు దాదాపు మూలకుపెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుపుచ్చుతున్నారు. పెరిగిన అవసరాలకు, వాతారణ పరిస్థితులను తట్టుకునే విధంగా కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్యంలో ఆధునీకరణలేదు. ఎరువులు, పురుగుల మందులు ఉపయోగించడంలో మెలుకువలు కనిపెట్టడంలేదు. అవసరం మేరకు గోడౌన్‌లుకానీ, శీతలగిడ్డంగులు కానీలేవు. అన్నింటికంటే ముఖ్యంగా ఏ సమయంలో ఏ పంటకు గిరాకీ ఉంటుందో, గిట్టుబాటు ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాంగంలేదు. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చుపెరిగి, రాబడి తగ్గి అప్పుల పాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామ స్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్య్రఫలాలు అందినట్లని మహాత్ముడుచేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆకోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఒక్కఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సినబాధ్యత అందరిపైఉంది. ఇంతపెద్ద జనాభాకు కావలసిన ఆహార పంటలు వారి 'చెమట' పుణ్యమేననేది విస్మరించరాదు. ●

# మాల్‌దీవులపై చైనా పెత్తనం!

కనుమ ఎల్లారెడ్డి

మాల్ దీవుల అధ్యక్షుడు మయుజ్జ భారత్ పట్ల వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్నారు. గతంలో భారత్‌తో స్నేహపూరితవిధానం అవలంబించిన అధ్యక్షులకు మయుజ్జ పూర్తి తిరోగమన సిద్ధాంతాన్ని ప్రదర్శిస్తున్నారు. భారత్ చేసిన సాయం విస్మరించింది. మాల్ దీవ్స్‌కు రాడర్ స్టేషన్స్, నిఘా విమానాల వ్యవస్థను అందించిందే భారత్. ఇవి దీవులకు అత్యంత అవసరమైనవి. దీవుల అభివృద్ధికి, అక్కడ ఉన్న సైన్యబృందానికి, భారత్ సైన్యాలు సాంకేతిక సహాయాన్ని, రక్షణను అందిస్తున్నాయి. అటువంటి నైపుణ్యభారత్ సైన్యాన్ని దశలవారీగా వెనక్కు వెళ్లాలి అని హుకుం జారీ చేసి తన అయిష్టతను వెల్లడించాడు. గతంలో ఏ అధ్యక్షుడు ఈవిధంగా వ్యవహరించలేదు. మయుజ్జ భారత్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో, దీని వెనుక ఎవరు ఉన్నారో భారత్‌కు అవగతం అయింది. లక్షదీవులను భారత్ ప్రధాని నరేంద్రమోడీ సందర్శించి, లక్షదీవుల అందాన్ని, అక్కడి దీవుల సముదాయాన్ని కొనియాడుతూ భారత్ పర్యాటకులకు ఓ సందేశం ఇచ్చారు. లక్ష దీవులు భారత్‌లో అత్యంత సుందర దీవులని, మాల్ దీవుల కంటే ఉన్నతమైనవి, లక్షదీవులను ప్రతివారు సందర్శించాలని అంటే అదేదో పెద్ద నెపం అన్న ధోరణిలో మాల్‌దీవులకు గండిపడుతుందని, పర్యాటకులు రారు అని మాల్దీవుల మంత్రులుభారత ప్రధానిని అనుచితంగా విమర్శించారు. ఈ విమర్శను భారత్ పౌరులు సహించలేకపోయారు. 'మా దేశం, మా దీవులు, మా అందం' అని లక్షదీవులను పొగిడితే వారికి వచ్చిన నష్టం ఏమిటో, దీనికి తగిన మూల్యమే మాల్ దీవులు చెల్లించుకున్నాయి. భారత్ ప్రధానిని విమర్శించినందుకు భారత్ పౌరులు మాల్ దీవుల పట్ల అయిష్టతను పెంచుకున్నారు. వారికి పర్యాటక ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. అందు నిమిత్తమే మయుజ్జ ప్రభుత్వం భారత్ పట్ల ఎప్పుడూ లేని విధంగా ప్రవర్తించింది. ఈదిశలోనే ఆయన చైనా సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనాపట్ల స్నేహాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ఈవిషయంపై అక్కడి పార్లమెంట్‌లో కూడా మయుజ్జా పైన విమర్శలు చేశారు. అందుకు మయుజ్జా తగ్గక మా భూభాగంలో ఉన్న భారత్ సైన్యాలు పూర్తిగా మే10వ తేదీ నాటికి వెళ్లాలి అని చెప్పడం, మా దేశ సార్వభౌమత్వాన్ని రక్షించుకునే సామర్థ్యం మాకు ఉంది అని ప్రకటించడం అందుకు ఇతర దేశాలతో దౌత్యచర్చలు జరుపుతున్నామని ప్రకటించారు. మాల్‌దీవులలో అక్కడి రక్షణ వ్యవస్థకు భంగం కలగరాదు అనేవిషయంపైన మాల్‌దీవులు కోరితేనే భారత్ సైన్యం అక్కడఉంది కాని వాటిపై అధికారం చెలాయించాలి అనే కోరిక భారత్‌కు ఏనాడూ లేదు. అయితే భారత్‌ను దూరం చేసుకోవడంఅక్కడి ప్రధానపార్టీలకు ఇష్టంలేదు. భారత్ మాకు అత్యంత విశ్వసనీయ దేశం అని అక్కడి పార్టీల భావన. చైనా ప్రలోభాలకు మయుజ్జా పడ్డారని ఆపార్టీలు విమర్శించాయి. మయుజ్జా చైనాకు అనుకూలంగానే ఉన్నారు. అందుకే భారత్‌సైన్యం వెనక్కివెళ్లాలని ప్రకటించడం వెనుక చైనాహస్తం ఉందని తెలుస్తోంది. ఇటీవల మయుజ్జా ప్రసంగాన్ని కూడా రెండు ప్రధాన ప్రతిపక్షపార్టీలు బహిష్కరించాయి. మా దేశంలో ఎవరి పెత్తనం ఉండదు అని మయుజ్జా ప్రకటించడం చైనాను చూసుకొనే. భారత్ చేసిన సాయాన్ని మయుజ్జా మరిచారు. ●

# ఫీజుల నియంత్రణకు దారేది?



మోటె చిరంజీవి

కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల కట్టడిపై ప్రభుత్వం మాట కూడా ఎత్తడం లేదు. దీంతో ఫీజులు మళ్లీ ఎలా పెంచుతారో అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 10,700 వరకు కార్పొరేట్ ప్రైవేటు స్కూల్స్ ఉండగా, వీటిలో 32 లక్షల మంది చదువుతున్నారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కొంత తక్కువగానే ఉండగా మిగిలిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో మాత్రం భారీగానే వసూలు చేస్తున్నారు. ఒక్కో స్కూల్లో క్లాసును బట్టిరూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు యాజమాన్యం ఫీజలు వసూలు చేస్తుంది. నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి. కొత్త విద్యాసంవత్సరం ఆరంభమైందంటే దోపిడి మొదలవుతుంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని, యూనిఫామ్‌కు సపరేట్ అని, ఐఐటి ఫౌండేషన్ అయితే సపరేట్, బస్సు ఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారుపాఠశాలల యాజమాన్యాలు. తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యాసంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగామారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరతీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతికూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేలనుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలుచేస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్అంటూ మరికొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి, వెనక్కి వెళ్లలేక చేర్పించే సాహసం చేయలేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండాపోయింది. వీటిని నిరోధించాల్సినఅవసరం విద్యాశాఖ పర్యవేక్షణలో లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలకు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై ప్రభుత్వనిబంధనలు, విద్యా హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్ -6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్-11




ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలుచేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులోపెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వనిబంధనల ప్రకారంటీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారివివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్ బోర్డ్‌లో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ -12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25% సీట్లను ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్. లేదా బి.ఈడీ అర్హత ఉండాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డీఎడ్ లేదా బిఈడీ అర్హత ఉండి టెట్‌లో అర్హతసాధించి ఉండాలి. విద్యా ర్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లను, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పని సరిగాఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు, గ్రామీణ ఇతర ప్రాంతాల్లో2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతిపాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసి ఇస్తే జరిమానా ఉంటుంది. మీ అమ్మ, నాన్న ఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యజమాన్యానికి భారీఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతి లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరునెలల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రత పారిశుద్ధ్యం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతిగది ఉండాలి. మరుగుదొడ్లు, స్నానాల గదిలో టవలు, సబ్బులు ఉంచి, పరిశుభ్రత చర్యలు పాటించాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రంపొందాలి. ప్లేస్కూలు రోజుకు మూడునుంచి నాలుగు గంటల్లోపు మాత్రమే నిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆటవస్తువుతోనే బోధనఉండాలి. పిల్లల్లకు గాయాలైనట్లయితే ప్రథమ చికిత్స కిట్టు, చిన్నపిల్లలకు అవసరమైనటువంటి మందు అందుబాటులో ఉండాలి. వైద్య నిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. ప్రవేశపత్రము, హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకు ఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్లేస్కూల్‌కు తప్పనిసరిగా ప్లే స్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50% తల్లులు, 25%ఉపాధ్యాయులు, 25% తండ్రులుండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి. ప్రతినెల సమావేశం ఏర్పాటుచేసి వివరాలను నమోదుచేయాలి. పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని మాత్రమేఇవ్వాలి. ఇటువంటి నిబంధనలు చాలాస్కూళ్లు పాటించకుండానడుపుతూ ఉన్నాయి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలలపైన కఠినచర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దుచేసే విధంగాచర్యలు చేపట్టాలి. అప్పుడే ఫీజుల నియంత్రణ ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది. ●

గుంటూరు వార్త

# రానున్న తెదేపా-జనసేన కూటమి ప్రభంజనం : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: రాష్ట్రంలో రాబోతున్నది తెలుగుదేశం-జనసేన కూటమి ప్రభంజనమే అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావుఅన్నారు. తాజా సర్వేలుకూడా అదేమాట స్పష్టం చేస్తున్నాయని, జగన్ ఓటమిని ముందే ఖరారుచేస్తున్న మరో సంకేతం



ఇది అని ప్రత్తిపాటి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్న విషయమే ఇండియాటుడే సర్వేలో మరోసారి తేటతెల్లమయిందని అన్నారు. ఇటీవల మూడ్ఆఫ్‌ది నేషన్ పేరుతో ఇండియా టుడే నిర్వహించిన సర్వేలో తెలుగుదేశం, జనసేన కూటమికి 17 యంపి స్ధానాలు, వైకాపాకు 9 యంపి సీట్లు వస్తామని తేలడంతో ఇకపై జరగబోయేది ఏంటో చెప్పకనే చెప్పినట్లయిందని ప్రత్తిపాటి వివరించారు. ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చిన ధరల మంటలపైన ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు విధ్వంసం మరోవైపు అరాచకం తప్ప పాలనతెలియని జగన్ రాష్ట్రాన్ని అన్నివిధాల నాశనం చేశారని, అభివృద్ధిలో పాతాళానికి పడేసి ధరల మంటలో దేశంలో నెంబర్1 స్ధానంలో నిలిపారని ఎద్దేవా చేశారు. సంక్షేమం పేరిట బటన్ నొక్కుతున్న ఒక రూపాయి ఇచ్చి 10రూపాయిలు కొట్టేస్తూ అన్నివర్గాల ప్రజలను రోడ్లుపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 5సంవత్సరాల జగన్‌పాలన ఏలా ఉందో షాక్‌కొడుతున్న కరెంట్‌బిల్లులు, మంటపుట్టిస్తున్న పెట్రోలు,డీజిల్ ధరలు, వాతలు తేలేలా చేస్తున్న మున్సిపల్ పన్నులు, రిజిస్ట్రేషన్ చార్జిలే తార్కాణమని ప్రత్తిపాటి తెలిపారు. అందరి భవిష్యత్ బాగుండాలంటే రానున్న ఎన్నికలలో ప్రజలంతా టిడిపికి మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు.

# 'తేనె చుక్కలు' ఆవిష్కరణ


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : వర్సిటీలోని తెలుగు విభాగం బోర్డు ఆఫ్ స్టడిస్ చైర్మన్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు రచించిన తేనె చుక్కలు పుస్తకాన్ని ఏఎన్యూ విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్,మాజీ విసి ప్రొఫెసర్ వి.బాలమోహన్ దాసులు శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విసి రాజశేఖర్ మాటా ్లడుతూ సాహిత్య ప్రక్రియ దా ్వరా సమాజానికి మేలు చేసే విధానం ప్రారంభమైందన్నారు.కేవలం నాలుగు వాక్యాల్లో చక్కని సందేశం



ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.ఇలాంటి సాహిత్య వాక్యాలు భవిష్యత్ తరానికి ఆదర్శంగా ఉంటాయని పేర్కొన్నారు.ఆచార బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ సాహిత్య ప్రక్రియలో అద్భుతమైన సామాజిక అంశాలు మేళవింపు ఉంటుందని తద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్ళవచ్చన్నారు.పుస్తక రచయిత ఆచార్య ఎన్.వి.కృష్ణారావు సాహిత్య రచనలు ఎప్పటికప్పుడు నూతన పుస ్తకాలను ఆవిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం రచించిన తేనె చుక్కలు పుస్తకాన్ని ఆచార్య రాజశేఖర్‌కు శాస్త్రోక్తంగా అంకితం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి,పాలకమండలి సభ్యులు వెంకటేశ్వరరావు,ఆచార్య చెన్నారెడ్డి,ఆచార్య ఉదయ్‌కుమార్ తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి,అధ్యాపకులు డాక్టర్ పి.వాసు,డాక్టర్ యశ్వంత్ రెడ్డి,బలరామ్ నాయక్,పవన్,లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్వీసు ఉద్యోగులకు ఘనసన్మానం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : గూడ్స్ సర్వీస్ ట్యాక్స్,అప్పిలేట్ అథార్టి ఆఫీస్ లో పనిచేసే ఉద్యోగులు తమ సర్వీస్ 30,25సంవత్సరాలు నిండిన సందర్భంగా వారిని అప్పిలేట్ అడిషనల్ కమీషనర్ జె.వి.ఎం.శర్మ ఘనంగా సన్మానించారు.బి.దేవరాజు (జిఎస్టీ ఆఫీసర్) 30సంవత్సరాలు,సిహెచ్‌విఎల్ వసుంధరా (సీనియర్ అసిస్టెంట్) 25సంవత్సరాలు,కె.హజరా



పార్ట్‌టైం వర్కర్ 30 సంవత్సరాలు సర్వీసులను పూర్తి చేసుకున్నారు.వారి విధి నిర్వహణలో ఎంతో చిత్తశుద్ది చూపడమే కాకుండా ప్రభుత్వ సేవలను ఎంతో నిబద్ధతతో నిర్వహించినందుకు,ఇప్పటికీ నిర్వహిస్తున్నందుకు సాటి ఉద్యోగులు,ఉన్నతాధికారులు సైతం ఈ సందర్భంగా ఆయా ఉద్యోగులను పుష్పగుచ్ఛాలు,దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.తాము ఉగ్యోగంలో చేరిన దగ్గరనుండి ఎంతో ప్రతిభావంతులైన అధికారులు,నిజాయితీపరులైన తమ తోటి ఉద్యోగుల శ్రేయోభిలాషుల వలన సుదీర్ఘకాలం ప్రయాణించామని ఆయా ఉద్యోగులు పేర్కొన్నారు.అప్పిలేట్ అడిషనల్ కమీషనర్ చాలామంచి మనసు ్నతో ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషాభిమానాన్ని కనపరచడం ఉద్యోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన స్టాఫ్ కి,కార్యాలయ మేనేజర్‌కి ఆయా ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం



గుంటూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : గుంటూరు రైల్వే పోలీసు పరిధిలోని రెడ్డిపాలెం కేబిన్ దగ్గరలో గురువారం ఉదయం 11గంటల సమయంలో రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని పురుషుని మృతదేహం రైల్వే పోలీసులు గుర్తించారు.వివరాల్లోకి వెళితే మృతుని వయస్సు 45సంవత్సరాలు,ఒంటిపై గళ్ళ చొక్కా చాక్లెట్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని ఎవరైనా గుర్తించినట్లయితే .జి.ఆర్.పి. సిఐ గంగా వెంకటేశ్వర్లు సంప్రదించాలని కోరారు.

## మహిళాల ఆర్ధిక అభివృద్ధే జగన్ లక్ష్యం ..

వీర్లపాడు ఫిబ్రవరి 09 ప్రభాత వార్త : మహిళల ఆర్థిక అభివృద్దే జగనన్న లక్ష్యం అని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. వీర్లపాడు మండల పరిధిలోని జుజ్జూరు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ నందుల ఏర్పాటు చేసిన వైయస్ఆర్ ఆసరా చెక్కులను డ్వాక్రా మహిళలకు ఎమ్మెల్యే చేతులతో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. మాట్లాడుతూ వీరులపాడు మండలంలోని 1055 స్వయం సహాయక సంఘాల్లోని 4481 మంది మహిళలకు వైయస్ఆర్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో రూ. 35 కోట్ల లబ్ది జరిగిందని కేవలం నాలుగో విడతలోనే రూ.8.75 కోట్లు ఆసరా డబ్బు మహిళాల ఖాతాల్లో జమైందన్నారు. ఎక్కడ కులం, మతం, ప్రాంతం, వర్గం చివరకు ఏ పార్టీ అని చూడకుండా ఓటు వేయకపోయిన పర్వాలేదు అర్హత ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లబ్ది చేకూరుస్తుందన్నారు. అక్క చెల్లెమ్మలు బాగుంటేనే కుటుంబం, రాష్ట్రం బాగుంటుందని. మహిళ సాధికారతకు పెద్దపీట వేసిన జగనన్న ప్రభుత్వం చేయూత ఆసరా లాంటి పథకాలతో వారంతా ఆర్థికంగా తమ కాళ్లపై నిలబడేలా సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చెప్పి మాట తప్పి మహిళలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీసుకున్న అప్పులు బ్యాంకుకు చెల్లించకపోవడంతో మహిళలు తాళిబోట్లు అమ్ముకొని బ్యాంకులకు వడ్డీతో సహా చెల్లించాలని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు అన్ని ఫ్రీ అంటూ మళ్ళీ మోసం చేయడానికి వస్తున్నారని మహిళాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం వైఎస్ జగన్ చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం గావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యంపీపీ అధ్యక్షతన మండల సమావేశం

వీరులపాడు ఫిబ్రవరి 09 ప్రభాత వార్త : ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని ఎంపీపీ కోటేరు శ్రీ లక్ష్మి అన్నారు. వీరులపాడు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల కేంద్రం జుజ్జూరులో ఎంపీపీ కోటేరు శ్రీ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగానే ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నిజం చేసినటువంటి ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆమె అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ళ పట్టాలు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆమె సూచించారు.

# స్వర్ణ భారతి నగర్‌లో భాజపా 'పల్లెకు పోదాం'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : బిజేపి రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా బిజేపి జిల్లా అధికార ప్రతినిధి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యఓఉలు పాండురంగ విఠల్ గుంటూరు శివారు ప్రాంతంలోని స్వర్ణభారతి నగర్‌లో స్థానిక ప్రజలను కలసి కేంద్రం నుంచి రాష్ట్రానికి వస్తున్న పథకాల వివరాల కరపత్రాలను పంపిణీ చేశారు.కేంద్ర పథకాల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పథకాలకు ఏ విధంగా వాడుకొంటుందనే అంశాలను పాండు రంగ విఠల్ సా ్ధనికులకు కరపత్రాల ద్వారా అవగాహన పర్చారు.భారతదేశంలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద చెత్త సేకరణ కొరకు లాగుడు బండ్లకు కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.సర్వశిక్ష అభియాన్ కింద నాడు-నేడుకు నిధులు విడుదల చేసిందన్నారు.ఆయా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్నప్పటికీ తన సొంత స్టిక్కర్లు వేసుకుంటూ నిధులను దుర్వినియోగం చేస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తోందన్నారు.

# డిజిటల్ విధానాలే మానసిక రుగ్మతలకు కారణం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : వర్సిటీలోని సైకాలజీ విభాగం,స్పందన లేదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో 3రోజుల అంతర్జాతీయ సదసు ్స శుక్రవారం ప్రారంభమైంది.ప్రారంభ సదస్సుకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా అనేక మారు ్పలు జరుగుతున్నాయని దానిలో

**--ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న మానసిక రోగుల సంఖ్య**
**--ప్రత్యామ్నాయం లేకుంటే ప్రమాదంలో ప్రపంచం**
**--ఉపకులపతి ఆచార్య రాజశేఖర్**
**--ఏఎన్‌యూలో మూడురోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభం**

డిజిటల్ టెక్నాలజీ చాలా ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు.టెక్నాలజీని అవసరం మేర ఉపయోగించుకోవాలని తద్వారా అభివృద్ధి సాధించవచ్చన్నారు.అలా కాకుండా అవసరానికి మించి వినియోగిస్తే మానసిక రుగ్మతలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా నేడు మానసిక రుగ్మత వా ్యధులతో బాధపడే వారి




సంఖ్య ఎక్కువగానే నమోదవుతున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయన్నారు.సదస్సు డైరెక్టర్,విభాగాధిపతి డాక్టర్ భట్టు నాగరాజు ఆధ్యక్ష కోపన్యాసం చేస్తూ సైకాలజీ విభాగం ద్వారా జరగనున్న కార్యక్రమాలను ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల వివరాలను వివరించారు.సదస్సు కన్వీనర్ డాక్టర్ టి.డి.విమల డిజిటల్ టెక్నాలజీ అనేది మనిషి జీవితంలో ఒక భాగమైందని దాని ప్రభావం ఏ విధంగా ఉంటుందో వివరించారు.స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈదా శామ్యూల్‌రెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీని మంచి ఆలోచనలకు మళ్ళించే దిశగా మార్చుకోవాలని సూచించారు.కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అయోధ్య ఆర్.కె.మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ నేటి రోజుల్లో వ్యసనంగా మారిందని అది డ్రగ్స్ కంటే వేగంగా మనిషి మెదడును ఇబ్బందులకు గురిచేస్తుందని వివరించారు.దాన్ని కంట్రోల్ చేయకపోతే మానవ మనుగడకు పెద్ద ప్రమాదం సంభవిస్తుందన్నారు.సైకాలజిస్టులు సమాజాభివృద్ధిని కాంక్షించేవారు ఇలాంటి సదస్సుల ద్వారా డిజిటల్ టెక్నాలజీ వినియోగాన్ని తగ్గించే అంశాలను పరిశీలించాలని సూచించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫసర్ బి.కరుణ,సైన్ ్స కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు,సైకాలజీ విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్,అంతర్జాతీయ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎం.వసంతరావు, సౌతాఫ్రికా, ఉగండా, అమెరికా, బంగ్లాదేశ్,పాలస్తీనా,నేపాల్,ఆఫ్రికా,ఆఫ్గానిస్థాన్ దేశాల నుంచి




## 'సామాజిక,ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తున్న ఆర్థిక అసమానతలు'

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : ఆదాయాల్లో ఉంటున్న తీవ్ర వ్యతా ్యసాలు భారతదేశ సామాజిక,ఆర్థికాభివృద్ధిని దారుణంగా దెబ్బతీస్తున్నాయని అవగాహన సంస్థ నిర్వహించిన చరా ్చ




కార్యక్రమంలో పాల్గొన వక్తలు అభిప్రాయ పడ్డారు.చర్చలో ప్రముఖ విశ్లేషకులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ మనదేశంలో సంపన్నులు 7శాతం మాత్రమే ఉంటే మిగిలిన 93శాతం మధ్యతరగతి,పేదవారన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి మాట్లాడుతూ 2011తర్వాత పేదరికంపై ఖచ్చితమైన గణాంకాలు అందుబాటులో లేవని అసమగ్ర సమాచారం ఆధారంగానే నీతి ఆయోగ్ లాంటి సంస్థలు నివేదికలు రూపొందిస్తున్నాయన్నారు.చర్చలో విద్యావేత్త రవిబాబు,ఆర్.వెంకటరత్నం లు ప్రసంగించారు.

## 'క్షేత్రస్థాయి వాస్తవాలకు విరుద్ధంగా రాష్ట్రబడ్జెట్'

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చూపాల్సిన రాష్ట్ర బడ్జెట్ కేవలం అధికార పార్టీ ఎన్నికల కరపత్రంగా క్షేత్రస్థాయి వాస్తవాలకు విరుద్ధంగా పాత సీసాలో పోసిన పాతసారా లానే ఉందని అవగాహన సంస ్థ సభ్యుల చర్చలో సీనియర్ సభ్యులు విమర్శించారు.విశ్లేషణ కార్యక్రమంలో న్యాయవాది హరి మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గన కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ తరహాలోనే అచ్చుగుద్దినట్లు ఒక ఎన్నికల కరపత్రం తరహాలోనే ప్రవేశ పెట్టబడిందన్నారు.చర్చలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,సిహెచ్ ప్రసాద్,వెంకటేశ్వర్లు,వెంకట్రావు లు ప్రసంగించారు.

# మేరీ మాత ఉత్సవాల కోసం పటిష్ట బందోబస్తు : సిపి

విజయవాడ క్రైం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త: నేటి నుండి ఈ నెల 11 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న గుణదల మేరీ మాత ఉత్సవాల సందర్భంగా 1500 మంది పోలీస్ అధికారులు,సిబ్బందితో పటిష్టబందోబస్థును ఏర్పాటు చేసినట్లు సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఉత్సవాలను పురస్కరించుకొని బందోబస్థు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ముఖ్య ప్రదేశాలలో సిసి కెమేరాలను ఏర్పాటు చేయడంతో పాటు మూవింగ్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తుల రద్దీ ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఆయన గుణదల మేరీ మాత టెంపుల్‌కు వచ్చే అన్ని రహదారులతో పర్యటించి,పార్కింగ్,ట్రాఫిక్‌కు ఎక్కడా అంతరాయం లేకుండా ఏర్పాటు చేసే బందోబస్తు విషయమై తగు సూచనలందించారు. కార్యక్రమంలో డిసిపి కృష్ణకాంత్ పాటిల్,రూరల్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ కె.శ్రీనివాసరావు,



సెంట్రల్ ఎసిపి భాస్కరరావు,మాచవరం సిఐ గుణారామ్,ట్రాఫిక్ అధికారులు,సిబ్బంది,మేరీ మాత టెంపుల్ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## వై జంక్షన్ హైవేన్ పరిశీలించిన డాక్టర్ ఏసీపీ రవి కిరణ్



నందిగామ ఫిబ్రవరి 09 ప్రభాత వార్త : విజయవాడ టూ హైదరాబాద్ నేషనల్ హైవేతో పాటు ట్రాఫిక్ను ఏసీపీ డాక్టర్ రవి కిరణ్ తమ పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ వై జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రధాన కూడలి వద్ద భారీకేట్లను సీసీ కెమెరాలు లైటింగ్‌లను వెంటనే ఏర్పాటు చేయాలనీ ఏసీపీ సీఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ హనీష్ ఎస్సైలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హాస్యభరిత నాటిక ప్రదర్శన

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : వర్సిటీలోని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం థియేటర్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న రంగస్థలం నాటిక పోటీల్లో చివరిరోజు శుక్రవారం ప్రదర్శించిన "యాడనున్నాడో ఎక్కడున్నాడో" అనే హాస్యభరిత సందేశాత్మక నాటిక అందర్ని నవ్వించింది.స్వార్ధప్రయోజనాల కోసం సొంత మేనకోడలు ఆస్తిపై కన్నేసిన మేనమామ వివాహ వయస్సు దాటిన మేనకోడలికి పెళి ్ళ చేయకుండా ఆస్తిని అనుభవించే



విధానాన్ని కళ్ళకు కట్టినట్లు చూపారు.చిలకలూరిపేటకు చెందిన అమెచ్యూర్ సంస్థ ఆ నాటికను ప్రదర్శించింది.ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ రాజశేఖర్ నాటిక ప్రదర్శన చేసినవారిని అభినందించారు.విశ్వవిద్యాలయంలో మానసిక,శారీరక దృఢత్వాన్ని నింపే క్రమంలో ఇటువంటి సందేశాత్మక,ఆలోచింపచేసే హాస్యభరితమైన నాటికలను కూడా ప్రదర్శించి విద్యారు ్ధలకు



అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం నాటిక ప్రదర ్శన చేసిన వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,థియేటర్స్ విభాగం డీన్ డాక్టర్ జి.అనిత, హానరరీ ప్రొఫెసర్ డాక్టర్ భూషణ్,దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్.బి.నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ మినిస్ట్రీస్ మహోత్సవ వేడుకలు ప్రారంభం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త : దేశం,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రతి వ్యక్తి క్రీస్తుమార్గంలో నడవాలని 23ఏళ్ళుగా ఆదరణ మినిస్ట్రీస్ సువార్త మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రిబ్కా తెలిపారు.స్థానిక నల్లపాడురోడ్డులోని మెట్టు మల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆదరణ మిని స్ట్రీస్ 23వ సువార్త మహోత్సవాలు ఘనంగా ప్రారంభించారు.ముందుగా రంగురంగులు బెలూన్లు ఎగురవేసి,కేక్ కత్తిరించి మహోత్సవాలను వ్యవస్థాపకులు రిబ్కా,దైవజనుడు బి.జోసఫ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రిబ్కా మాట్లాడుతూ



సమాజహితం కోసం,ప్రజలు రక్షణకు 23ఏళ ్ళగా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలకు అనేక జిల్లాల నుంచి భక్తులుహాజరవు తారన్నారు.క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కారొ ్పరేషన్ డైరెక్టర్ సిహెచ్ మనోరంజనీ మాట్లాడుతూ 23ఏళ్ళ క్రితం ప్రారంభించి ఆదరణ మినిస్ట్రీస సంస్థ ద్వారా అనేక మంది రక్షణ పొందడం ఆనందంగా ఉందన్నారు.వ్యవసా ్థపకురాలు రిబ్కా దేశంలోని ప్రజల క్షేమం కోసం నిరంతరం ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో పాస్టర్ మల్లెల రాజు,ఆదరణ మినిస్ట్రీస్ సభ్యులు మేరి,పుష్ప,సంఘ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



## తెదేపా నేత రామారావుకు పరామర్శ

నాదెండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: మండలంలోని అప్పాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గొట్టిపాటి రామారావు ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అప్పాపురం రామారావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో ప్రత్తిపాటితోపాటు రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా, యడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. అన్నక్యాంటిన్ ద్వారా



పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. శుక్రవారం కళ్యాణీ సెంటర్‌లో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ ద్వారా 648మంది పేదలకు, కార్మికులకు భోజన సదుపాయం కల్పించారు. అన్నక్యాంటిన్ వద్ద టిడిపి నాయకులు షేక్ ఖరీం, తూబాటి సుభాని, షేక్ ఉమద్, షేక్ ఖాజా, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు తమ సేవలు అందించారు.

## తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించిన జెసి

చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా జాయింట్‌కలెక్టర్ ఎ శ్యాంప్రసాద్ అసెన్‌మెంట్ భూములు రీ వెరిఫికేషన్, పట్టాదారు పాస్‌పుస్తకాల



వివరాలు, ఎసైన్‌మెంట్‌లో మిస్ అయిన సర్వేనెంబర్ రికార్డులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని 17వ వార్డు సచివాలయంలో కూడా రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, తహసిల్దార్ జ్వాలా నరసింహం, డిటి రవికుమార్, కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా 'మోడరన్' వార్షికోత్సవం

చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: పట్టణంలోని వాసవీ గ్రాండ్స్ నందు మోడరన్ జూనియర్ కళాశాల 30వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎన్‌యూ దూరవిద్యాకేంద్రం డైరక్టర్ చంద్రశేఖర్, కళాశాల పూర్వవిద్యార్థి, ప్రస్తుత







తహసిల్దార్ గా పనిచేస్తున్న హసన్‌వలి, మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్‌లు పాల్గొని ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేశారు. దూరవిద్యా కేంద్రం డైరక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చక్కటి విద్యను అభ్యసించాలని కోరారు. మంచి ఫలితాలు సాధించి తాము చదువుకున్న విద్యాసంస్థకు మంచిపేరు తేవాలని ఆయన అభిలషించారు. ఈ కాలేజీలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని సంస్థ చైర్మన్ చేబ్రోలు మహేష్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ సుభాని, మోడరన్ షాపింగ్‌మాల్ డైరక్టర్ చేబ్రోలు సుజాత, విద్యాసంస్థల ఫైనాన్స్ మేనేజర్ చేబ్రోలు శ్రీరాములు, కళాశాల ప్రిన్సిపల్ గుమ్మడి రాజు, గోవిందు మహవిష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో కళాశాల విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## కపోతేశ్వరస్వామి దేవాలయం వద్ద మహా చండీయాగం

చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలు సుభీక్షంగా ఉండాలని, రానున్న ఎన్నికలలో జనసేన, టిడిపి కూటమి ఘనవిజయం సాధించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్



పెంటేల బాలాజీ ఆకాంక్షించారు. నకరికల్లు మండలంలో ఉన్న చేజర్ల కపోతేశ్వరస్వామి దేవాలయంలో జనసేన పార్టీ సత్తెనపల్లి ఇన్‌చార్జి బొర్రా అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రాజశ్యామల మహచండి యాగంలో శుక్రవారం బాలాజీ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రజలనుంచి జనసేన, టిడిపి కూటమికి అపూర్వ ఆదరణ లభిస్తుందని, అన్నిరంగాలలో వైఫల్యం చెందిన వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. సుపరిపాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, అటువంటి పాలన జనసేన, టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నిశ్శంకర శ్రీనివాస్, విరిశెట్టి సుబ్బారావు, గురజాల నియోజకర్గ సమన్వయకర్త కటకం అంకారావు, ఖాసీం, నాదెండ్ల మండల అధ్యక్షుడు కొసనా పిచ్చయ్య, గోపి,
కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షతగాత్రునికి ఆర్థికసాయం అందజేత

చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: పట్టణంలోని 14వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త షేక్ షబ్బీర్ ఇటీవల ప్రమాద వశాత్తు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి



పుల్లారావు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా షబ్బీర్‌కు రూ10వేలు ఆర్థిక సహాయాన్ని వార్డు టిడిపి ప్రెసిడెంట్ కరిముల్లా, పార్టీ నాయకులు ముల్లా కరిముల్లా, సయ్యద్ రఫీ, షేక్ సాయిబాబు, భారీసైదా, షేక్ ముస్తాఫ, మౌలాలి, నజీర్, మస్తాన్‌వలి, పోతవరం సుభాని, షేక్ సర్దార్, షేక్ బాజీ, షేక్ అబ్దుల్ రహీం, షేక్ బషీరున్, షేక్ కరిమూన్, అత్తర్ మీరాసా, కువైట్ సుభాని, మహ్మద్‌లు అందించారు.

## వైకాపా కార్యకర్త మృతికి నేతల నివాళి

నాదెండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలోని 5వ వార్డుకు చెందిన వైసిపి కార్యకర్త జి రాధమ్మ శుక్రవారం అనారోగ్యం కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి



నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆదేశాలమేరకు వైసిపి నాయకులు మల్లెల కోటేశ్వరరావు వారి నివాసానికి వెళ్లి రాధమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ ఆదంవలి, వైసిపి నాయకులు గాలి బుచ్చయ్య, ఎ భద్రయ్య, యం రమణ, షేక్ మస్తాన్‌వలి, బొంతా రమణయ్య, పాపారావులు పాల్గొని నివాళులు అర్పించారు.

## జాతీయ చౌక్‌బాల్ పోటీలకు కావూరు విద్యార్థులు ఎంపిక





చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: మండలంలోని కీర్తి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఇటీవల పట్టణంలోని మోడరన్ గ్రీన్‌వ్యాలీ పాఠశాలలో జరిగిన చౌక్‌బాల్ పోటీల ఎంపికలో ఉత్తమ ప్రతిభను కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హైస్కూల్ ప్రిన్సిపల్ రాజా శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు బాలుర టీంలో, నలుగురు విద్యార్థినీలు బాలికల టీంలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎర్పాటుచేసిన సమావేశంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల డైరక్టర్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం 3 గంటలవరకు పట్టణంలోని టౌన్1, టౌన్2 పరిధిలోని ఎన్ఆర్‌టి సెంటర్, పండరీపురం, మండలంలోని బొప్పూడి, తాతపూడి, రామచంద్రాపురం, మురికిపూడి, పసుమర్రు పరిధిలోని గొట్టిపాడు, మిట్టపాలెం, నాగబైరువారిపాలెం, గోరంట్లవారిపాలెం, ఈవూరివారిపాలెం, మానుకొండవారిపాలెం, దండమూడి, మద్దిరాల, తాతపూడి, గోపాలంవారిపాలెం, కట్టుబడివారిపాలెం, పోతవరం, రాజాపేట, సాతులూరు సబ్‌స్టేషన్ పరిధిలోని సాతులూరు, చందవరం, దొండపాడు, పొనుగుపాడు, గొరిజవోలు, డైరీ ఇండస్ట్రీస్, బ్రిక్ ఇండస్ట్రీస్, పెయింట్ గోడౌన్లు, జ్వాలా ఇండస్ట్రీస్, గణపవరం, చవిటిపాలెం, వేలూరురోడ్, రాజీవ్‌గాంధి కాలనీ, ఎస్ఎస్ ఇండస్ట్రీస్, మేఘన ఆయిల్‌మిల్, సంజీవరెడ్డి గోడౌన్, విజయసారధి డీలెంట్ ఇండస్ట్రీస్ పరిధిలలోని గృహ, వాణిజ్య, చిన్న, భారీ పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఎమ్మెల్యే గోపిరెడ్డిని కలిసిన ఏపిఐఐసి డైరెక్టర్ సదాశివారెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : ఏపిఐఐసి డైరెక్టర్‌గా నియమితులైన కాకుమాను సదాశివారెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా ఆయన సత్కరించారు.



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సదాశివారెడ్డికి ఇటువంటి గుర్తింపు లభించడం సంతోషమన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోఆపరేటివ్ లిమిటెడ్ డైరెక్టర్‌గా మంచి సేవలు అందించాలని సూచించారు. అదే విధంగా నరసరావుపేట నియోజకవర్గానికి మరింత మేలు జరిగే విధంగా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ సదాశివారెడ్డి కొనసాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. డైరెక్టర్ కాకుమాను సదాశివారెడ్డి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించేందుకు సహకారం అందజేసిన పార్టీ నాయకులు, ఎమ్మెల్యే గోపిరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరం 11వ వార్షికోత్సవం

నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో వేంచేసియున్న సద్గురు సాయిబాబా మందిరం 11వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తదితర ప్రముఖులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. లింగంగుంట్ల గ్రామంలో సాంప్రదాయంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు నిర్వహించిన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి కమిటీ సభ్యులు అందజేశారు.

## ఇస్సపాలెంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా కాలిపోయిన ఇంటికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ వడ్డెర కాలనీలో నివసించే గుంజి రాంబాబు పార్టీలో చురుకైన కార్యకర్త అని తెలిపారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆయన ఇల్లు, కిరాణా షాపు కాలిపోవడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో రూ.2 లక్షల విలువైన వస్తువులు కాలిపోయినట్లు తెలిపారు. ఈ కారణంగా రూ.10 వేలను బాధితునికి అందజేసినట్లు తెలిపారు. జరిగిన నష్టంపై ప్రభుత్వ అధికారులకు నివేదిక వ్రాసి ప్రభుత్వపరంగానూ ఆదుకునే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. బాధితుడు రాంబాబుకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## విద్యుత్‌శాఖ విజిలెన్స్ తనిఖీలు



నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.సూర్యప్రకాష్, ఎస్.శ్రీనివాసరావులతో పాటు డిఈఈ కె.రవికుమార్, ఎం.రవి కుమార్, వై.ఏడుకొండలు, ఏఈలు కోటేశ్వరరావు, షేక్.రఫీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2230 సర్వీసులను తనిఖీ చేశామన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 163 మందికి రూ.7.93 లక్షల అపరాధ రుసుం విధించామన్నారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టాలకు లోబడి ఉంటాయన్నారు. సీలు లేకపోయినా, తుప్పుబట్టి ఊడిపోయినా అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. అపరాధ రుసుం చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు.

## జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నేరసమీక్షా సమావేశం

నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ అధికారులతో శుక్రవారం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే



వారితో మర్యాదపూర్వకంగా సున్నితమైన భాషతో మాట్లాడాలన్నారు. సమస్యలను ఓపికగా వినాలన్నారు. పోలీస్‌శాఖపై నమ్మకం, తమకు న్యాయం జరుగుతుందనే భావన బాధితుల్లో తీసుకురావాలన్నారు. మహిళలు పోలీసులకు సంబంధించిన కేసులలో మహిళా పోలీస్ అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షా సమావేశంలో స్పందన పిటీషన్లు, ఫోక్సో కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, మిస్సింగ్, 174 సిఆర్‌పిసి కేసులు, గంజాయి, నాటుసారా కేసుల గురించి సమీక్ష చేశారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు అదనపు ఎస్పీలు రాఘవేంద్ర, రామచంద్రరాజు, డిఎస్పీలు కె.వి.మహేష్, బి.ఆదినారాయణ, గురునాధ్‌బాబు, పల్లపు రాజు, రవిచంద్ర, చిన్నికృష్ణ, ఎస్.ఐ.లు, సి.ఐ.లు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పివికి నివాళి

నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : మాజీ ప్రధాని పి.వి.నరసింహారావుకు బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు నివాళులర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు



కె.వి.పురుషోత్తం, శ్రీగిరిరాజు నాగేశ్వర రావు, పిల్లుట్ల రమణమూర్తి, ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి.వి.నరసింహారావు దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. బహుభాష కోవిదుడైన ఆయన భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిపేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయనకు భారతరత్న అవార్డును ప్రభుత్వం ప్రకటించి సరైన గౌరవాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.

## చింతలపాలెంలో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ'



నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : మండలంలోనిఇ చింతలపాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడారు. ఇంటింటికి వెళ్ళి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. తనను ఆదరించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడి అన్నారు. బడ్జెట్ మొత్తం పన్నుల బాదుడు కనిపిస్తుందన్నారు. పేరుకే బిసి ప్లాన్ అని ఆ నిధులన్నీ దారి మల్లుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఎంతవరికైనా పోరాటం చేస్తామన్నారు. ఏపి అప్పులు లక్షల కోట్లకు చేరాయన్నారు. చంద్రబాబునాయుడును గెలిపించుకొని రాష్ట్రానికి మంచి చేసే కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పర్యాటకులకు కనువిందు చేసేలా ఏర్పాట్లు : కలెక్టర్ శివశంకర్

యడ్లపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : చరిత్ర కలిగిన కొండవీడు కోటలో కొండవీడు ఫెస్ట్ 2024 నిర్వహించటంలో ప్రధాన ఉద్దేశం కోటను మరింత పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగానే ఫేస్ట్ పేరిట కార్యక్రమాలను ఏర్పాటుచేసి మరింత మంది పర్యాటకులను కొండవీడు కోట అందాలు తిలకించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. మండల పరిధిలోని కొండవీడు కోట ఫేస్ట్ 2024 కార్యక్రమాన్ని శనివారం, ఆదివారం



రెండు రోజులపాటు నిర్వహించనున్న సంద్భంగా అయన శుక్రవారం సాయంత్రం కోటను సందర్శించి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు అందజేసారు. తొలుత అయన హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించి అందులో పర్యటించి కొండవీడు అందాలను వీక్షించారు. తదుపరి



అయన మాట్లాడుతూ పర్యాటకులకు ప్రధాన అకర్షణగా హెలికాప్టర్ రైడ్ ఉండనున్నదని, కొండవీడు అందాలను తిలకించేందుకు వీలుకలుగుతుందని, దీనిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అంతేకాకుండా కొండపైన వినోద, విందులు, సాంస్కృతిక కార్యక్రమాలు, సరదా అటలు, సాహస క్రీడలు, వివిధ రకాల పోటీలను నిర్వహించుతున్నామని, కొండవీడు కోటకు వచ్చే ప్రతి పర్యాటకులు ప్రశాంత వాతావరణంలో హాయిగా గడిపేందుకు వీలుంటుందన్నారు. అయనతోపాటు ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డిఎఫ్ఓ రామచ ంద్రరావు, అర్అ ండ్‌బి ఎసీ రాజా నాయక్, కొండవీడు అభివృద్ధి కమిటీ కన్వీనర్ కె శివారెడ్డి, ఇతర మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పివీకి భారతరత్న పట్ల హర్షం

నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : మాజీ ప్రధాని పి.వి.నరసింహారావుకు భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం పట్ల టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు భారతరత్న రావడం పట్ల తెలుగు ప్రజలు గర్వపడుతున్నారన్నారు. ప్రజా సంక్షేమం, భారతదేశ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా నాయకులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పేర్కొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో సెయింట్‌ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : ఆడుదాం ఆంధ్రా రాష్ట్రస్థాయి పోటీలలో సెయింట్‌ఆన్స్ విద్యార్థులు మంచి ప్రతిభను చూపారు. పాఠశాల హెచ్ఎం సిస్టర్ ఆమోస్ విక్టోరియా, పిఈటి భారతీ వివరాలను తెలిపారు. జనవరి 24,25 తేదీలలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన పోటీలలో తమ విద్యార్థులు మంచి ప్రతిభ చూపారన్నారు. తమ విద్యార్థులు రెండవ స్థానంలో నిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విజేతలకు ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బహుమతులను సైతం అందించారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా సైదమ్మబాయి



దుర్గి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పి.సైదమ్మభాయి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అమ ్మవారి దేవస్థానం అప్‌గ్రేడ్‌లో భాగంగా ఎసిగా పదోన్నతి పొందిన కారంపూడి గ్రూప్స్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సైదమ్మభాయి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన శ్రీగిరిరాజు నరసింహబాబు వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. బాధ్యతలుచేపట్టేందుకు వచ్చిన సైదమ్మభాయిని ఆలయ సిబ్బంది పలికారు. అమ ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## 'పాత పెన్షన్ విధానం అమలు చేసినవారికే మా ఓటు'


దుర్గి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసినవారికే తమ ఓటు వేస్తామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు అన్నారు.



శుక్రవారం దుర్గి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ నాయకులతో కలసి ఓటు ఫర్ ఓపియస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ దుర్గి మండల అధ్యక్షులు కె.దుర్గాప్రసాద్, కోశాధికారిగా యం.రంగయ ్య, ఉపాధ్యక్షులు ఆర్.అమరలింగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు యం.రాధాకృష్ణమూర్తి, కాంప్లెక్స్ అధ్యక్షులు వై.సుబ్బారావు, మండల కార్యదర్శి కె.మార్తమ్మ, ఐఈడి కమల, పలువురు యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## 'నులిపురుగుల నివారణతో ఆరోగ్యం'

విజయపురిసౌత్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నులిపురుగుల నివవారణతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని మెడికల్ ఆఫీసర్ ముక్తియార్ జానీ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని విజయపురిసౌత్‌లోని పీటీజీ, డా॥ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, క్యాంప్-1, 2 పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణకు సంబంధించిన ఆల్‌బెండాజోల్ మాత్రలు వేశారు. అనంతరం ఆమె విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి సంవత్సరంలో రెండుసార్లు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని, కలుషిత ఆహారం, ఈగలు, దుమ్ముధూళి



చేరిన ఆహార పదార్థాలు తినడం వల్ల చిన్న పిల్లల కడుపులో నులిపురుగులు రక్తాన్ని పీల్చేస్తాయని, పురుగుల పునరుత్పత్తి ఎదుగుదల మొత్తం కడుపులోనే జరగడంతో మనం తీసుకునే ఆహారం పురుగులు లాగేసుకుంటాయని, ఫలితంగా పదేళ్ల వయసులో ఉన్నవారిలో ఎక్కువగా రక్తహీనత, పౌష్టికాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపులో నొప్పి, వాంతులు, అతిసార లక్షణాలు కనిపిస్తాయన్నారు. కాబట్టి ఈ మాత్రలు 1-19 సంవత్సరాల వయసున్న వారు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. ఆరోగ్యసూత్రాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, హెల్త్ సూపర్‌వైజరు పద్మావతి, ఏఎన్ఎం ఎస్తేరురాణి, ఆశవర్కర్ ఫాతిమా రాణి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మానందపురంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విజయపురిసౌత్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: స్థానిక ఏపీఆర్‌డీసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏడురోజులపాటు ప్రత్యేక శిబిరాన్ని మాచర్ల మండల పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏర్పాటు చేశారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ రవిశంకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వైఎన్ఎస్ చౌదరి ఆదేశాల ప్రకారం మొదటి రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గ్రామంలో ప్రారంభించారు. ఈ శిబిరంలో 44 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటిరోజు శిబిరంలో వలంటీర్లు గ్రామంలో అవగాహనా ర్యాలీ చేపట్టారు. అనంతరం వలంటీర్లకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వలంటీర్లు, గ్రామస్థులతో కలిసి ఆటలపోటీలు నిర్వహించారు. ప్రారంభ సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, శాంతారావు, భీమ్లా, గ్రామప్రజలు పాల్గొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా॥ ఎస్‌కేఎండీ బాషా ఈ సేవా శిబిరానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## భావదేవుని ఆలయ అసిస్టెంట్ కమిషనర్‌గా పానకాలరావు

పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త: పట్టణంలో ప్రసిద్ధిగాంచిన సాక్షి శ్రీభావనారాయణస్వామి, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామివార్ల దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్‌గా మండేపూడి పానకాలరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన ఆర్.రవణమ్మ పదోన్నతిపై శ్రీశైలం దేవస్థానం డిప్యూటీ కమీషనర్‌గా బదిలీ అయ్యారు. పానకాలరావు దేవదాయశాఖ బాపట్ల జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈయన గతంలో మంగళగిరి



శ్రీ లక్ష్మీనృసింహస్వామి, పానకాలస్వామి దేవస్థానం, అమరావతిలోని అమరలింగేశ్వర స్వామి దేవాలయం, పెదకాకాని మల్లికార్జున స్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో ఉత్తమ సేవలు అందించడంతోపాటు దేవాలయాల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారు. ఈ సందర్భంగా పానకాలరావు మాట్లాడుతూ శ్రీ భావనారాయణస్వామి దేవాలయంపై పూర్తి అవగాహన పెంచుకొని దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ దేవాలయానికి భక్తులు వచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలు, ఆదాయాన్ని పెంచేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే విషయాలపై ధర్మకర్తల మండలి, ఎమ్మెల్యే సలహాలు, సూచనలతో ముందుకు వెళతామని చెప్పారు. భక్తులకు పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పించడం, దేవాలయంలో ప్రశాంతమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపడతానన్నారు. దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## 'సైకిళ్ళ పంపిణీపై శ్రద్ధ పెట్టని ఎమ్మెల్యే కిలారి'

పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త: పేద విద్యార్థులకు అందించాల్సిన సైకిళ్ళ పంపిణీపై ఎమ్మెల్యే కిలారి శ్రద్ధ పెట్టకపోవడం విచారకరమని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి అన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఎన్నికల కోడ్ నెపంతో ఎన్నికల అధికారికి వైకాపా నాయకులు



ఫిర్యాదు చేయడంతో సైకిళ్ళ పంపిణీ ఆగిపోయిందన్నారు. వైకాపా నాయకుల పుణ్యమా అని రూ.25లక్షలు విలువ చేసే సైకిళ్ళు తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోయాయన్నారు. అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కూడా సైకిళ్ళపంపిణీని పట్టించుకోకపోవడంతో ప్రజా ధనం వృధా అయిందన్నారు. నాడు ఎమ్మెల్యేగా ఉన్న ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లు విద్యార్థినులకు 300సైకిళ్ళు ఇతర 12పాఠశాలలకు మరో 400సైకిళ్ళు మంజూరు చేయించడం జరిగిందన్నారు. సైకిళ్ళ పంపిణీ జరిగితే ధూళిపాళ్ళకు ఎక్కడ పేరు వస్తుందోనన్న భయంతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసి ఆపించారన్నారు. దీంతో ప్రజా ధనం వృధా అయిందన్నారు. ఈ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరిచిన ఎమ్మెల్యే కిలారికి ఓటు అడిగే హక్కులేదని లక్ష్మీనారాయణచౌదరి హెచ్చరించారు.

## 'జయహో బీసి' సభను జయప్రదం చేయాలి: బొర్రు రామారావు

పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త: బీసిలకు సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని, బీసీలంతా అన్ని రంగాల్లో బలోపేతం కావాలంటనే టిడిపిని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి జిల్లా రైతు సంఘం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5గంటలకు పెదకాకాని సెంటర్‌లో నిర్వహించే



జయహో బిసి సభకు పెద్ద ఎత్తున బీసీలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి హయాంలో బీసీలంతా నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. వైకాపా ప్రభుత్వం బీసిలపై దాడులు నిర్వహిస్తూ, బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొంటుందన్నారు. ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి టిడిపిని గద్దెనెక్కించే విధంగా ఆలోచన చేయాలన్నారు. సమావేశంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, అడపా శ్రీనివాసరావు తదితరులున్నారు.

## 'రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలి'

పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆర్టీసి డిపో మేనేజర్ టి.అజితకుమారి సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా



విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అజితకుమారి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమన్నారు. వాహనాలు నడిపేవారు అందుకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి, డిపో గ్యారేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కారంపూడి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కారంపూడి 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తు మరమ్మతుల కోసం కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేయనున్నారు. రాత్రి 12 గంటలకు త్రిఫేస్ వచ్చే ఫీడర్లకు యథావిధిగా కరెంటు ఇవ్వనున్నారు. ఉదయం 9 గంటలకు ఇచ్చే ఫీడర్లకు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్నం మరమ్మతుల అనంతరం త్రిఫేస్ కరెంటు ఇవ్వనున్నారు. కావున వినియోగదారులు విద్యుత్‌శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

### సిమెంటు ఫ్యాక్టరీ దౌర్జన్యం: మూతపడ్డ ఆంజనేయస్వామి ఆలయం

## ఫ్యాక్టరీ ఎదుట ఇనుపరాజుపల్లి గ్రామస్థుల ధర్నా

కారంపూడి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: శ్రీసిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కారంపూడి మండలం ఇనుపరాజుపల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం మూతపడిందని



గ్రామస్థులు ఫ్యాక్టరీ గేటు ముందు బైఠాయించారు. ఫ్యాక్టరీ దగ్గరలోని స్వామివారి దేవస్థానానికి సంబంధించిన సుమారు ఆరు ఎకరాల భూమి ఉందని, దానిని ఫ్యాక్టరీ యాజమాన్యం కౌలుకు తీసుకోకుండా, కొనుగోలు చేయకుండా నిర్వీర్యం చేసిందని గ్రామస్థులు ఆరోపించారు. గతంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆ భూమికి వేలంపాట నిర్వహించి వచ్చే సొమ్ముతో స్వామివారి ధూపదీప నైవేద్యాలు పెట్టేవారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ చుట్టుపక్కల దుమ్ముధూళి ఉండటం, అడ్డదిడ్డంగా దారులు ఏర్పాటు చేయడంతో ఆ భూమిని ఎవరూ కౌలుకు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని, దీంతో స్వామివారి ధూపదీప నైవేద్యాలకు డబ్బులు లేక పూజారికి సైతం జీతాలు ఇవ్వకపోవడంతో గుడి మూసివేయడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇప్పటికైనా ఫ్యాక్టరీ యాజమాన్యం కలుగజేసుకొని గుడికి అయ్యే ఖర్చును భరించి, స్వామివారి దేవస్థానాన్ని తెరిపించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## ఆల్‌బెండాజోల్ మాత్రల పంపిణీ

కారంపూడి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు, ప్రైవేటు స్కూల్ పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. 21 ప్రభుత్వ పాఠశాలలు, 2 ప్రైవేటు పాఠశాలలు, 26 అంగన్‌వాడీ సెంటర్లలోని సుమారు 3500 మందికి ఆల్‌బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 1-19 సంవత్సరాల పిల్లలకు మాత్రలు



అందజేశారు. డా॥ లక్ష్మణ్ రెడ్డి పెదకొదమగుండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, డా॥ ఎం.విజయ నాయక్, రసూల్, విజయలక్ష్మి, సరళ, శ్రీనివాసరావు, శాంతకుమారి, రాణి, వెంకటరత్నం, సునీత, షాహీ నా, విజయలక్ష్మి, సాగర్, రత్నకుమారి, రాము, మాధవి, సుబ్బారెడ్డి, రాంమోహన్, కీర్తన, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'వైఎస్ఆర్ చేయూత' పై అవగాహన సదస్సు

కర్లపాలెం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:కర్లపాలెం మండలంలోని మండల పరిషత్ సమావేశము హాల్ నందు ఎంపిడివో కొక్కిలిగడ్డ నేతాజీ అధ్యక్షతన వైఎస్ ఆర్ చేయూత నాల్గవ విడత ప్రీ లాంచింగ్ కార్యక్రమం పై విఓఎలకు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లకు సమన్వయ అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ ముఖ్యమంత్రి



మహిళా పక్షపాతి యని వైయస్ఆర్ చేయూత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ,ఎస్టీ ,బీసి మైనారిటి సామాజిక వర్గాలలో 45 నుంచి 60ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న అక్క చెల్లెమ్మలకు ఆర్థికంగా ఆండగా నిలబడేందుకు వైయస్ఆర్ చేయూత ప్రారబించింది ,నవరత్నాలలో ఒకటి ఐయిన వైఎస్ ఆర్ చేయూత పథకాన్ని 2020ఆగస్టు18 నుంచి అమలు చేయడం జరిగినది. ప్రతి సంవత్సరం రూ.18,750 రూ.నాలుగు ఏళ్ల పాటు రూ.75000 ఆర్థికంగా సహాయం చేయడం జరుగుతుంది.అదాయపన్ను పరిదిలోకి రాని ,మూడు ఎకరాల మాగాని లేదా 10 ఎకరాల మెట్టభూమికి మించిన వారు ఈ పథకానికి అర్హులు,అయితే మూడేళ్ళ విజయవంతంగా చేయూత పథకాన్ని అమలు చేసిన ప్రభుత్వం 4వ ఏడాది నిధులను ఈ నెలలోనే లబ్ధిదారులకు అందించనుంది అని వివరించారు.ఈ సందర్భంగా ఏపిఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.75వేలు ఇచ్చి చేతులు దులుపుకోకుండా చేయూత లబ్ధిదారులను జీవనోపాధులవైపు మళ్లించి ప్రతి ఒక్కరూ వారు ఇష్టమైన వారికి కిరాణా షాపులు,గెదెలు,ఆవులు,మేకల యూనిట్లు కూడా ఏర్పాటు చేయిస్తోంది.దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం అమూల్,రిలయన్స్,పిఅండ్‌జీ,ఐటిసి వంటి పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని ప్రతి ఒక్కరిని లక్షాదికారిని చేసి సుస్థిత జీవనోపాది కల్పించడం కోసం ప్రత్యేక రుణసదుపాయాలు కల్పించి అవసరమైన సాంకేతిక,వృత్తి పరమైన శిక్షణాలకు అవకాశం కలినపందని ప్రతి మహిళా అవకాశాలు అందిపుచ్చుకుని చేయూత లబ్దిదారులందరూ లక్షాదికారులు కావాలనే ప్రభుత్వ కల నిజం చేయాలని వివరించారుఏ.ఈ కార్యక్రమం అనంతరం వివోఏలు ,ఎంపిడివో ను దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిసీలు పూర్ణచంద్రరావు, శివకోటేశ్వరరావు, అకౌంటెంట్ లక్ష్మి వెల్ఫేర్ అసిస్టెంట్‌లు,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి: ఎంపిపి

కొల్లిపర,పిబ్రవరి 9 ప్రభాతవార్త: విద్యార్థుల ందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ద తీసుకోవాలని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దావులూరు, కొల్లివర, తూములూరు గ్రామాలలో అధికారులు,ప్రజా ప్రతినిధులు నులిపురుగు నివారణకు ఆల్‌బెండాజోల్ బిళ్ళలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా



పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు.మండల వైద్యాధికారి లక్ష్మీసుధ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్‌బెండాజోల్ బిళ్ళ వేయాంచాలన్నారు.నులిపురుగు జీర్ణవ్యవస్థలో ఉండటం వలన పిల్లల ఎదుగుదల తగ్గటంలో పాటు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లి రాధిక,అంబటి సంధ్యాదేవి,డాక్టర్ ప్రియాంక,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'డ్వాక్రా మహిళలకు రూ.60 కోట్ల రుణాలు అందజేత'

కొల్లిపర,పిబ్రవరి 9 ప్రభాతవార్త: డ్వాక్రా మహిళలకు రూ.60 కోట్లు రుణాలను బ్యాంకుల ద్వారా ఈ ఏడాది ఇప్పించటం జరిగిందని ఏరియా కో-ఆర్డినేటర్ విజేత అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో వైఎస్సార్ చేయూతపై డీఆర్‌డీఏ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ



సందర్భంగా విజేత మాట్లాడుతూ స్త్రీనిధి ద్వారా రూ.7 కోట్లు రుణం ఇచ్చినట్లు చెప్పారు.డ్వాక్రా సంఘాలు సక్రమంగా పొదుపు చేసుకుని అధికంగా రుణాలు పొందాలన్నారు. డీఆర్‌డీఏ ఏపిఎం ప్రియదర్శిని,సీసీలు ఎం.శోభారాణి, ఎస్.యుగంధర్,ఎమ్.నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు అత్తోట ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత: ఎఇ

కొల్లిపర,పిబ్రవరి 9 ప్రభాతవార్త: కొల్లిపర మండలం అత్తోట పీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు నిమిత్తం శనివారం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రధీప్‌కుమార్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర సబ్‌స్టేషనులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో చివలూరు,సిరిపురం,అత్తోట,అత్తోట యాదవపాలెం,దంతలూరు,కుంచవరం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

## 'పంట నమోదుకు 15దాకా గడువు'

కర్లపాలెం,పిబ్రవరి 9 ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలో రెండవ పంట సాగు చేసిన రైతులు ఈ నెల 15 వ తేదీ లోపు తమ పంటను సచివాలయ వ్యవసాయ సంచాలకుల ద్వారా నమోదు చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఏడి లక్ష్మీ తెలిపారు.శుక్రవారం మండల పరిషత్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన



సమావేశంలో ఆమె మాట్లాడుతూ రబీ సీజన్ పంట నమోదును రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు.వ్యవసాయ పథకాలైన పంటల భీమా కనీస మద్దతు ధర 0 వడ్డీ పంట రుణాలు మొదలగునవి పంట నమోదుకు అనుసంధానమై ఉంటాయన్నారు.కర్లపాలెం మండలంలో మొత్తం 9986 ఎకరాలు సాగు కాగా వాటిలో 8489 ఎకరాలు పంట నమోదు చేసుకున్నారని,ఈకెవైసీ మాత్రం 32 శాతం మాత్రమే అయిందన్నారు.దీనిపై వ్యవసాయ సహాయకులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ సుమంత్,వ్యవసాయ సలహా మండలి సభ్యులు,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీలకు బంగారు భవిష్యత్తు: 'యరపతినేని'

గురజాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః టీడీపీతోనే బీసీలకు బంగారు భవిష్యత్తు సాధ్యమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన జయహో బీసీ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు మొదటి నుంచి అండగా ఉంది టీడీపీ మాత్రమేనన్నారు. జగన్ పరిపాలనలో రాజధాని నాశనమైందన్నారు. విద్యుత్ చార్జీలను అడ్డగోలుగా పెంచారన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల దరలతో ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారన్నారు. ప్రజలపై పన్నుల మోత అధికమైందన్నారు. బీసీల రిజర్వేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. టీడీపీకి బీసీలు వెన్నుముక వంటి వారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రమశిక్షణ కమిటి సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకుడు వసంత సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, రాష్ట్ర కార్యదర్శి తురకా వీరాస్వామి, అక్కినపల్లి బాలయ్య, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి సిఎం జగన్ పెద్దపీట: 'వరికూటి'

అమృతలూరు, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త: స్త్రీలు, పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నా, సమాజం అభివృద్ధిచెందాలన్నా జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర సిఎంగా ఉండాలని వైయస్ఆర్‌సిపి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. అమృతలూరు అంజనేయస్వామి గుడిసెంటర్ వద్ద శుక్రవారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అశోక్‌బాబు దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



కార్యక్రమంలో అశోక్‌బాబు మాట్లాడుతూ కుల,మత, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా మహిళలకు, అర్హులైన పేదవారందరికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రుణాలు, సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మనకు, మన పిల్లలకు భవిష్యత్‌కు జగన్ సిఎంగా ఉండడం అవసరమని తెలిపారు. పేద తల్లిదండ్రులకు పిల్లలు భారంకాకుండా వారు చదువుకునేందుకు అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలు అందిస్తున్నారని, స్కూళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని, డ్రాప్‌అవుట్స్ లేకుండా పిల్లలందరికి విద్య అందిస్తున్నారని తెలిపారు. 2నెలల్లో ఎన్నికలు ఉన్నాయని పచ్చపార్టీ ఓట్ల కోసం గ్రామాల్లో ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేస్తారని వారిని నమ్మవద్దని అన్నారు. 14సం.రాలు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. 2019లో చంద్రబాబు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని ఎద్దేవచేశారు. చంద్రబాబు జన్మభూమి కమిటీల పేరుతో మనలను బానిసలుగా చేశారని చెప్పారు. సిఎం జగన్ ప్రతికుటుంబానికి మేలు చేశారని, మీకు మేలు జరిగితే రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. అనంతరం స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.8,57,91,559 వైయస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, జడ్‌పిటిసి మూల్పూరు లావణ్య, ఎంపిడిఓ కె.స్వరూపరాణి, నియోజకవర్గ ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి,ఎపిఎం ఎస్‌పి రాంబాబు, వైస్ ఎంపిపి కె.శ్రీనివాసరావు, సత్యవతి, కోఆప్షన్ సభ్యులు ఆరెమండ మాణిక్యం, సర్పంచ్‌లు కొండమూది శ్యామల, డి.రాము, మూల్పూరు జయశ్రీ, ఎం.జీవమణి, ఎంపిటిసిలు సుమలత, అనుష, పవన్‌కళ్యాణ్, వెంకటరెడ్డి, వైయస్ఆర్ సిపి నాయకులు యలవర్తి సురేష్‌బాబు, హుస్సేన్, బట్టు మోషే, లాం బోస్ తదితరులు పాల్గొన్నారు.

## అమృతలూరు, యలవర్రు గ్రామాల్లో 'గ్రామదర్శిని'

అమృతలూరు, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త: మండల హెడ్‌క్వార్టర్ అమృతలూరు గ్రామంలో శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలోని పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను, హౌసింగ్ లే అవుట్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను



పరిశీలించారు. పాఠశాలల్లో మధ్యహ్న భోజనాన్ని పరిశీలించారు. యలవర్రు గ్రామంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, ప్రత్యేకాధికారి వి.అరుణకుమారి ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జగనన్న లే అవుట్‌లను పరిశీలించారు. పరిశీలనలో సర్పంచ్‌లు దేవరకొండ రాము, మండే నాగేశ్వరరావు, ఎంపిడిఓ కె.స్వరూపరాణి, ఇఓపిఆర్‌డి జి.నరసింహారావు, డిటి శివయ్య, హౌసింగ్ ఎఇ గాంధీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ,ఎంఇఓ కె.రామేష్‌బాబు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అమృతవాణి, కార్యదర్శులు కుమార్, కళ్యాణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల ఆంధ్రాగా మార్చిన సిఎం జగన్: బ్రహ్మారెడ్డి ధ్వజం

మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః వైసీపీ హయాంలో రాష్ట్రంలో స్కాములు తప్ప స్కీంలు లేవని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో పన్నుల బాదుడు తప్ప ఇంకేం లేదని, అంతా అంకెల గారడిగా ఉందని అన్నారు. బీసీలకు సంబంధించిన 30 పథకాలను వైసీపీ



రద్దు చేసిందన్నారు. 30 లక్షల పొదుపు సంఘాలకు మొండి చేయి చూపిందన్నారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏడుసార్లు విద్యుత్ చార్జిలను పెంచి పేదల రక్తం పీల్చుతున్నారని మండిపడ్డారు. వైసీపీ హాయాంలో అప్పులు రెట్టింపయ్యాయని, రాష్ట్రం అప్పుల ఆంధ్రగా మారిపోయిందని అన్నారు. టీడీపీ తెచ్చిన అప్పులకంటే నాలుగు రెట్టు అధికంగా తెచ్చారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర అప్పులు రూ. 11.58 లక్షల కోట్లు అన్నారు. ఆక్వా రంగంపై యూనిట్ విద్యుత్‌కు రెండు రూపాయలు పెంచి ఆ రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ. 3 లక్షలకు కుదించి అన్నదాతల నడ్డి విరిచారన్నారు. విద్యార్థులకు అందించే ట్యాబుల్లోనూ రూ. 1000 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. మద్యం నిషేదం చేస్తామని చెప్పి మద్యం పేరిట వేల కోట్ల అప్పులు తీసుకొచ్చారన్నారు. నకిలీ మద్యం కొనసాగించి 30 వేల మంది ప్రాణాలను సైకో జగన్ బలిగొన్నాడన్నారు. మద్యం మీదనే రాష్ట్రం నడుస్తోందన్నారు. నాడు, నేడు పేరుతో రూ. 3 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేశారన్నారు. సబ్సీడీలు రద్దు చేసి రైతన్నలను ఇబ్బందుల పాలు చేశారని బ్రహ్మారెడ్డి మండిపడ్డారు.

## 'ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరువ'

మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చుని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ నవనిర్మాణ కోచ్ రంగా రత్నశ్రీ అన్నారు. స్థానిక కిడ్స్ పాఠశాలలో శుక్రవారం వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. రత్నశ్రీ మాట్లాడుతూ



విద్యార్థులు మొబైల్స్‌ను అవసరానికి మించి వాడకూడదన్నారు. విద్యార్థులు సమయపాలన పాటించాలన్నారు. సిలబస్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి చెన్నకేశవరావు, మేడం నాగేశ్వరరావు, చందోలు నాగేశ్వరరావు, పోలిశెట్టి పిచ్చయ్య, పందిరి నరసింహారావు, బచ్చు రాజ్‌కుమార్, చుండూరు సత్యనారాయణ, పరిటాల ధనలక్ష్మి, మేడా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొండవీడు ఫెస్ట్-2024 గోడప్రతులు ఆవిష్కరణ

మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కొండవీడు ఫెస్ట్ - 2024 గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాసరావు, ఎంపీడీవో సరోజినిదేవి, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆల్‌బెండాజోల్ మాత్రలు పంపిణీ

మాచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తః పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలను అందించారు. వైద్యాధికారులు నులిపురుగుల వ్యాప్తి, నివారణపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నక్కా లక్ష్మయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.





# గోపీచంద్ 'భీమా' ఫస్ట్‌సింగిల్

మాచో స్టార్ గోపీచంద్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా ..మేకర్స్ ఫస్ట్ ఆఫర్ టీజర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎ.హర్ష దర్శకత్వం వహించారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ లావిష్‌గా నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ ఏదో ఏదోమాయ.. సాంగ్‌ను విడుదల చేశారు.. టీజర్ ప్రధానంగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను, గోపీచంద్ పాత్రనుటఫ్‌కాఫ్‌గా పరిచయం చేయటంపై దృష్టి పెట్టారు. ఫస్ట్‌సింగిల్ ద్వారా భీమా ప్రేమకథను ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ సంగీతం అందించారు..అద్భుతమైన రొమాంటిక్ నెంబర్‌గా రూపొందింది.. కళ్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. గోపీచంద్ మాళవిక జంట తెరపై లవ్లీ,బ్యూటిఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. అనురాగ్ కులకర్ణి వాయిస్‌కట్టిపడేసేలా ఉంది.. ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్ మరో హీరోయిన్‌గా నటించింది. మహాశివరాత్రి కానుకగా మార్చి 8న థియేటర్లలో ఈచిత్రం రానుంది.

# 'కథా కేళి' షూటింగ్ కంప్లీట్

సతీష్ వేగేశ్న చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. ఆయన కథాకేళి చిత్రంతో తన కుమారుడు యశ్విన్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. చింతా గోపాలకృష్ణారెడ్డి సమర్పణలో శతమానం భవతి ఆర్ట్స్ బ్యానర్‌పై సతీష్ వేగేశ్న దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈమూవీ టీజర్‌ను దిల్‌రాజు విడుదల చేశారు. అది ఎంతగానో వైరల్ అయ్యింది. తాజాగా



ఈచిత్రానికి సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. సతీష్ వేగేశ్న ఈ మూవీ షూటింగ్‌ను పూర్తిచేశారు. యూనిట్ షూటింగ్‌కు ప్యాకప్ చెప్పేసింది.సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ ప్రకటించారు. ఇక చివరి రోజున యూనిట్‌అంతా కూడ సందడి చేసింది.. ఈమేరకు మేకర్స్ షేర్ చేసిన ఫొటోలు వైరల్ అయ్యాయి.. ఎస్‌కె బాలచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.



# లక్కీగాళ్ వారంలో రెండు రిలీజ్‌లు

ఇండస్ట్రీలో కొందరు భామలకు ఒకేసారి బోలెడు ఆఫర్లు వస్తుంటాయి..కాగా హీరో యిన్స్ విషయంలో ఎపుడూ వెలితిగా ఉండే టాలీవుడ్‌లో కొద్దిగా టాలెంట్ చూపించే హీరోయిన్స్‌కు అవకాశాల మీద అవకాశాలు వచ్చిపడుతుంటాయి. తాజాగా కావ్యథాపర్‌కు కూడ తెలుగులో బోలెడు అవకాశాలు వరించాయి.. మొదటిసినిమా ఈ మాయ పేరేమిటో..తో టాలీవుడ్ తెరంగేట్రం చేసిన ఈ భామ ఇపుడు ఏక్ మినీ కథతో హిట్ అందుకుంది.. ఈసినిమా ఓటిటి రిలీజ్ అయినా కూడ అక్కడ హిట్‌తోపాటు ఫాంలోకి వచ్చింది.. ఇక తెలుగులో ఈ భామ రెండు మంచి ఆఫర్లు అందుకుంది.. రవితేజతో ఈగల్ సినిమా చేసింది.. సందీప్ కిషన్‌తో ఊరు పేరు భైరవ కోన సినిమాలో నటించింది. ఈరెండు సినిమాల్లో అమె క్యారెక్టర్ రోల్ చాలా ఇంపార్టెంట్‌గా ఉంటుందని తెలిసింది.. ఈ రెండు చిత్రాలూ వేర్వేరు డేట్స్‌తో మొదలైనా కూడ రిలీజ్‌లు మాత్రం వారం గ్యాప్‌తో ఉన్నాయి.. ఫిబ్రవరి 9న రిలీజ్ అయ్యింది. ఫిబ్రవరి 16న ఊరుపేరు భైరవకోన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రం లో కావ్యాథాపర్ సెకండ్ హీరో యిన్‌గా చేసింది.. ఇలా రెండు వారాల గ్యాప్‌లో ఆమె సినిమాలు రిలీజ్ కావటం. .నిజంగా ఆమె లక్కీగాళ్ అని అంటున్నారు.




న్యూ ఫొటో లుక్: ప్రియా ప్రకాష్ వారియర్

# సిద్ధు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అనతికాలంలోనే ప్రేక్షకులకు ఇష్టమైన నటుడిగా మారిపోయారు... సిద్ధు పలుచిత్రాలతో ప్రేక్షకులను మెప్పించినప్పటికీ , ముఖ్యంగా ఆయన నటించిన డీజే టిల్లు చిత్రం కల్ట్ స్టేటస్ సాధించింది.. ఐకానిక్ క్యారెక్టర్ టిల్లుతో ప్రేక్షకులను మరోసారి అలరించాలని నిర్ణయించుకున్న సిద్ధు డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ చేస్తున్నారు.. ఈసినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి టిల్లుని, అతని చేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల ఆయన పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఎంతగానో ఆకట్టుకుం



టోంది.. రాత్రి వేళలో కారు నడుపుతూ తన పక్కనే ఉన్న లిల్లీ నుంచి టిల్లు ముద్దును పొందటం గ్లింప్స్‌లో చూడవచ్చు. థమన్ సంగీతం అందిస్తున్నారు. మలిక్‌రామ్ దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ ఏడాది మార్చి29న ప్రపంచవ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'ఐ హేట్ లవ్' రిలీజ్ డేట్

సుబ్బు, శ్రీవల్లి, కిట్టయ్య ప్రధాన పాత్రల్లో ఐహేట్ లవ్ అనే చిత్రంరాబోతోంది.. ఫిబ్రవరి 16న ఈచిత్రం థియేటర్లలోరాబోతోందని మేకర్స్ తెలిపారు. ఈసందర్భంగా ప్రముఖ దర్శకుడు వీరశంకర్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. సహజత్వంగా బాగా తీశారని అన్నారు. ఆయా వర్గాలకు ఈచిత్రం నచ్చుతుందని



తెలిపారు. ఈచిత్రం మంచి సక్సెస్ అవుతుందని మంచిచిత్రాన్ని ప్రేక్షకులు ఎపుడూ ప్రేక్షకులు ఆదరిస్తారన్నారు.. నిర్మాత డాక్టర్‌బాల రవి (యుఎస్‌ఎ) మాట్లాడుతూ, కథ పరంగా ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించామని తెలిపారు. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో మా సినిమాను అంత ప్రశాంతంగా ఆస్వాదించవచ్చన్నారు. కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ పాలగుమ్మి వెంకట కృష్ణ, దర్శకుడు వెంకటేష్.వి తదితరులు మాట్లాడారు. పెద్దపల్లి రోహిత్ సంగీతం అందించారు.. అంగర శివసాయిగౌడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# విక్రమ్ 62వ ప్రాజెక్టులో ఎస్‌జె సూర్య జాయిన్...

విలక్షణ నటుడు, ప్రముఖ హీరో చియాన్ విక్రమ్ ప్రస్తుతం తన 62వ ప్రాజెక్టు చేస్తున్నారు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో చేస్తున్నారు. ఈప్రాజెక్టుకు ప్రస్తుతం చియాన్ 62 అని వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఈక్రేజీ ప్రాజెక్టులోకి విలక్షణ నటుడు ఎస్‌జెసూర్య కూడ ఎంట్రీ ఇచ్చారు.. శుక్రవారం ఈ విషయాన్ని యూనిట్ ప్రకటించింది.. ఎస్‌యు అరుణ్‌కుమార్ గతంలో సేతుపతి, సింధుబాద్ , ఇటీవల హిట్ 'చిత' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. చియాన్ విక్రమ్ ఈసినిమాలో ఓ డిఫరెంట్ పాత్రలోకన్పించనున్నారు.. ఈచిత్రానికి జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. శిబు థమీన్ కుమార్తె రియాశిబు ఈచిత్రాన్ని హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈప్రాజెక్టుకు సంబంధించి ప్రొడక్షన్ హౌస్ గతంలో ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేసి అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. ఇపుడు విలక్షణ నటుడు ఎస్‌జె సూర్య ఎంట్రీతో మరింత ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశారు. ఈచిత్రంలో ఎస్‌జె సూర్య మునుపెన్నడూ చూడని పాత్రలో కన్పిస్తారని యూనిట్ తెలిపింది.



# 'సముద్రుడు' టీజర్ రిలీజ్

కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరోహీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సముద్రుడు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈ నేపథ్యంలో తెలంగాణ మాజీ మంత్రి కేటిఆర్‌చే టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు నగేష్ నారాదాసి మాట్లాడుతూ, మత్స్యకారుల జీవితాలను



ప్రతిబింభిస్తూ రూపొందిన చిత్రమన్నారు.. మా చిత్రంలో పెద్ద ఆర్టిస్టులు అందరూ నటించారన్నారు.. మే 3న ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రంరాబోతోందని తెలిపారు. తెలుగు ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో రమాకాంత్ మాట్లాడుతూ, అన్ని కమర్షియల్ హంగులతో ఈచిత్రం ఉంటుందన్నారు. రమాకాంత్, అవంతిక, భానుశ్రీ, సుమన్, శ్రవణ్, రామరాజు, రామ్‌ప్రేమి, సమ్మెట గాంధీ తదితరులు నటిస్తున్నారు.

# హాట్ లుక్ బ్యూటీ

దిశాపటానీ ...బాలీవుడ్ క్రేజీ బ్యూటీ.. ఇటీవల నిరంతరం సోషల్ మీడియాల్లో ఈ బ్యూటీ షేర్‌చేసే ఫొటోలు, వీడియోలకు యువత మైండ్ బ్లాక్ అవుతోందనే టాక్ విన్పిస్తోంది. తాజాగా దిశా షేర్ చేసిన ఓ ఫొటోషూట్ ఒక్కసారిగా అగ్గిరా జేసింది.. మెరుపులు, మిరుమిట్లు ఛమీన దుస్తు ల్లో స్టన్నర్‌గా కన్పిం చింది. ఆమె అందమైన డిజైనర్ దుస్తుల్లో స్టైలిష్‌గా క్యాట్ వ్యాక్ చేస్తూ అలరించింది. ఇక ఎంపిక చేసుకున్న ఔట్‌ఫిట్‌లో దిశా అందాల మిలమిలలకు మతులు చెడిపోయాయ్..అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.. ప్రస్తుతం ఈ ఫొటోగ్రాఫ్స్, వీడియోను సోషల్‌మీడియాలో వైలర్‌గా యూత్ షేర్ చేస్తోంది. దీనికి అద్భుతమైన క్లిక్‌లు వ్యూస్ దక్కుతు న్నాయి. కాగా దిశాకు ఇన్‌స్టావేదికగా ఉన్న లక్షల్లో ఫాలోవర్స్‌కు ఇది మంచి ఫీస్ట్ అనే చెప్పాలి.. కెరీర్ పరంగా చూస్తే ప్రభాస్‌తో చేస్తున్న కల్కి మూవీ త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. కాగా లోఫర్ మూవీ తర్వాత చాలా గ్యాప్‌తో దిశా ఈ భారీపాన్‌ఇండియా మూవీలో ఛాన్స్ దక్కించుకుంది..



# 'మంచి స్పందన వస్తోంది'

దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడినడ పాదయాత్ర ఆధారంగా రూపొందన సినిమా యాత్ర. తెలిసిందే.దీనికి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం 'యాత్ర 2'. వైఎస్ పాత్రలో మమ్ముట్టి,జగన్ పాత్రలోకోలీవుడన స్టారన జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఎపిలో పరిస్థితులు, జగన్ పాదయాత్ర ఆధారంగా యాత్ర 2ను రూపొందించారు..ఈనెల 8న విడుదలైంది.. ఈ సందర్భంగాయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. దర్శకుడు మహి. వీ రాఘవ్ మాట్లాడుతూ. ఈచిత్రం పొలిటికల్ మూవీ కాబట్టి భిన్నాబిప్రాయాలు రావటం సహజమని అన్నారు కానీ ఓ స్టోరీ టెల్లర్‌గా, నేను అనుకున్న కథ, స్క్రీన్‌ప్లే తీశానని అన్నారు. చాలా మందికి నా సినిమా నచ్చిందన్నారు.. అందరూ తమ అభిప్రాయాలు పంచుకున్నారని తెలిపారు.



కథకు తగినట్టు పాత్రలు పెట్టుకున్నానని అన్నారు. ఎపిసిఎం జగన్ ఇంకా ఈసినిమా చూడలేదని, త్వరలో చూస్తారని తెలిపారు. త్వరలోనే సేవ్ ది టైగర్స్ 2 రాబోతోందని, నేను ఒకథను రాయటానికే టైం పడుతుందని, నిదానంగానే సినిమాలు చేస్తానని అన్నారు. కొంత బ్రేక్ తీసుకుని సినిమాలు చేయాలని అనుకుంటున్నట్టు తెలిపారు.

# హరిత భగీరథుడు స్వామినాథన్

## 'భారతరత్న'తో గౌరవించిన కేంద్రప్రభుత్వం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: హరిత విప్లవంతో భారత వ్యవసాయ రంగం ముఖచిత్రాన్ని మార్చేసిన ఎం.ఎస్.స్వామినాథన్‌కు తాజాగా కేంద్రప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. తినే ప్రతి గింజపై మన పేరు ఉంటుందంటారు. భారతీయులకు దాన్ని సార్థకం చేసిపెట్టిన వ్యక్తి దివంగత ఎం.ఎస్. స్వామినాథన్. మన దేశ వ్యవసాయ రంగంలో ఆయన పెనుమార్పులు తీసుకొచ్చిన భగీరథుడు. ఈరోజు ధాన్యం నిల్వల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించి ఇతర దేశాలకు ఆహారోత్పత్తులను ఎగుమతి చేస్తుందంటే దానికి కారణం.. ఆయన చేసిన పరిశోధనలు, తీసుకొచ్చిన మార్పులే. హరిత విప్లవంతో భారత పంట పొలాల ముఖచిత్రం మార్చేశారు. పాడిపంటలే దేశ ప్రగతికి నిజమైన గీటురాళ్లని నమ్మారు. అందుకే.. ఆయనను భారత హరిత విప్లవ పితామహుడని ఈ దేశం గొప్పగా కీర్తించుకుంటుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారంతో గౌరవించింది.

**ఆకలితో ఎవరూ చనిపోకూడదని..** మాన్‌కొంబు సాంబశివన్ స్వామినాథన్ తమిళనాడులోని కుంభకోణంలో 1925 ఆగస్టు 7న జన్మించారు. అతనికి 15 యేళ్లు నిండకముందే తండ్రి చనిపోవడంతో అప్పటికే కుటుంబం నిర్వహిస్తున్న ఆస్పత్రిని చూసుకొనేందుకు వైద్యవిద్య చదవాల్సి వచ్చింది. కానీ, విద్యార్థిగా బెంగాల్‌లో దారుణక్షామాన్ని చూపిన స్వామినాథన్, ఆకలితో ఎవరూ చనిపోయే పరిస్థితి ఉండకూడదని తపించారు. తాను వైద్య వృత్తిని చేపట్టబోనని కుటుంబానికి తేల్చి చెప్పి కోయంబత్తూరులోని మద్రాసు అగ్రికల్చర్ కాలేజీలో చేరారు.

**ఐపిఎస్ వద్దనుకొని..** 1944లో మొదలైన స్వామినాథన్ వ్యవసాయ విద్యా ప్రస్థానం- జెనెటిక్స్‌లోని, పంటలు, దిగుబడుల మెరుగుదలవైపు సాగింది. చీడపీడలను తట్టుకొని ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలను తయారుచేస్తే రైతులకే కాకుండా యావత్ మానవాళికి మేలు జరుగుతుందనే తపనతో ఆయన అడుగులు వేశారు. పిజి పూర్తయ్యాక యుపిఎస్సీ పరీక్షలో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. కానీ, ఫెలోషిప్‌పై హాలెండ్‌లో వ్యవసాయ విద్యలో ఉన్నత చదువుకు అవకాశం రావడంతో అటువైపే మొగ్గు చూపారు. బంగాళదుంప జన్యు పరిణామంపై పరిశోధన చేశారు. తర్వాత అమెరికాకు వెళ్లి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ చేశారు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ అక్కడే మంచి జీతంపై అధ్యాపక పోస్టు ఆఫర్ చేసినా తిరస్కరించారు. 1954లో కటక్‌లోని 'కేంద్ర వరి పరిశోధన సంస్థ'లో చేరి, తర్వాత భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థకు మారారు.

**అలా హరిత విప్లవానికి బీజం..** స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో యేటా 60 లక్షల టన్నుల గోధుమలు మాత్రమే పండేవి. విదేశాల నుంచి సరకు వస్తేగానీ పొట్ట నిండని పరిస్థితి. అమెరికా నుంచి గోధుమలను భారీగా దిగుమతి చేసుకునేవాళ్లం. 1960ల ఆరంభంలోనూ దేశంలో గోధుమల ఉత్పత్తి కోటి టన్నులు మాత్రమే. వరి దిగుబడి మరింత తక్కువ. 1966లో కరవు కారణంగా కోటి టన్నుల గోధుమల్ని అమెరికా నుంచి తెప్పించుకున్నాం. ఈ నేపథ్యంలో భారత వ్యవసాయ రంగముఖ చిత్రాన్ని మార్చాలని స్వామినాథన్ నడుం బిగించడంతో హరిత విప్లవానికి బీజం పడింది. అధిక దిగుబడినిచ్చే వంగడాల తయారీ,ట్రాక్టర్ల వంటి ఆధునిక పరికరాల వాడకం, సాగునీటి సదుపాయాలు మెరుగుపరచటం, ఎరువులు, పురుగు మందుల వాడకం, సాగు విస్తీర్ణం పెంచటం ఈ హరిత విప్లవంలో ప్రధానాంశాలు. 1967-68, 1977-78 మధ్య పరిస్థితిలో భారీ మార్పు మొదలైంది. భారత సంప్రదాయ వంగడాలు ఏపుగా, సన్నగా పెరిగి గాలికి వాలిపోయేవి. కాస్త తక్కువ ఎత్తుతో దృఢంగా నిలిచి ఎక్కువ దిగుబడినిచ్చే వరి వంగడాలపై స్వామినాథన్ బృందం చేసిన పరిశోధనలు కొంతమేరకు సత్ఫలితాలనివ్వడంతో రెట్టించిన ఉత్సాహంతో గోధుమలపై దృష్టి సారించారు. వరి, గోధుమ తదితర పంటలపై స్వామినాథన్ జరిపిన విశేష కృషితో దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి హరిత విప్లవాన్ని సాధించింది. ఈ క్రమంలో స్వామినాథన్‌కు అమెరికన్ వ్యవసాయ శాస్త్రవేత్త ఒర్‌విలె వోగెల్ పరిచమయ్యారు. ఆయన అప్పటికే ఓ మరుగుజ్జు గోధుమ వంగడాన్ని అభివృద్ధి చేశారు. కానీ తన వంగడం భారత వాతావరణ పరిస్థితుల్లో పని చేయకపోవచ్చంటూనే, అప్పటికే మెక్సికోలో ఇలాంటి గోధుమ వంగడాలను రూపొందించిన నార్మన్ బోర్లాగ్‌ను సంప్రదించాలని స్వామినాథన్‌కు సలహా ఇచ్చారు. ఆ విత్తనాలు భారత్ వాతావరణానికి కూడా సరిపోయేలా ఉండటంతో స్వామినాథన్ బోర్లాగ్‌ను కలిసి పరిస్థితి వివరించారు. బోర్లాగ్ తాను తయారుచేసిన వంగడాలను ఇవ్వడమే కాకుండా భారత్‌కు వచ్చేందుకు అంగీకరించారు. అలా 1963లో నార్మన్ బోర్లాగ్ (ఈయనకు 1970లో నోబెల్ బహుమతి లభించింది) తయారుచేసిన పొట్టి గోధుమ వంగడాలను భారత్‌లో తయారుచేయడం మొదలుపెట్టారు. ఆ పరిశోధన ప్రయత్నాలు ఫలించి హెక్టారుకు నాలుగున్నర టన్నుల దిగుబడి వచ్చింది. 1960కి ముందు హెక్టారుకు 2 టన్నులున్న వరి దిగుబడి సైతం రెట్టింపైంది. హరిత విప్లవ పితామహుడిగా స్వామినాథన్ పేరు మారుమోగింది.

# తెలంగాణ ముద్దుబిడ్డ..దేశానికి దిక్సూచి

## అపర చాణక్యుడు పివికి అత్యున్నత గౌరవం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9: బహుబాషాకోవిదుడు, అపర మేధావి,రాజనీతిజ్ఞుడుగా పేరొందిన దివంగత ప్రధాని పీవీ నరసింహారావుకు భారతప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించి తన గౌరవాన్ని చాటుకుంది. పతనం అయిపోతున్న ఆర్థిక వ్యవస్థకు జీవంపోసిన ఆర్థికవేత్త పీవీ. కొన ఊపిరితో ఉన్న ఆర్థికవ్యవస్థకు ప్రాణం పోసారు. ఇక రాజకీయాలనుంచి వైదొలుగుతామనుకుంటున్న తరుణంలో ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో నాటి కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పీవీ అనేక కీలక చట్టాలు తెచ్చారు. సంజీవరెడ్డి మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగాను, ఆరోగ్యమంత్రిగానప్రైవేటు ప్రాక్టీసుపై వేటు వేయడంలోను, దేవాదాయ మంత్రిగా కొత్తచట్టం తీసుకురావడం, విద్యామంత్రిగా ఆదర్శ ప్రభుత్వ పాఠశాలల నెలకొల్పడానికి శ్రీకారంచుట్టిన తెలుగువాడు మన పీవీయే. రాజీవ్ హత్యతర్వాత సంక్షోభంలో చిక్కుకున్న కాంగ్రెస్‌ను ఒడ్డున పడేయడంతో పాటు, ఆర్థికసంక్షోభంనుంచి భారత్‌ను గట్టెక్కించిన వ్యక్తిగా పీవీ మన్ననలు పొందారు. లైసెన్స్‌రాజ్‌ను రద్దుచేసి సరళీకృత ఆర్థిక సంస్కరణలు అమలుకు తెచ్చారు. ఐదేళ్లలోనే పీవీ దిద్దిన సంస్కరణల ఒరవడి కేంద్రంలో ఎవరు అధికారానికి వచ్చినా మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ప్రధానిగా పివి నరసింహారావు పగ్గాలు చేపట్టే నాటికిద్రవ్యోల్బణం జీడిపిలో తొమినమదిశాతం, 16శాతానికి ఎగబాకింది. అంతర్జాతీయంగా భారత పరపతి రేటింగ్ అథోగతికి చేరింది. పంజాబ్, జమ్ముకాశ్మీర్, ఈశాన్యంలో ఉగ్రవాదం రెచ్చిపోతోంది. దేశమంతా మందిర్ మసీదు ఘర్షణలు, దిగుమతుల చెల్లింపులకు సైతం దిగాలుగా ఉండేది. 1991లో 27 వేల కోట్లడాలర్లుగా ఉన్న భారత జీడీపీ నేడు సుమారుగా 272.41 లక్షలకోట్లరూపాయలకు చేరిందంటే వాటికిముందు ప్రధానిగా పీవీ, ఆర్థికమంత్రిగా మన్మోహన్‌సింగ్‌లు చేపట్టిన సంస్కరణలే. పంజాబ్, కాశ్మీర్‌లలో ఎన్నికల నిర్వహణతో ఉగ్రవాదానికి చెక్‌పెట్టిన చాణక్యుడుగా పేరుపొందారు. భారత్‌ను అణుసంపన్నన రాజ్యంగా తీర్చిదిద్దిన మహనీయుడు, తూర్పు వైపు చూపువిధానంతో తూర్పుప్రాంత దేశాలకు వాకిలి తెరిచి కొత్తమిత్రులను సాధించారు. 1991 జూన్ 21న ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఎదురయిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్న రాజకీయకోవిదుడు మన పీవీ. ఆర్థికవ్యవస్థను గాడినపెట్టేందుకు ఆనాటి ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌తోకలిసి రూపాయి విలువలను రెండుదఫాలుగా తగ్గించారు. తొలిసారి తొమినమదిశాతం రెండురోజుల తర్వాత మరో 11శాతం విలువలు కుదించారు. ఎగుమతులు చౌకగా మారి అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీని తట్టుకుని నిలదొక్కుకునే స్థాయికి రూపాయి వచ్చింది. అలాగే ఆర్బీఐలో ఉన్న పసిడి నిల్వలను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద తాకట్టుపెట్టి 400 మిలియన్ డాలర్లు రుణం తీసుకున్నారు. అప్పటికే ఎస్బీఐ 20 టన్నుల బంగారాన్ని యూనియన్‌బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌కు విక్రయించి 200 మిలియన్ డాలర్లు సేకరించింది. దేశంలో పరిశ్రమలు పుట్టుకువచ్చేందుకుగాను మార్పులు తెచ్చింది. మోనోపాలిస్ అండ్‌రిస్ట్రిక్టివ్ ట్రేడ్‌ప్రాక్టీస్ చట్టంలో మార్పులు తెచ్చింది. వ్యాపారాల పునర్ వ్యవస్థీకరణ విలీనం కలయికలను సులభతరం చేసింది. జాతీయభద్రత మినహా ఇతరత్రా అంశాల్లో ప్రభుత్వ సంస్థల ఏకచ్ఛత్రాధిపత్యాన్ని తొలగించింది. వీటిలో 51శాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు ఆటోమేటిక్ విధానంలోకి తెచినచంది. 18రంగాల పరిశ్రమలుమినహా ఇతరత్రా పెట్టుబడితో సంబంధంలేకుండా లైసెన్స్‌ల అవసరం తొలగించింది. పన్నురాబడి పెంచేందుకు 45శాతానికి కార్పొరేట్‌పన్ను పెంచారు. బ్యాంకు డిపాజిట్లు ఆర్థికలావాదేవీల్లో మూలం వద్దే పన్ను విధించేలా టిడిఎస్ విధానం తెచ్చారు. గ్యాస్ సిలిండర్లు,ఎరువు పెట్రోలు కిరోసిన్ ధరలపెంపుతోపాటు పంచదారపైనా రాయితీ తొలగించారు. సబ్సిడీలను తొలగించి ద్రవ్యలోటు కుదించారు. లెక్కల్లో చూపించని సొమ్మునుప్రకటించేందుకు అవకాశాలిచ్చారుఏ. కేసులు, వడ్డీలు జరిమానాలనుంచి మినహా యింపులిచ్చారు. దిగుమతి పన్నులను గణనీయంగా తగ్గించారు. మన్మోహన్ బడ్జెట్ ప్రకటించిన రెండున్నరేళ్లలోద్రవ్యోల్బణం 17 నుంచి 8.5శాతానికి దిగొచ్చింది. 1991 జూన్‌లో 1.2 బిలియన్ డాలర్లున్న విదేశీ కరెన్సీ నిల్వలు 1994 నాటికి 15 బిలియన్ డాలర్లకు చేరాయి. నాలుగేళ్లలో ఎగుమతులు రెండురెట్లు పెరిగాయి. ద్రవ్యలోటు 8.4శాతంనుంచి 5.7 శాతానికి తగ్గింది. వృద్ధిరేటు 1.1శాతంనుంచి 4శాతానికి పెరిగింది. పేదరికం తగ్గుముఖం పట్టింది. పేదలు, సంపన్నులమధ్య వ్యత్యాసం కొంత కుదించారు. దేశంలో సులభతర వాణిజ్యం షురూ చేసారు. ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థకు పీవీ సర్కారే ఆనాడు శక్తివంతమైన పునాదులువేసింది. బహుభాషా కోవిదుడు అయిన పీవీ 14 భాషలను అనర్గళంగా మాట్లాడతారు. సుప్రసిద్ధ వేయిపడగలు నవలను హిందీ భాషలోకి సహస్రఫణ్ పేరిట అనువదించారు.

# రైతు పక్షపాతి చరణ్ సింగ్‌కు 'భారతరత్న' పురస్కారం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన చౌదరి చరణ్‌సింగ్ మహాత్ముడి అడుగుజాడల్లో స్వాతంత్ర్యోద్యమంలోకి అడుగుపెట్టి యుపి తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా సేవలందించిన వ్యక్తి. కర్షక పక్షపాతిగా పేరున్న చరణ్‌సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించింది. ఐదో ప్రధానిగా బాధ్యతలు నిర్వహించినా ప్రజలకు ఆయన కర్షక ప్రతినిధిగానే గుర్తుండిపోతారు. ఆయన్ను రైతు ఛాంపియన్ అని కూడా పిలుస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని సామాన్య రైతు కుటుంబంలో చౌదరి చరణ్‌సింగ్ 1903 డిసెంబరు 23న జన్మించారు. మహాత్ముడి స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలోకి వచ్చారు. ఐఎన్‌సి తరపున చురుగ్గా వ్యవహరించిన ఆయన అక్కడి విధానాలు నచ్చక సొంతపార్టీ పెట్టారు. 1967లో భారతీయ క్రాంతిదళ్‌ను స్థాపించారు. తర్వాత కాలంలోయూపీ సీఎంగా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1967 ఏప్రిల్ మూడునుంచి 1968 ఫిబ్రవరి 25వరకూ తొలిసారి సంకీర్ణ ప్రభుత్వం నడిచింది. రాష్ట్రపతిపాలన అమలుకు వచ్చినతర్వాత జరిగిన ఎన్నికలతో ఇందిరా కాంగ్రెస్ మద్దతుతో 1970 ఫిబ్రవరి 18 నుంచి అదే ఏడాది అక్టోబరువరకూ రెండోసారి సీఎంగా వ్యవహరించారు. ఇందిరాకాంగ్రెస్ మద్దతు ఉపసంహరణతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. ఎమర్జెన్సీ కాలంలో ఆయన జైలుకువెళ్లారు. మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలోకేంద్ర హోం శాఖ, ఆయన హయాంలోనే 1979 జనవరి నుంచి జులైవరకూ డిప్యూటీ ప్రధానిగా ఆర్థిక మంత్రిగా పనిచేసారు. దేశ ఐదోప్రధానిగా 1979 జులై 28 నుంచి ఆగస్టు 20 మధ్య కేవలం 23రోజులు ప్రధానిగా వ్యవహరించారు. 1980 జనవరివరకూ తాత్కాలిప్రధానిగా వ్యవహరించారు. 1980లో లోక్‌దళ్‌పేరిట మరోసారి సొంతపార్టీని స్థాపించారు. అతిపెద్ద రాష్ట్రం అయిన యుపిలో వ్యవసాయం రూపురేఖలు మార్చివేసారు. 1939లోనే రైతులకోసం రుణవిముక్తి బిల్లును తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను తగ్గించడంలో కీలకభూమిక పోషించింది. యుపిసీఎం గోవింద్ వల్లభ్‌పంత్ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా పనిచేసారు. జమీందారీ వ్యవస్థ నిర్మూలనచట్టం ల్యాండ్ హోల్డింగ్ చట్టం తీసుకొచ్చారు. భూస్వాముల చేతుల్లో మూలుగుతున్న భూమిపై పేదలకు హక్కులు కల్పించారు. 1980 జనవరి 14న ఆయన తుదిశ్వాస విడిచారు. రైతులకోసం చేసిన సేవలకుగాను రాజ్‌ఘాట్‌లో ఆయన స్మారకానికి కిసాన్‌ఘాట్ అని పేరు పెట్టారు. ఆయన జయంతిని కిసాన్ దివస్‌గా నిర్వహిస్తున్నారు.

### ఇండియా కూటమికి మరో షాక్..

# జయంత్ చౌదరి ఔట్




లక్నో, ఫిబ్రవరి 9: ప్రతి పక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆర్‌ఎల్డీ జయంత్ చౌదరి ఇండియా కూటమి నుంచి బయట కొచ్చారు. లోక్ సభ ఎన్నికల కోసం బిజెపితో పొత్తు పెట్టుకోనున్నారు. భాగ్పత్, బిజ్నోర్ స్థానాల నుంచి పోటీ చేస్తుంది. అలాగే రాజ్య సభ సీటు ఇస్తామని బిజెపి హామీ ఇవ్వడంతో బిజెపితో పొత్తు కుదుర్చుకున్నారు. మరో రెండు, మూడురోజుల్లో పొత్తుపై అధికారిక ప్రకటన వెలువడనుంది. ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతంలో ఆర్‌ఎల్డీ ప్రభావం అధికంగా ఉంది. జాట్ కమ్యూనిటీ ఓటు బ్యాంకుపై కన్నేసింది. ఆర్‌ఎల్డీతో లాభం పొందాలని చూస్తోంది బిజెపి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి 16 స్థానాలు కోల్పోయింది. అందులో ఏడు పశ్చిమ యుపిలోనివే. మొరాదాబాద్ డివిజన్ లోనూ 6 స్థానాల్లో పరాజయం పాలైంది. ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటులో విభేదాలు తలెత్తడంతో ఆర్‌ఎల్డీ ఎన్డీయేతో పొత్తుకు సిద్ధమైంది. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చల్లో కూడా ఎలాంటి పురోగతి లేదు. కాగా ఇప్పటికే అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ఎస్పీ ఉత్తరప్రదేశ్‌లోని 16 స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆర్‌ఎల్డీకి ఏడు సీట్లు కేటాయిస్తామన్నారు అఖిలేష్ యాదవ్. కానీ దానిపై ఇంకా స్పష్టత రాలేదు. 2019 లోక్‌సభ ఎన్నికల నుంచి ఉత్తరప్రదేశ్‌లో ఆర్‌ఎల్డీ, సమాజ్‌వాదీ పార్టీలు మిత్రపక్షంగా ఉన్నాయి. 2019 ఎన్నికల్లో ఆర్‌ఎల్‌డి పోటీ చేసిన మూడు స్థానాల్లోనూ ఓడిపోగా, సమాజ్‌వాదీ పార్టీ ఐదు స్థానాలు గెలుచుకుంది. కాగా 2022 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ పార్టీ పోటీ చేసిన 347 సీట్లలో 111 సీట్లు గెలుచుకోగా, ఆర్‌ఎల్డీ 33 నియోజకవర్గాల్లో పోటీ చేయగా, తొమ్మిది గెలుచుకుంది.

# ఫేస్‌బుక్ లైవ్‌లో కాల్పులు.. శివసేన నేత మృతి




ముంబై, ఫిబ్రవరి 9: శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) నేత ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా దారుణ హత్యకు గురయ్యారు. అనంతరం నిందితుడు తనను తాను కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ముంబైలో చోటు చేసుకుంది. స్థానికంగా ఉంటున్న సామాజిక కార్యకర్త మౌరిస్ నోరాన్హా ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాల్పులకు సంబంధించిన విడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివసేన వర్గానికి చెందిన అభిషేక్ ఘోసాల్కర్ గతంలో కార్పొరేటర్‌గా పనిచేశారు. అతడి తండ్రి వినోద్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. స్థానిక ఉద్యమకారుడైన నోరాన్హా, అభిషేక్‌ల మధ్య కొంతకాలంగా వ్యక్తిగతవైరం ఉంది. ఈ క్రమంలో ముంబైలోని బొరివిల్లీ ప్రాంతంలోని ఐసి కాలనీ అభివృద్ధి పనుల కోసం మాట్లాడుకోవడానికి నోరాన్హా తన కార్యాలయానికి అభిషేక్‌ను ఆహ్వానించాడు. అక్కడికి వెళ్లిన అభిషేక్ ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా, నిందితుడు తుపాకీతో కాల్పులు జరిపాడు. పొట్టలో, భుజంలోకి తూటాలు దూసుకెళ్లడంతో బాధితుడు కుప్పకూలాడు. గమనించిన స్థానికులు అభిషేక్‌ను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం నోరాన్హా తనని తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాల్పులఘటన అంతా ఫేస్‌బుక్ లైవ్‌లో రికార్డుఅయింది. ఈ ఘటనపై సిఎం ఏక్‌నాథ్‌శిండే విచారణకుఆదేశించగా, ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎంపి సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో శాంతిభద్రతలు కరవయ్యాయని మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే విమర్శించారు. ఇటువంటి ఘటనే ఇటీవల మహారాష్ట్రలో చోటుచేసుకుంది. శివసేన నేతపై పోలీసుకార్యాలయంలోనే బిజెపిఎమ్మెల్యే కాల్పు లకు దిగిన సంగతి చర్చనీయాంశమైన విషయం విదితమే.

# హల్ద్వానీ హింసలో ఐదుగురు మృతి..250 మందికిపైగా గాయాలు



డెహ్రాడూన్, ఫిబ్రవరి 9: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో మదర్సా కూల్చివేత ఉద్రిక్తంగా మారింది. ఈ హింసలో అయిదుగురు మృతిచెందారు. మరో 250 మందికిపైగా గాయపడ్డారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు యత్నించారు. మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు, పోలీసులు యత్నించినప్పుడు మూక దాడి జరిగింది. దీంతో భారీగా హింస చెలరేగింది. ఘర్షణలో 50 మందికిపైగా పోలీసులు, మున్సిపల్ అధికారులు సహా సిబ్బంది గాయపడ్డారు. జర్నలిస్టులకు కూడా గాయాలయ్యాయి. రాళ్లు రువ్విన వారిపైకి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీస్ స్టేషన్ బయట వాహనాలకు నిప్పంటించడంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. కోర్టు ఆదేశాలతోనే కూల్చివేతకు అధికారులు వెళ్లారని తెలిపారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్, మాత్రమే పోలీసులతో ఘర్షణ పడ్డారని, హింసకు అదే కారణమని స్పష్టం చేశారు. శాంతిభద్రతను కాపాడేందుకు అదనంగా పోలీసులు, కేంద్రబలగాలను మోహరిస్తున్నామని, ప్రజలు శాంతిని పాటించాలని కోరారు. మదర్సా, నమాజ్ సైట్‌లను ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ పంకజ్ ఉపాధ్యాయ్ గతంలో మదర్సా సమీపంలోని మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. సీనియర్ అధికారులతో సిఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష నిర్వహించారు. హింసను నియంత్రించేందుకు కనిపిస్తే కాల్చివేత, కర్ఫ్యూ, ఉత్తర్వులను జారీచేశారు జిల్లా మెజిస్ట్రేట్. కర్ఫ్యూ విధించడంతో నగరంలోని దుకాణాలు, పాఠశాలలు మూసివేశారు. ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. మరోవైపు గాయపడిన వారికి సోబన్ సింగ్ జీనా హాస్పిటల్ లో ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. చాలా మందికి తల, ముఖానికే గాయాలైనట్లు తెలిపారు డాక్టర్లు. మదర్సా కూల్చివేతను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉత్తరాఖండ్ హైకోర్టు విచారణ చేపట్టింది. కానీ కోర్టు స్టే విధించడానికి నిరాకరించడంతో కూల్చివేత కొనసాగింది. ఈ కేసుపై ఈ నెల 14న మరోసారి హైకోర్టులో విచారణ జరగనుంది.



## ఇండో-పసిఫిక్‌లో మాల్దీవులు కీలక భాగస్వామి: అమెరికా

వాషింగ్టన్, ఫిబ్రవరి 9:ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మాల్దీవులు తమకు కీలక దేశమని అమెరికా పేర్కొంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ పిటిఐకి వెల్లడించింది. 'మాల్దీవులతో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అమెరికా కట్టుబడి ఉంది. స్వేచ్ఛాయుత, సురక్షితమైన ఇండో-పసిఫిక్‌లో ఆ దేశం కీలక భాగస్వామి' అని పేర్కొంది. గత నెల 29-31 తేదీల మధ్య అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి డొనాల్డ్ లూ మాల్దీవుల్లో పర్యటించారు. ఈ పర్యటన వివరాలను కోరగా అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఈ మేరకు సమాధానం వచ్చింది. తన పర్యటనలో భాగంగా లూ మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో భేటీ అయ్యారు. రక్షణ సహకారం, ఆర్థిక వృద్ధి, ప్రజాస్వామ్య పాలన వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ విషయాలను అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వివరిస్తూ, 'మాల్దీవుల్లో అమెరికా దౌత్య కార్యాలయం ఏర్పాటుపై వారు చర్చించుకున్నారు. అది ఇరు దేశాల భాగస్వామ్యాన్ని, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు' అని పేర్కొన్నారు. ఆ తర్వాత లూ అక్కడి పౌరసమాజ ప్రతినిధులు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యపాలన, పారదర్శకతపై చర్చలు జరిపారు. భారత్-మాల్దీవుల మధ్య దౌత్యఘర్షణ చోటు చేసుకున్న సమయంలో అమెరికా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం. తాజాగా భారత్ మాల్దీవుల్లోని సైనిక సిబ్బందిని వెనక్కి పిలిపించి, ఆ స్థానంలో సాంకేతిక సిబ్బందిని భర్తీ చేయాలని నిర్ణయించింది. మరోవైపు భారత్‌తో వివాదం కారణంగా ముయిజ్జుపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని అక్కడి సుప్రీంకోర్టు నిలిపివేసింది.

# 'చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించండి'..

### పిల్లల్ని కనాలంటూ జంటలకు సింగపూర్ ప్రధాని సందేశం



సింగపూర్, ఫిబ్రవరి 9: పిల్లల్ని కనేలా యువ జంటలను ప్రోత్సహిస్తూ సింగపూర్ ప్రధాన మంత్రి లీ సీన్ లూంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా నూతన సంవత్సరం సందర్భంగా సందేశం ఇచ్చారు. ఫిబ్రవరి 10న చైనా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టనుంది. రాశుల ప్రకారం ఇది వారికి డ్రాగన్ ఇయర్. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. చైనా మూలాలు ఉన్న కుటుంబాలు డ్రాగన్ నామ సంవత్సరంలో జన్మించిన పిల్లలను అదృష్టంగా భావిస్తుంటారు. దీనిని లీ సీన్ లూంగ్ తన సందేశంలో ప్రస్తావించారు. 'యువ జంటలు మీ కుటుంబంలోకి చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించడానికి ఇది మంచి సమయం. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది. కుటుంబ వ్యవస్థ, తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగ్గట్టుగా మా మద్దతును కొనసాగిస్తాం. అంతిమంగా సంతానం విషయంలో తమకున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జంటలు నిర్ణయం తీసుకుంటాయి. మాతృత్వంలో అంతులేని ఆనందాన్ని పొందుతారని నేను నమ్ముతున్నాను' అని లీ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 'కుటుంబ వ్యవస్థ మన సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైనది. కుటుంబాలు ఎలాంటి పరిస్థితుల్లో అయినా మనకు మద్దతు ఉంటాయి. వీటి ద్వారానే మన ఆకాంక్షలు, విలువలు ఒక తరం నుంచి మరొక తరానికి అందుతాయి. ఈ మొత్తంలో ముఖ్యమైన అంశం సంతానాన్ని కలిగి ఉండడం. పిల్లల్ని ఈ ప్రపంచంలోకి తీసుకురావడం, వారి ఎదుగుదలను చూడడం కంటే మించిన ఆనందం తల్లిదండ్రులకు ఇంకేమీ ఉండదు. నా మాదిరిగా తాతలు ఆ సంతోషంలో భాగమవుతారు. పిల్లల్ని పెంచడంలో మేం తల్లిదండ్రులకు సహకారం అందిస్తుంటాం' అని లీ తన అనుభవాలను వెల్లడించారు.

## ఎన్ని సమన్లు పంపితే అన్ని పాఠశాలలు ఓపెన్ చేస్తా:కేజ్రీవాల్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఢిల్లీలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తేల్చి చెప్పారు. దర్యాప్తు సంస్థలు తనకు ఎన్ని సమన్లు పంపాయో ఢిల్లీ నగరంలో అన్ని పాఠశాలలను తెరుస్తానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని మయూర్ విహార్ ఫేజ్3లో ప్రభుత్వ పాఠశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు. బిజెపి దేశానికి అతిపెద్ద ఉగ్రవాదిగా మారిందన్నారు. కేంద్రం పరిధిలోని అన్ని దర్యాప్తు సంస్థలన్నింటినీ తనపైకి బిజెపి ప్రభుత్వం ఉసిగొల్పుతుందన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించి, పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చాలా అద్భుతమైన పాఠశాలలను ప్రారంభించాము. ఇటీవల అనేక కొత్త పాఠశాలలు ప్రారంభించామని గుర్తు చేశారు. వీటిలో 1.5 లక్షల మంది పిల్లలకు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు.

# ఐఎఫ్ఎస్ అధికారి ఇంట్లో కోట్ల కొద్దీ నోట్లు

**డబ్బు లెక్కించే మెషిన్లు చూసి షాకైన అధికారులు!**



డెహ్రాడూన్, ఫిబ్రవరి 9: ఇడి సోదాల్లో అవినీతి అధికారి భాగోతం బట్టబయలైంది. అవినీతికి పాల్పడి అడ్డగోలుగా సంపాదించిన అతడి ఆస్తుల చిట్టా చూసి ఇడి అధికారులే నివ్వెరపోయారు. కోట్లకొద్దీ కరెన్సీ కట్టలు, కోట్లాది విలువచేసే నగలు, విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరాఖండ్‌కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి సుశాంత్ పట్నాయక్ నివాసంలో పక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సమయంలో రూ.4.5 కోట్ల నగదు, మరో రూ.34 కోట్ల విలువైన నగలు, పత్రాలు బయటపడ్డాయి. హరిద్వార్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి సుశాంత్ పట్నాయక్ అటవీ భూముల కుంభకోణంలో నిందితుడిగా ఉన్నారు. మనీల్యాండరింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలపై కెనాల్ రోడ్‌లోని ఆయన నివాసంలో తనిఖీలు చేపట్టింది. ఆయన ఇంట్లో ఏకంగా డబ్బు లెక్కించే మెషిన్లు చూసి ఇడి అధికారులు విస్తుపోయారు. ఎన్వలప్ కవర్లలో కొంత నగదు పెట్టి, వాటిపై కొందరు ఐఎఫ్ఎస్, రేంజర్ స్థాయి అధికారుల పేర్లు రాసి ఉండటం ఇసి గుర్తించింది. త్వరలోనే వారిని కూడా విచారిస్తామని తెలిపింది. కాంగ్రెస్‌నేత, మాజీ మంత్రి హరక్‌సింగ్ నివాసంతో పాటు ఢిల్లీ, ఉత్త రాఖండ్ సహా దేశవ్యాప్తంగా 16 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టినట్లు ఇడి వెల్లడించింది. సుశాంత్ పట్నా యక్ నివాసంలో భారీగా నగదు పట్టుబడిన విషయంతెలియగానే ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు.

# జగన్ విధ్వంసకర ఆర్థిక విధానాలతో రాష్ట్రం సర్వనాశనం



## - బడ్జెట్ కేటాయింపులకు విలువ లేదు
## - ఆర్బీఐ నుంచి తీసుకున్న తాత్కాలిక అప్పులు రూ.1,18,039 కోట్లు ఏమయ్యాయి? - మాజీ మంత్రి 'యనమల'

**అమరావతి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాడ్ డెట్, హై కరెప్షన్, ఇన్‌ఫ్లేషన్, హై అన్ ఎంప్లాయిమెంట్, హై డెఫిసిట్స్, సిస్టమ్స్ కొలాప్స్ అనే ఆరు విధ్వంసకర ఆర్థిక విధానాలతో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,ఆర్థికశాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి దోపిడీలో భాగంగా రాష్ట్రంలోని సహజవనరులను ఇష్టానుసారం దోచుకున్నారని దుయ్యబట్టారు.. జగన్‌రెడ్డి ఐదేళ్లలోరూ.6లక్షల కోట్లు దోచుకున్నారని, 2-3శాతం కంటేఎక్కువ ఉండకూడని ద్రవ్యోల్బణం నేడు రాష్ట్రంలో 8.5శాతంగా ఉందన్నారు.. రాష్ట్రంలో పట్టభద్రుల నిరుద్యోగిత 24శాతం, 2018 -19లోరూ.35,467గా ఉన్న ద్రవ్యలోటు 2022-23కి రూ,52,508 కోట్లకు చేరుకుందన్నారు. 2018-19లో రూ.13,899గా రెవెన్యూలోటు 2022-23 నాటికి రూ.43,487 కోట్లకు చేరుకుందన్నారు. రెవెన్యూ లోటు టిడిపి హయాంలో మొత్తం రెవెన్యూ రాబడుల్లో 12.12శాతం ఉంటే నేడుఅది 28శాతం అన్నారు. ఇది టిడిపి హయాంలో కంటే రెండు రెట్లు కన్నా అధికమన్నారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిపై అసెంబ్లీ సాక్షిగా చేదు నిజాలను దాచిపెట్టి రాష్ట్రలను మసిపూసి మారేడు కాయ చేయాలని వైకాపా ప్రభుత్వం చూస్తోందన్నారు.. జగన్‌రెడ్డిపాలనలో అసెంబ్లీ నుంచి అనుమతి పొందిన పద్దులకు విలువ లేకుండా చేశారన్నారు. అసెంబ్లీకి చెప్పేదొకటి, చేసిది మరరొకటిగా ఐదేళ్లపాలన సాగిందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి శాసనసభకు చెప్పి తెచ్చిన అప్పులన్నీ సైతం మంత్రి 'బుగ్గన' దాచిపెట్టారన్నారు. ఇవికాక ఏడాదికి లక్ష కోట్లకు పైగా బడ్జెటేతర అప్పులు తెచ్చారన్నారు. ఈ లెక్కన ఐదేళ్లలో రూ.5లక్షల కోట్లు కేవలం బడ్జెటేతర అప్పులే ఉన్నాయని తెలిపారు.

**బడ్జెట్ ప్రసంగాన్ని అబద్ధాల తేనెతుట్టెలా తియ్యగా పలికారు:** ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ ప్రసంగం అబద్ధాల తేనెతుట్టెలా తియ్యగా పలికారన్నారు. 2022-23 ఏడాది రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం ఆర్‌బిఐ నుంచి తెచ్చి తాత్కాలిక అప్పులతోనే నడిపిందన్నారు.. ఏడాదిలో 365 రోజుల్లో 24 రోజులు తప్ప మొత్తం ఏడాది చేబదుళ్లతోనే గడిచిందన్నారు.. ఓడీ 152 రోజులు తీసుకున్నారని, ఈ విధంగా ఆర్‌బిఐ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రూ.1,18,039 కోట్లు ఏంచేశారో? రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. జగన్‌రెడినడ పాలన మొదలైన ఏడాది నుంచి చివరి ఏడాది వరకు ఏడాదికి లక్ష కోట్లకు చొప్పున ఐదేళ్లలో రూ.5లక్షల కోట్లు కార్పొరేషన్ రుణాలు తీసుకున్నారని, ఈ అప్పులను ఎక్కడ ఖర్చుచేశారో 'కాగ్'కు సైతం చెప్పలేదన్నారు.. జగన్‌రెడ్డి ప్రభుత్వ అప్పులపై కేంద్రం, ఆర్‌బిఐ హెచ్చరించిందని యనమల గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పులు ఇచ్చేటపుడు జాగ్రత్త ఉండాలని ఆర్‌బిఐ బ్యాంకులను హెచ్చరించిందన్నారు.

# ఏర్పేడులోని తిరుపతి ఐఐటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి! :జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** కేంద్ర విద్యాసంస్థ తిరుపతి ఐఐటిని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడులో ఏర్పాటు చేసారు. ఈ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు.ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఐఐటిలో ఇంకా పనులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ శుక్రవారం అధికారులతో సమీక్షించారు. పనులకు ఎందుకు ఆలస్యం జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఈ ఐఐటికి సంబంధించిన ఫైలును ఆయన పరిశీలించారు.జిల్లాకలెక్టర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలసి ఐఐటి డీన్,ప్లానింగ్,ఇన్‌ఫ్రాస్టక్చర్ మురళీకృష్ణ, డెప్యూటీ రిజిస్ట్రార్ చమన్ మెహతా, ఇఇ సివిల్ చైతన్యతో కలసి సమీక్షించారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన పనులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? నిధుల కొరత ఏమైనా ఉందా? అని వాకబు చేసారు. అయితే ఈ విద్యాసంవత్సరానికి పనులు పూర్తి చేసి దేశంలోనే ఓ మంచి విద్యాసంస్థగా పేరు గడించుటకు ఐఐటి నిర్వాహాకులు కృషి చేయాలన్నారు. జాతీయ రహదారులకు, ఆర్‌అండ్‌బి సంబంధించిన కూడలి ఏర్పాటుకు డిజైన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంత పెద్ద సంస్థ ఉంటే ఇక్కడ బస్‌స్టాప్ లేకపోవటం శోచనీయం అన్నారు. అయితే ఇక్కడ బస్ స్టాప్ ఏర్పాటుకు ఎన్ హెచ్ వారు క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఇప్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఇక మంచినీరు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు మంచినీరుఅందించే అంశానికి సంబంధించి ఆర్‌డబ్ల్యు ఎస్ శాఖ వారు దృష్టిపెట్టి శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించి అంచనా ప్రతిపాదనలు చేయాలని సూచించారు. విద్యుత్ సంబంధిత అంశాలకు సంబంధించి వారం లోపల పక్కా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆర్‌టిసి అధికారులు ఐఐటి వద్ద బస్సులు నిలిపే విధంగా ఆదేశాలు జారి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



ఐఐటికి సంబంధించి సమీక్షిస్తున్న కలెక్టర్

**కొన్ని బాధ్యతలు తీసుకోండి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన రెండు పెద్ద విద్యాసంస్థలు ఉన్నాయి. ఇక్కడి విద్యాసంస్థలు విద్యతో పాటు ఈ ప్రాంతాల అభివృద్ధికి కొన్ని బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, గార్బేజ్ డిస్పోజల్ విధానాన్ని ఏర్పాటుకు సంబంధించి ఐఐటి ప్రణాళికలు రూపొందించుకొని సమాజానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్‌కు ఐఐటికి సంబంధించిన విజువల్స్‌ను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను చూపారు.ఈ సమావేశంలో ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, ఎస్‌ఇలు కృష్ణారెడ్డి (విద్యుత్)విజయకుమార్(ఆర్‌డబ్ల్యుయస్) ఐఐటి సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యాడికిలో తల్లీ కూతుళ్ల దారుణ హత్య!

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరీ కాలనీలో తల్లీ, కూతుళ్ల దారుణ హత్యకు గురైన సంఘటన ఒకరోజు ఆలస్యంగా శుక్రవారం వెలుగు చూసింది. స్థానికులు, బంధువులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడుకు చెందిన రామకృష్ణతో యాడికిలోని చిన్నవేపమాను వీధికి చెందిన చంద్రావతికి 2018లో వారి కుటుంబ పెద్దలు వివాహం చేశారు. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మగ్గం నేస్తూ జీవనం చేస్తున్న వీరి కుటుంబం ఏడాది కిందట యాడికిలోని చౌడేశ్వరీ కాలనీకి వచ్చి స్థిరపడింది. చంద్రావతి పుట్టిళ్లు యాడికే కావడం, రామకృష్ణ సోదరి కూడా యాడికిలోనే స్థిరపడటంతో బంధువుల మధ్యనే జీవనం చేస్తూ ఉండేవారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం రామకృష్ణ తన బావమరిదికి చరవాణి ద్వారా "తన భార్య చంద్రావతిని, కూతురు చంద్రికను ఆసుపత్రికి తీసుకొని పోతున్నట్లు, పాఠశాలలో ఉన్న పెద్ద కూతురును వారి ఇంటికి తీసుకొని పొమ్మన్ని సమాచారమిచ్చాడు.. దీంతో 4 ఏళ్ల పెద్ద కూతురును వారి ఇంటికి పిలుచుకొని పోయారు. తన భార్యతో గొడవపడి వచ్చానని, ఈ రాత్రికి ఇక్కడే పడుకుంటానని తన సోదరి ఇంటిలో గురువారం రాత్రి పడుకొని శుక్రవారం తెల్లవారుజామున లేచి రామకృష్ణ కనిపించకుండా పోయాడు. శుక్రవారం మధ్యాహ్నం వరకు రామకృష్ణ చరవాణి పనిచేయకపోవడం, ఇంటి తలుపులు తెరవకపోవడంతో రామకృష్ణ బంధువులు యాడికి పోలీసు స్టేషన్‌లో మౌఖిక ఫిర్యాదు చేశారు. కనిపించకుండా పోయిన రామకృష్ణ చరవాణికి సంబంధించిన పెట్టె తీసుకొని వస్తే ఐఈఎంఐ ద్వారా 'టవర్ లొకేషన్ల పెడతామని పోలీసులు తెలపడంతో దాని కోసం బంధువులు ఇంటి తలుపులు బలవంతంగా తీశారు. దీంతో విగతజీవిగా మారిన చంద్రావతి, బియ్యం సంచి మృతదేహంపైన ఉంచిన 9 నెలల చిన్నారి చంద్రిక వారికి కనిపించారు. బంధువులతో సమాచారం అందుకున్న సీఐ నాగార్జునరెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. తల్లి, కూతుళ్లిద్దరినీ దిండుతో నులిమి ఊపిరి ఆపేయడంతో మరణించినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను తాడిపత్రి ఆసుపత్రికి తరలింపజేశారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ దారుణాన్ని తలచుకొని యాడికి పట్టణం కలవరపాటుకు గురైంది.



భార్య చంద్రావతి, కూతురు చంద్రికలతో రామకృష్ణ (ఫైల్‌ఫొటో)

# నేను విన్నాను.. నేనున్నాను అంటూ నిరుద్యోగులను మరిచారు

## - శాసనమండలిలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆసక్తికర ప్రసంగం!



**కుప్పం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై శాసనమండలిలో జరిగిన చర్చలో తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ తన తొలి ప్రసంగం ఆసక్తికరంగా కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు అన్యాయం జరిగిందన్నారు. సిఎం వైఎస్ జగన్ తన పాదయాత్రలో నిరుద్యోగయువత కష్టాలు చెబితే నేను విన్నాను..నేను ఉన్నాను అని పేర్కొన్నారన్నారు. ప్రతి జనవరిలో జాబ్ కేలండర్, 2.5లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, మెగా డిఎస్సీ ప్రకటిస్తామని హామీలిచ్చారన్నారు. అధికారంలో వచ్చాక సిఎం జగన్ నిరుద్యోగుల సమస్యనే మరచిపోయారన్నారు. ప్రశ్నించి నిరసన తెలిపిన వారిపై పోలీసు కేసులు నమోదు చేయించి జైళ్లలో కుక్కారన్నారు. ప్రభుత్వం అనేది రెండు రంగాల్లో ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు కల్పించాల్సి ఉండగా జాబ్ కేలండర్ ప్రకటించలేదన్నారు. ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు తేకపోగా ఉన్న పరిశ్రమలు పారిపోయే స్థితికి చేరిందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు సిఎంగా ఉన్నపుడు ఆటోమొబైల్ రంగంలో అనంతపురం, ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తిరుపతి, ఐటి, ఫైనాన్స్ రంగంలో వైజాగ్‌ను హబ్‌గా మార్చారన్నారు. గతేడాది అనంతపురం కియో మోటార్ సంస్థ కారు ఉత్తమ అమ్మకాల అవార్డు సాధించిందన్నారు. ఒక్క కియాతోనే 2800కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తోందన్నారు.వేలాదిమందికి అక్కడ ఉపాధి లభించిందన్నారు. 17 కియా అనుబంధ సంస్థలకు భూములు అడిగితే అప్పగించపోవడంతో వేలమందికి ఉద్యోగాలు లభించే అవకాశం కోల్పోయామన్నారు. కర్ణాటక సరిహద్దుల్లో కియా అనుబంధ సంస్థలు ఏర్పాటయ్యాయన్నారు.

కందుకూరు సమీపంలో రామాయపట్నం పోర్ట్, ఏషియన్ బల్క్‌వన్ పేపర్ మిల్స్‌ను దేశంలోనే ఎఫ్‌డిఐ రంగంలో అతిపెద్ద పరిశ్రమ ఏర్పాటుకు 24వేల కోట్లతో శంకుస్థాపన చేశారన్నారు.

వర్షాభావం తక్కువగా ఉండే ఈ ప్రాంతంలో జామాయిల్,సుబాబుల్ ప ంటలు సాగు చేసే రైతులు నష్టపోతున్న నేపథ్యంలో ఇక ్కడ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో చంద్రబాబునాయుడు పరిశ్రమను తీసుకొచ్చారన్నారు. అయితే అక్కడి నేతల గొంతెమ్మ కోర్కెలు తీర్చలేక ఆ పరిశ్రమ మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి తరలివెళ్లిందన్నారు. గత తెదేపా హయాంలో 6లక్షల మంది నిరుద్యోగులకు తాము నిరుద్యోగ భృతి కల్పిస్తే వైకాపా ప్రభుత్వం నిలిపేసిందన్నారు.

# ముగ్గురు సమాచార కమిషనర్ల ఎంపిక?

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త ప్రతినిధి :**రాష్ట్ర సమాచార కమిషనర్లుగా రెహనా బేగం,సరిత,ఉదయ్‌కుమార్ రెడ్డిలను నియమించనున్నట్లు సమాచారం.ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన గురువారం జరిగిన కమిటీ సమావేశంలో ఈ ముగ్గుర్నీ ఎంపిక చేసినట్లు వైకాంగ్రెస్‌పార్టీ వర్గాలు తెలిపాయి.గవర్నర్ ఆమోదము ద్ర వేయాల్సి ఉన్నందున అధికారికంగా పేర్లు వెల్లడించలేదు. అయితే ఈ అంశానికి సంబంధించి నిన్నటి ఏపీ సాధారణ పరిపాలనాశాఖ స్పష్టత ఇవ్వలేదు.ఈ అంశంలో సమావేశం సైతం ముందు ప్రకటించినట్లు నిర్దేశిత సమయానికి జరిగినట్లు స్పష్టత లేని పరిస్థితి ఇదే క్రమంలో సమాచార కమిషనర్ల ఎంపిక కమిటీ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు హాజరు కాలలేదు.గురువారం తాను ముందే నిర్ణయించుకున్న పనుల్లో తీరిక లేకుండా ఉన్నందున రాలేనని,సమావేశం వాయిదా వేయాలని ప్రభుత్వానికి ఆయన బుధవారం లేఖ రాశారు.ఒకటి రెండు రోజుల ముందు సమాచారం ఇచ్చి,సమావేశానికి రమ్మనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.అయినా పట్టించుకోని ప్రభుత్వం కమిటీ సభ్యుడైన ప్రధాన ప్రతిపక్ష నేత లేకుండానే పూర్తి చేసేసినట్లు సమాచారం.


# వివాదాస్పదమైన వరసిద్ధి వినాయక గ్రంధావిష్కరణ

## - ఆలయ చైర్మన్, ఇఓ తీరుపై ఉభయదారుల మండిపాటు

**కాణిపాకం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ప్రాశస్థం, స్వామివారి పూజా విధానముపై విజయవాడకు చెందిన లక్ష్మీ సీతారాంజనేయులు శర్మ రచించిన "శ్రీవరసిద్ధి వినాయక వైభవం,ఉపాసన విధానము" గ్రంధం ఆవిష్కరణ స్థానికంగా వివాదాస్పదమైంది. చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవ రసిద్ధి వినాయకస్వామివారి ఆలయంకు వెయ్యేళ్ళ చరిత్ర వుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుమల తర్వాత కాణిపాకం ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ రాష్ట్రంలోనే ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. ఆలయ దర్శనార్థం రాష్ట్రం నుండే కాకుండా దేశ నలుమూలల నుండి ప్రతి రోజూ వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. సత్య ప్రమాణాలకు నెలవుగా వుంటూ వెయ్యేళ్ళ చరిత్ర కలిగిన కాణిపాకం ఆలయానికి సంభందించి పూర్వీకుల కాలం నుండి ఒక స్థలపురాణం ప్రచారంలో వుంది. ఈమేరకు స్వామివారు స్వయం భువుగా ఉద్భవించారు. స్వామివారి మహత్యం ఏమిటి? కోరివచ్చే భక్తులను ఏవిధంగా కటాక్షిస్తారు? అనేవిషయాలపై స్థల పురాణం వాడుకలో వుంది. ఈమేరకు స్వామివారిపై వున్న భక్తి ఆలయ చరిత్ర, స్థల పురాణంపై ఎనలేని భక్తి విశ్వాసాలతోనే నేడు అసంఖ్యాకంగా భక్తులు స్వామివారి దర్శనార్థం వస్తున్నారు. నేడు రాష్ట్రంలోనే ప్రముఖ ఆలయంగా వెలు గొందుతున్న ఆలయ అభివృద్ధి వెనుక ఆలయ పరిసరాలకు చెందిన 14 గ్రామాల ఉభయదారుల కృషి ఎంతో వుందని చెప్పవచ్చు. గత మూడు నాలుగు దశాబ్దాల క్రితం వరకు దూపదీప నైవేద్యాలకు సైతం ఇబ్బందికర పరిస్థితులు వున్న సమయంలో కాణిపాకం పరిసర గ్రామాలకు చెందిన 14 గ్రామాలకు చెందిన వివిధ కులాలకు చెందిన వారు ఉభయదారులుగా వుంటూ ఆలయ నిర్వహణ బాధ్యతలు కొనసాగిస్తూ వచ్చారు.. అలాగే ఎన్నో ఏళ్ల నుండి ప్రతి ఏటా 21 రోజుల పాటు స్వామివారికి బ్రహ్మోత్స వాలను తమ సొంత నిధులతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి గత కొంత కాలంగా వేగంగా జరుగుతోంది. ఈఆలయ అభివృద్ధి వెనుక ఆలయ ఉభయదారులు కృషి ఎనలేనిది. ఆలయ అభివృద్ధి కోసం ఆలయ చుట్టుపక్కల వున్న రైతులు ఎంతో విలువైన భూమిని, చుట్టుపక్కన వున్న నివాసిత గృహాలను స్వామివారిపై వున్న భక్తితో అతి తక్కువ ధరకు దేవస్థానంకు అందజేశారు. ఈవిధంగా ఆలయ అభివృద్ధిలో ఉభయదారులు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. దీనితో దేవస్థానం అధికారులు, గత పాలకమండలి ఛైర్మన్‌లు ఉభయదారుల వ్యవస్థకు గౌరవం, అధిక ప్రాధాన్యతనిచ్చి ఉభయదారుల సూచనలు సలహాల మేరకు ఆలయ పాలన, పూజా విధానాలను కొనసాగిస్తూ వచ్చారు. ఆలయానికి సంభందించి పూజా విధానాలు మొదలుకొని,ఆర్జిత సేవలు ప్రవేశపెట్టడం వంటి వాటిలో కూడా ఉభయదారుల సలహాలు సూచనలు పాటిస్తుండేవారు. అలాగే ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో ఉభయదారులను భాగస్వామ్యం చేస్తూ వచ్చారు. అయితే ప్రస్తుత దేవస్థానం అధికారులు ఉభయదారుల వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడం, వాటికి ఆలయ పాలకమండలి వంత పాడడం గ్రామస్థులు ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రస్తుత ఆలయ ఈఓ ఉభయదారుల వ్యవస్థను నిర్వీర్యం చేసేవిధంగానే ప్రతి పనిచేస్తున్నారని, ఉభయదారులకు కనీసప గౌరవ మర్యాదలు ఇవ్వడం లేదని ఉభయదారులు ఆరోపిస్తున్నారు. దీనితో ఆలయ ఈఓ చేపట్టే ప్రతి కార్యక్రమం స్థానికంగా వివాదాస్పదంగా తయారవుతోంది.

# రెండవసారి ముఖ్యమంత్రి జగనే

## - రాష్ట్రమంత్రి వేణుగోపాలకృష్ణ



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ వైసిపిని ఆదరించి ఓట్లేసి సిఎంగా జగన్‌ను చూస్తారని రాష్ట్రసమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలేగాక నవరత్నాల్లో పథకాలకంటే అదనంగా సంక్షేమపథకాలు అమలుచేసిన ఘనత జగన్‌దేనన్నారు. శుక్రవారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# చంద్రబాబు ఆలోచనలు ఎప్పుడూ ప్రజల బాగోగుల గురించే : నారా భువనేశ్వరి



దివంగత మల్లిఖార్జున కుటుంబానికి ఆర్థిక చేయూతను అందిస్తున్న భువనేశ్వరి

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో దుష్టపాలన అంతం కానున్నదని విపక్షనేత చంద్రబాబుసతీమణి నారా భువనేశ్వరి అన్నారు. ప్రజలు ఎప్పుడు జగన్‌ను గద్దె దించాలా ? అని ఎదురు చూస్తున్నారన్నారు.జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మంచి విజయాన్ని సాధిస్తోందన్నారు.టీడీపీ,జనసేన కూటమికి జనం అధికారాన్ని ఇస్తారన్నారు.నిజం గెలవాలి యాత్రలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజవర్గంలోని చందర్లపాడు మండలం కోనాయపాలెంలో ఆమె పర్యటించారు. తెతేపా అధినేత చంద్రబాబు ఆలోచనలు ఎప్పుడూ ప్రజల బాగోగు గురించేనని చంద్రబాబు అరెస్టుతో మనస్తాపానికి గురై గుండె పోటుతో మృతి చెందిన వనపర్తి మల్లికార్జున కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లికార్జున చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయన్ని అందజేశారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై మృతి చెందిన వారిలో ఇప్పటివరకు 60 కుటుంబాలను పరామర్శించానని భువనేశ్వరి తెలిపారు.

# ఎపిలో సంక్షేమ కార్యక్రమాలు భేష్

## - ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్

**విజయవాడ ఫిబ్రవరి 09 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అద్భుతమని ఢిల్లీ నేషనల్ డిఫెన్సు కళాశాల సీనియర్ డైరెక్టింగ్ స్టాఫ్, ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్ గుప్త పేర్కొన్నారు. ఢిల్లీలోని నేషనల్ డిఫెన్సు కళాశాలకు చెందిన సుమారు 20 మంది ప్రతినిధులతో కూడిన బృందం మనీష్ కుమార్ నేతృత్వంలో రాష్ట్రంలో పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా శుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో కొంత మంది రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ డిఫెన్సు కళాశాల ఫ్యాకల్టీ మరియు కోర్సు సభ్యులతో కలిసి రెండు రోజులుగా విశాఖపట్నం, అరకు తదితర ప్రాంతాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య, మహిళా, రైతు సంక్షేమం పరంగా అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం తోపటు అక్కడి ప్రజలతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఎన్డిసి బృందం దేశంలో వివిధ రాష్ట్రాలు పర్యటించి అక్కడ ఆయా రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వివిధ సంక్షేమ పథకాలు అమలులో మిగతా రాష్ట్రాల కంటే చాలా ముందంజలో ఉందని కొనియాడారు. తమ పర్యటనకు తోడ్పాటును అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి అన్ని విధాలా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు మనీష్ కుమార్ గుప్త చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్య, మహిళా, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని వివరించారు. అదే విధంగా ప్రాథమిక విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా విద్యా, వైద్య, పరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పర్చేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నట్టు ఎన్డిసి బృందానికి వివరించారు. అంతేగాక పేద ప్రజల సంక్షేమానికి గతంలో పలు వినూత్న కార్యక్రమాలు, పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అంతకు ముందు రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా విద్యాపరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇటీవల కాలంలో చేపట్టిన చర్యలు ఆంగ్ల విద్యాబోధన ఐబి జాయింట్ సర్టిఫికేషన్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జిఇఆర్) వృద్ధికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై ఎన్డిసి బృందానికి వివరించార. ఏపీ ట్రాన్సు కో సియండి కెవిఎస్ చక్రధఱ బాబు రాష్ట్రంలో ఇంధన శాఖ అంశాలపై వివరిస్తూ రిలయబుల్ విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమాం

# నేటి నుండి మాఘమాసం ప్రత్యేక పూజలు

## - దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో మాఘమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11, 16, 18, 24, 25, మార్చి 3, 6. 10 తేదీల్లో సూర్యోపాసన ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 14న శ్రీపంచమి సందర ్భంగా 16వ తేదీ శుక్రవారం రథసప్తమి, 24వ తేదీ మాఘమాసం పూర్ణిమ, మార్చి 6న మాఘబహుళ ఏకాదశి తిథుల్లో కూడా సూర్యోపాసన ఉదయం 8 గంటలకు వుంటుందని , భక్తులు రు.1000 టికెట్టుపై దంపతులు పాల్గొనాలని, ఈ పూజల్లో పాల్గొన్న వారికి శేషవస్త్రము, రవిక, శ్రీ చక్రలడ్డూ, గోధుమ పొంగలి ప్రసాదంగా అందిస్తామన్నారు.

**- వసంత పంచమిన శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ:** ఈనెల 14వ తేదీన శ్రీ పంచమి సందర్భంగా వాగ్దేవి అయిన సరస్వతి దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులను అభయ ప్రధానం చేస్తుందని ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. మూలమూర్తితో ఉత్స వ మూర్తికి కూడా శ్రీ సరస్వతి మాత అలంకారం చేస్తామన్నారు. చిన్నరాజగోపురం వద్ద శ్రీ లక్ష్మీగణపతి స్వామివారి ఆలయం వద్ద శ్రీ పంచమి సందర్భంగా సరస్వతి మంత్ర హననము నిర్వర్తిస్తామని, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఇఓ పేర్కొన్నారు. శ్రీ పంచమి రోజున స్కూల్, కాలేజి యూనిఫాంలో వచ్చిన విద్యార్థులకు వారి గుర్తింపు కార్డును చూసి దుర్గమ్మ దర్శనం అర్జున వీధిగుండా అనుమతిస్తామన్నారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయం వద్ద శ్రీ సరస్వతి అమ్మవారి రక్షాకంకణధారణ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందజేయబోయే పెన్నులను అందించే దాతలు 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆలయ కార్యాలయం నందు సంప్రదించాలన్నారు.



కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

- దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం దుర్గమ్మ ను దర్శించుకోటానికి భక్తజనం పెద్దఎత్తున తరలివచ్చారు. శుక్రవారం సందర్భంగా ఆలయంలో నిర్వహించే సుప్రభాతసేవ, లక్షకుంకుమ పూజలు, చండీహోమం, శ్రీచక్రనవఋార్చన, శాంతికళ్యాణం, ఖడ్గమాలార్చన, పంచహారతులు తదితర కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొన్ని దుర్గమ్మను సేవించుకున్నారు. ధర్మపథంలో భాగంగా శుక్రవారం పలువురు చిన్నారులు ప్రదరి ్శంచిన నృత్యవిన్యాసాలు భక్తులను అలరించాయి. విజయవాడకు చెందిన హనుమాన్ నృత్య కళానిలయంకు చెందిన కె శ్రీనివాస్ నేతృత్వంలో ఉమాభారతి కవిష్య, కె హర్షిణి, కె విద్యా, ఎం నిత్యశ్రీ, తన్విత, శ్రీవల్లి తదితరులు దుర్గమ్మకు నీరాజనాలు పలుకుతూ అందించిన కీర్తనలకనుగుణంగా నృత్య నీరాజనాలందించారు. భక్తులను అలరించారు.

# వచ్చేఎన్నికల కురుక్షేత్రంలో టిడిపిదే గెలుపు: భువనేశ్వరి


శుక్రవారం 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా నందిగామలో మాట్లాడుతున్న భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని టిడిపి అధినేత నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. నిజం గెలవాలి.. పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో పర్యటించారు.. ఈసందర్భంగా భువనేశ్వరి మాట్లాడారు.. టిడిపిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగాఉన్నారని తెలిపారు.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా టిడిపి గెలుపును అడ్డుకోలేరని పేర్కొన్నారు. జగన్ పన్నిన కుట్రల్లో భాగంగానే చంద్రబాబుపై కేసులుపెట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక పలువురుకార్యకర్తలు మృతిచెందటం బాధాకరమన్నారు. మృతిచెందిన కార్య కర్తలకుటుంబాలను పరా మర్శించటంతో పాటు ఆదుకోవాలని జైల్లో ఉన్నపుడు చంద్రబాబు తనతో చెప్పారని భువనేశ్వరి అన్నారు. . బిడ్డల్లాంటి కార్యకర్తలను ఆదుకోవటం తన కర్తవ్యమన్నారు.. అందులో భాగంగానే మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటున్నానని తెలిపారు. ఇప్పటికారా 90 కుటుంబాలను పరామర్శించానని తెలిపారు.

చంద్రబాబు ప్రజల మనిషి అని , ఆయన ధ్యాస అంతా ప్రజలు,కార్యకర్తలే అని అన్నారు. నిరంతరం కార్యకర్తల గురించి పరితపిస్తుంటారని, చంద్రబాబును కార్యకర్తల నుంచిఏ శక్తి వేరుచేయలేదన్నారు. తమకుటుంబం కష్టాల్లో ఉన్నపుడు రాష్ట్ర ప్రజలు అండగా నిలబడి చూపిన అభిమానం ఎపుడూ మరువలేనని అన్నారు. తమ కుటుంబం కోసం నిలబడిన ప్రతి ఒక్కరికీ రుణపడిఉంటామని భువనేశ్వరి అన్నారు.



భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట

# వచ్చే 14 నెలల్లో షార్ నుంచి 30 ప్రయోగాలు

## ఇందులో 7 గగన్‌యాన్‌కు సంబంధించినవే

## ప్రైవేట్ సంస్థల ప్రయోగాలు మరో 7

## ఇన్‌స్పేస్ మేనిఫెస్టో వెల్లడి

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలతో శ్రీహరికోట మరింత హుషార్ కానుంది. వచ్చే 14 నెలల్లో ఏకంగా 30 రాకెట్ ప్రయోగాలు ఇక్కడి నుంచి జరగనున్నాయి. ఈ మేరకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన ఇన్‌స్పేస్ వెల్లడించింది. తన మేనిఫెస్టోలో భవిష్యత్ ప్రయోగాల గురించి ఇన్‌స్పేస్ స్పష్టం చేసింది. అతి త్వరలోనే ఏడు గగన్‌యాన్‌కు సంబంధించిన ప్రయోగాలు జరుగుతాయని ఇన్‌స్పేస్ అధికారులు తెలిపారు. స్కైరూట్, అగ్నికుల్ వంటి ప్రైవేటు సంస్థల వారు కూడా మరో ఏడు ప్రయోగాలను చేపట్టనున్నారు. ఈ నెల 17న జీఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. మార్చిలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వి) 3ని ప్రయోగిస్తున్నారు. వీటితో పాటు మరిన్ని పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి, ఎల్విఎం3 వంటి ప్రయోగాలు షార్ నుంచి జరగనున్నాయి. అంతరిక్ష పరిశోధనలో ఇన్ని ఎక్కువ ప్రయోగాలు ఒకేసారి నిర్వహించడం ఇది తొలిసారి. ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక ప్రయోగాలు చేపట్టిన ఇస్రో ప్రస్తుతం కీలక ప్రయోగాలకు సిద్ధమైంది. త్వరలో జరగనున్న ప్రయోగాలతో అంతరిక్ష వాణిజ్య విభాగం ఇన్‌స్పేస్ కూడా ఇస్రోలాగా క్షణం తీరిక లేకుండా ఉంది. ప్రపంచంలో అంతరిక్ష ప్రయోగ కేంద్రాలు లేని పలు దేశాలకు చెందిన ఉపగ్రహాలను శ్రీహరికోటకు తరలించి ఇక్కడి నుంచే ప్రయోగాలు చేపడుతున్నారు. వీటికితోడు మన స్వదేశీ ఉపగ్రహాలు ఉండనే ఉన్నాయి. విభిన్న రాకెట్లు తయారు చేసుకునే అవకాశం, వాటిని ప్రయోగించడానికి అనుకూలమైన లాంచ్ ప్యాడ్లు మన తెలుగు నేల శ్రీహరికోటలో సిద్ధంగా ఉన్నాయి. దీనికితోడు రాకెట్ల అనుసంధాన భవనాలు కూడా ఇటీవల ఇక్కడ అందుబాటులోకి వచ్చాయి. ఇస్రోకు గుండెకాయలాగా మారిన శ్రీహరికోటలో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలతో శాస్త్రవేత్తలు బిజీబిజీగా గడుపుతున్నారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్‌స్పేస్) ధృవీకరించిన మేరకు పిఎస్ఎల్వి సి-59, పిఎస్ఎల్వి సి-60, పిఎస్ఎల్వి సి-61, పిఎస్ఎల్వి సి-62, పిఎస్ఎల్వి సి-63 రాకెట్ల ద్వారా వివిధ ఉపగ్రహాలను ప్రయోగిస్తారు. ఎస్ఎస్ఎల్వి డి-3తో పాటు ఎల్విఎం3 ఎం5, జిఎస్ఎల్వి ఎఫ్14, జిఎస్ఎల్వి ఎఫ్15, జిఎస్ఎల్వి ఎఫ్16, జిఎస్ఎల్వి ఎఫ్17 రాకెట్లు, ప్రైవేటు వారి అగ్నిబాణ్, విక్రమ్ తదితర ప్రయోగాలు జరపనున్నారు. వీటిలో కొన్ని గగన్‌యాన్ ప్రయోగానికి ముందు జరిగే ప్రయోగాలు ఉంటాయని ఆ తర్వాత మానవ సహిత ప్రయోగం శ్రీహరికోట నుంచి నిర్వహిస్తామని ఇన్‌స్పేస్ ప్రకటించింది. ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇస్రో కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. హైదరాబాద్‌లోను ఒక కార్యక్రమంలో పాల్గొని అక్కడి రాష్ట్ర ప్రభుత్వాధినేతలతో కూడా ఒప్పందం కుదుర్చుకున్నారు.

# ప్రజల దృష్టంతా అభివృద్ధి వైపే

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలోని ప్రజలంతా ఎవరు అభివృద్ధి పనులు బాగా చేశారు, ఎవరి కారణంగా తమ సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతున్నాయి అనే విషయాలపైనే దృష్టిసారించారని, అభివృద్ధికి చిరునామాగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం రూపుదిద్దుకుంటుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలువురు పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించే పనులను ప్రభుత్వం చేపట్టినట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన పాసింజర్ రైలు జగ్గయ్యపేటలో పట్టాలెక్కబోతుందన్నారు. మోటమర్రి విష్ణుపురం డబుల్ లైన్, మోటమర్రి వద్ద రైలు ఓవర్ రైలుకు రూ.1.746 కోట్ల అంచనా వ్యయానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించటం హర్షనీయమన్నారు. అలాగే కోటి రూపాయలతో హైవే బస్టాండ్, రూ.3.50 కోట్లతో టిటిడి కాళ్యాణ మండపం నిర్మాణంలో ఉన్నాయని, రూ.65 కోట్లతో కృష్ణానదిపై వంతెన నిర్మాణం, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రహదారుల నిర్మాణం జరుగనున్నాయని, రూ.14 కోట్లతో చిల్లకల్లు-జగ్గయ్యపేట రహదారిని నాలుగు లైన్లగా విస్తృత పర్చటం జరిగిందన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ఊరచెర్వు ఆధునీకరణ, సందరీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరి కొద్దికాలంలోనే పనులు పూర్తిఅవుతాయని, అక్కడే రూ.45 లక్షలతో ఫుట్‌పాత్ నిర్మాణం కూడా జరుగుతుందని, చెరువు రూపురేఖలు మార్చి బోటింగ్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ తదితర అన్ని రకాల వసతులను కల్పిస్తున్నామని అన్నారు. వైఎస్ఆర్‌సిపిలో చురుకైన కార్యకర్త, పార్టీకి విధేయుడైన అంభోజి కృష్ణ ప్రమాదంలో మృతి చెందటం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తంచేశారు. తాను అంత్యక్రియల్లో పాల్గొనటం జరిగిందని, అతని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కాగా కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, కెడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, తిరుమలగిరి ట్రస్టు ఛైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్, నాయకులు ఆకుల బాజీ, ఆవాల భవానీప్రసాదు, మంగు సాయిశర్మ, ఎక్సైడ్ బాషా తదితరులు పాల్గొన్నారు. యువతలో సమైక్యతా భావాలు, క్రీడా స్ఫూర్తి ఇనుమడింపజేసేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్‌డిపో క్రీడా మైదానంలో దివంగత సరా ్ధర్ సామినేని విశ్వనాధం-పద్మావతమ్మల మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. క్రీడల్లో రాణించే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.

## హైదరాబాద్-విజయవాడకు ప్రత్యామ్నాయ రైల్వే మార్గం

తెలంగాణాలో కీలకంగా ఉన్న మోటుమర్రి-విష్ణుపురం సింగిల్ రైల్వే లైన్(88.81 కి.మీ)ను డబుల్ లైనుగా విస్తరించనున్నారు. ప్రధానమంత్రి అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఈ పనుల అంచనా వ్యయం రూ.1,746.20 కోట్లు.ఈ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్-విజయవాడకు మరో ప్రత్యామ్నాయ మార్గంతో పాటు దగ్గరి దారవతుంది. ఈ డబ్లింగ్ ప్రాజెక్ట్‌లో మోటుమర్రి వద్ద 10.87 కి.మీ మేర రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు రానుంది. కింద ఒక రైలు వెళుతుంటే దానిపై వంతెన నుండి మరొకటి వెళుతుంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇలాంటిది విజయవాడలో ఒకటి ఉండగా,ఇది రెండోది అవుతుంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం కొనసాగేనా?

## ప్రస్తుతం కొనసాగుతున్న స్కూళ్లకే బడ్జెట్ కేటాయింపులు కోరిన విద్యాశాఖ

## రాష్ట్రంలో 28వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందజేసే పథకాన్ని గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రారంభించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని అయితే రాష్ట్రంలో ఉన్న 28,637 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని విడతల వారీగా ప్రారంభించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా మొదటి విడతలో 3700 పాఠశాలల్లో పథకాన్ని ప్రారంభించారు. అనంతరం విడతల వారీగా వచ్చే విద్యా సంవత్సరం 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యేలోపు అన్ని స్కూల్స్‌లో ప్రా రంభిం చాలని అనుకున్నా రు. ఈ పథకం ప్రారంభించిన అనంతరం నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్న అల్పాహారం పథకాన్ని మిగిలిన అన్ని స్కూల్స్‌లో అమలు చేస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. రేపు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖ కోరింది. అందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న 3700 స్కూల్స్‌లో అల్పాహారం పథకం కొనసాగించడం కోసం సుమారు రూ. 370 కోట్లు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు పంపించారు.

## మేడారం జాతరకు టిఎస్ఆర్టీసి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మేడారం మహా జాతరను పురస్కరించుకుని టీఎస్ఆర్టీసీ శుక్రవారం నుంచి ప్రత్యేక బస్సులను ప్రారంభించింది. ఈమేరకు ప్రతీ రోజూ మూడు ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ తెలిపారు. ఈ మూడు సూపర్ లగ్జరీ బస్సులు ఎంజీబీఎస్ నుంచి ఉదయం 6 గంటలకు 6.30 గంటలకు, జేబీఎస్ నుంచి ఉదయం 7 గంటలకు బయల్దేరుతాయని వివరించారు. ఈ బస్సులు ఉప్పల్, హన్మకొండ, వరంగల్ మీదుగా మేడారం చేరుకుంటాయని తిరిగి మేడారం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు, 2.30 గంటలకు, 3 గంటలకు బయల్దేరు తాయని తెలిపారు. కాగా, మేడారం ప్రత్యేక బస్సులకు పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.450లు చార్జీలుగా నిర్ణయించామని ఆర్ఎం శ్రీధర్ వివరించారు.

# ఉచిత బస్సు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై అసెంబ్లీలో రగడ

## కాంగ్రెస్ హామీలను 420 ఫీట్లలో పాతిపెట్టారు

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ప్రజాభవన్‌లో విన్నపాల స్వీకరణ

## ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు పది లక్షలు పరిహారం చెల్లించాలి: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ప్రసంగం అసెంబ్లీలో కాక రేపింది. బిఆర్ఎస్ వాళ్లు ఇంకా అధికా రంలో ఉన్నామని మేం ఏమి చెబితే మీరు వినా లనే పోకడతోనే ఉన్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. రాజేశ్వర్‌రెడ్డి సూచనలు చేయడం మాని రాజకీయాలతో చట్టసభలను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సెంటి మెంట్‌తో ఇతరులను రెచ్చగొట్టి ఆత్మహత్య లకు పురిగొల్పడం బిఆర్ఎస్ వాళ్లకు వెన్నతోపెట్టిన విద్య అని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి కొండా సురేఖ.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రసంగం చేస్తున్నంత సేపు వ్యాఖ్యానం చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంలో 13 అంశా లను మేనిఫెస్టోలో పెట్టిన ఇతర 420 అంశాలను గవర్నర్ ప్రసంగంలో స్పృశించకపోవడం దుర దృష్టకరమని, హామిలను 420 ఫీట్ల లోతులో పాతరేయడమేనని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజ్వేర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతిభవన్ గతంలో ప్రజలకు ప్రవేశం లేనట్లు ఇప్పుడే కొత్తగా ప్రజలకు ప్రవేశం కల్పించినట్లు ప్రచారం చేసుకోవడం ఆపాలని ఆయన కోరారు. గత ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో అంగన్‌వాడీలతో భోజనం చేసివారికి సంక్షేమపథకాలు ప్రకటించడానికి ప్రగతి భవన్ వేదిక అయిందని, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు తెలుసు.. దళితులతో సహపంక్తి భోజనం చేసివారి ఆర్థిక అభివృద్ధికి దళితబంధు పథకం ప్రకటించారు. రైతుబంధు, సింగరేణి కార్మికుల బోనస్ కారుణ్య నియమకాలు వంటివి ఇదే ప్రగతిభవన్‌లో కార్మికులతో నేరు సమావేశమై సంక్షేమ పథకాలకు గత సిఎం పురుడు పోశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజాభవన్‌లో వచ్చే ఫిర్యాదులు ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ డాటా ఆపరేటర్లు స్వీకరిస్తున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎవరికైనా పదిలక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారా అని నిలదీశారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు 2500 ఎప్పుడు ఇస్తారని అడిగారు. కాంగ్రెస్ 30 మోసాలు, అరువై అబద్ధాలతో గవర్నర్ ప్రసంగంలో అరచేతిలో వైకుంఠం చూపారని, ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకోకుండా నెలకు పదివేల రూపాయలు చెల్లించాలని, ఆత్మ హత్య చేసుకున్న 21మంది ఆటో డ్రైవర్లకు పదిలక్షల నష్టపరిహారం చెల్లించాలని పల్లారాజేశ్వర్‌రెడ్డి అనడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఆది శ్రీనివాస్, బీర్ల బీరయ్య మహిళ ఉచితబస్సు ప్రయాణానికి మీ పార్టీ వ్యతిరేకమా అనుకూలమా స్పష్టం చేయాలని డిమాండ్ చేయడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య వివాదం మొదలైంది. బీర్ల బీరయ్య ఎమ్మెల్సీ కవితను, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని వ్యక్తిగతంగా నిందించడంతో టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకనంద స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి స్పీకర్‌తో వాదిస్తూ కనపడ్డారు. మాజీ మంత్రు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రశాంతరెడ్డి వివేకానందను వెనక్కి పిలిచి సంయమనం పాటించాలని హితవు చెపుతూ కనిపించారు.

### ఆరు గ్యారంటీలు మినహా

# మిగితావి పట్టించుకోని గవర్నర్ ప్రసంగం

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సిఎం రేవంత్ వలే చురుకుగా లేదు: బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీలు తప్ప తాము ఏమీ పట్టించు కోమనేలా గవర్నర్ ప్రసంగం ఉందని ప్రభు త్వంపై బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగానికి శంకర్ ధన్యావాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సిఎం రేవంత్‌రెడ్డి వలే చురుకుగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఏర్పాటుకు సహక రించిన వారిని గుర్తుంచుకోవాల్సిందే ఆ జాబితాలో సుష్మాస్వరాజ్‌ను మరిచిపోవడం ప్రభుత్వ సంకుచిత ధోరణికి అద్దంపడుతోందని అన్నారు. గవర్నర్ ప్రసంగంలో అనేక అంశాలకు స్పష్టత లేదని ఆయన అన్నారు. బెల్ట్ షాపులు మూసివేస్తామని చెప్పారు.. గవర్నర్ ప్రసంగంలో మద్యం కట్టడికి ఏ చర్యలు తీసుకుంటారో వివరించలేదని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని ఎలా గాడిన పెడుతారని ప్రశ్నించారు. తెలంగాణకు ఉన్న అప్పుల విషయంలోను గత బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాస్తవాలు చెప్పడం లేదన్నారు. కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చిందని ఇందుకు సంతోషమేనని కానీ వెనుకవడిన జిల్లాల్లోనూ ఉపాధి అవకాశాలు పెట్టుబడులు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. జిల్లాల పునర్విభజన వల్ల గందరగోళం నెలకొందని ఉద్యోగం ఉపాధి అకావాలు తగ్గిపోయాయి అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు మాకు పోటీ పార్టీలే మేం కామారెడ్డిలో రెండు పార్టీలను ఓడించాం మాకు బిఆర్ఎస్‌తో సంబంధం లేదు. కాంగ్రెస్‌తో సంబంధంలేదు మాపై బురదజల్లడం మానుకోవాలని పాయల్ శంకర్ అన్నారు.

# ఐదేళ్లలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దా

## గిద్దలూరు ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ విజయం సాధిస్తా : ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి



**మార్కాపురం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఐదేళ్ల పదవీకాలంలో ఆదర్శ నియోజవర్గంగా మార్కాపురాన్ని తీర్చిదిద్దడం జరిగిందని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మార్కాపురం ప్రజలతో తన తండ్రి రాజకీయ ప్రస్తానం సాగిన దశాబ్ద కాలాన్ని నెమరవేసుకొంటూ భావోద్వేగానికి గురైనారు. ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఐదున్నర దశాబ్దాల కాలంలో కెపి కుటుంబానికి ప్రజలు ఎన్నో పదవులు ఇచ్చారన్నారు. తన తండ్రి కెపి కొండారెడ్డి రాజకీయ జీవితం 1972 ప్రారంభమైందని మూడు సార్లు సమితి అధ్యక్షులుగా ,నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి ఓ గొప్ప నేతగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తన మామ ఉడుముల శ్రీనివాసరెడ్డి కంభం నియోజకవర్గ ఎమ్మెల్యే చేసి ప్రజాసేవతో ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వీరిఇరువురి రాజకీయ ప్రయాణంతో లభించిన ఆదరణే తను తొలిసారిగా 2019లో ఎమ్మెల్యేగా విజయం సాధించడదానికి దోహదపడ్డాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయడం జరిగిందని ప్రజలు ఆలోచనలకు తగ్గట్టుగా ఆశయాలకు ఆలోచన అనుగుణంగా పనిచేశానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి అభిమానాన్ని చూరగొన్నామన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు, సాగర్ పైపులైను నిర్మాణం రూ.13 కోట్లతో శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయం ఆధీనీకరణ పనులు ,అంబేద్కర్ బిసి భవన నిర్మాణానికి నిధులు మంజూరు ,మార్కాపురంలో అర్బన్ హెల్త్ సెంటర్ ,కెకెమిట్లలో సిఎల్‌సి సెంటర్ 16 వేలతో మార్కాపురంలో జగనన్న కాలనీ , మూడు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం ,ఈబిజి నేస్తం మరి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలల్లో ముందున్నామన్నారు. ఐదు దశాబ్దాల ప్రజల అనుబంధాన్ని వీడి గిద్దలూరు నియోజకవర్గానికి వెళుతున్నానని ఆదరించిన మార్కాపురం, యర్రగొండపాలెం ప్రజలకు కృతఘ్నుతలు తెలిపారు. రానున్న ఎన్నికలలో గిద్దలూరు నియోజకవర్గం నుండి విజయం సాధించి రెండవసారి అసెంబ్లీలో అడుగుపెట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీక్రిష్ణ,వైస్ ఛైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్,అంజమ్మ శ్రీనివాస్ మారా ౖపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ షంషీర్ ఆలీబేగ్ ,మాజీ ఛైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి మార్కాపురం ,తర్లుపాడు ఎంపీపీలు భూలక్ష్మీ,సుబ్బారెడ్డి అరుణ చెంచిరెడ్డి, మార్కాపురం జడ్పీటీసి నారు బాపనరెడ్డి, పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# మిల్లెట్స్ రీసెర్చ్ వ్యవస్థాపక దినోత్సవంలో గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఐసిఎఆర్ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ వ్యవస్థాపక దినోత్సవం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమక్షంలో జరిగింది. విలువ ఆధారిత ఉత్పత్తులు, చిరు ధాన్యాలను గురించి ఇందులో ప్రదర్శించారు. పోషక ఆహార విలువలు కలిగిన చిరుధాన్యాల వినియోగం పెంచేందుకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లా డుతూ ఐఐఎంఆర్ చారిత్రా త్మక అప్‌గ్రెడేషన్‌పై ప్రస్తా వించారు. వీటికి సంబంధించి మూడు ఈ ప్రచు రణలను విడుదల చేశారు. జొన్న నూడుల్స్, ఐఐఎంఆర్ సిబ్బంది సాధించిన ప్రత్యే క విజయాలకు అవార్డులను అందచేశారు. డాక్టర్ ఎల్ మెహతా చేసిన విశేషసేవలకు తమిళిసై ఈ పుస్కారాన్ని అందుకున్నారు.

# కంగారూలను వణికించిన విండీస్

## ఉత్కంఠపోరులో చివరికి ఆసీస్‌దే గెలుపు



**పెర్త్:** స్వదేశంలో వెస్టిండీస్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోభాగంగా టి20 తొలి మ్యాచ్‌లో కరేబియన్ వీరులు కంగారూలను దడపుట్టించారు. హోబర్ట్ వేదికగా ముగిసిన మొదటి టి20లో ఆసీస్ 213 పరుగుల భారీ స్కోరుచేసినా విజయం కోసం చివరి బంతి వరకూ పోరాడింది. లక్ష్యఛేదనలో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 202 పరుగులుచేసింది. విజయానికి దగ్గరగా వచ్చినా ఆఖరికి 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లోనే డేవిడ్ వార్నర్ 36 బంతుల్లో 70 పరుగులుచేసాడు. ఆదికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఆదినుండే దూకుడుగా ఆడింది. ఇటీవలే టెస్టులు వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి స్వల్పవిరామం తర్వాత తిరిగి అంతర్జాతీయ స్థాయిలో మ్యాచ్ ఆడుతున్న వార్నర్ దంచికొట్టాడు. మరో ఓపెనర్ జోష్ ఇంగ్లిష్ 39 పరుగులుచేసాడు. తొలి వికెట్‌కు 93 పరుగులు జోడించారు. ఇద్దరి తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్ తప్పింది. మార్ష్ 16, మ్యాక్స్‌వెల్ 10, స్టోయినిస్ తొమ్మిది పరుగులతో విఫలం అయ్యారు. చివరిలో టిమ్‌డేవిడ్ 37 , మాథ్యూ వేడ్ 21పరుగులుచేసి ఆసీస్‌కు భారీస్కోరు తెచ్చారు. ఛేదనలో విండీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు బ్రాండన్‌కింగ్ 53, జాన్సన్ ఛార్లెస్ 42లు తొలివికెట్‌కు 8.3 ఓవర్లలోనే 89 పరుగులు జోడించారు. ఆసీస్‌స్పిన్నర్ ఆడమ్‌జంపా, స్టొయినిస్‌లు ఇచ్చిన షాకులతో విండీస్ కోలుకోలేకపోయింది. ఛార్లెస్ వన్‌డౌన్ బ్యాటర్ నికోలస్‌పూరన్ 18 పరుగులకే జంపా బౌల్ చేసాడు. బ్రాండన్‌కింగ్‌ను షైహోప్‌లను స్టొయినిస్ ఔట్‌చేసాడు. కెప్టెన్ రోమన్ పావెల్ 14పరుగులతోపూర్తిగా నిరాశపరిచాడు. ప్రమాదకర ఆండ్రీ రసెల్‌ను ఒకపరుగుతోనే జంపా ఔట్ చేసాడు. చివరలో జేసన్ హోల్డర్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరొరెండు బంతులు ఉంటే హోల్డర్ విండీస్‌కు విజయం తెచ్చేవాడు. ఇరుజట్లమధ్య ఆడిలైడ్ వేదికగా రెండో టి20 ఈనెల 11న జరగాల్సి ఉంది.



## శాఫ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్-బంగ్లాసంయుక్త విజేతలు

**ఢాకా:** శాఫ్ అండర్19 మహిళల ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో తలపడిన భారత్ బంగ్లాదేశ్ జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించాల్సి వచ్చింది. తొలుత నిర్ణీత సమయంలో 1-1తో ఇరుజట్లు నిలవగా మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. అక్కడా 11-11తో సమంగా నిలిచాయి. దీనితో విజేతను నిర్ణయించడంపై నిర్వాహకులు టాస్ వేసారు. ఇందులోభారత్ గెలిచినట్లు తొలుత ప్రకటించారు. దీనిపై బంగ్లాదేశ్ జట్టుతోపాటు అక్కడి అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. కొందరు ఫ్యాన్స్ మైదానంలోకి రాళ్లు మంచినీటి సీసాలను విసిరినట్లు వార్తలు వచ్చాయి. చివరకు ఇరుజట్లను సంయుక్త విజేతగా నిర్వాహకులు ప్రకటించారు. సుమారు రెండు గంటల తర్వాత భారత క్రీడాకారిణులను కట్టుదిట్టమైన భద్రత మధ్య మైదానం వెలుపలికి తెచ్చారు. ఈసంఘటనపై ఎఐఎఫ్ఎఫ్ ప్రధాన కార్యదర్శి సతసునారాయణ్ స్పందించారు. స్థానిక ఫ్యాన్స్ నుంచి ఇలాంటిప్రవర్తన ఊహించలేదని, టాస్‌ద్వారా విజేతను తేల్చిన తర్వాత బంగ్లా ఫ్యాన్స్ మాపై కొన్ని వస్తువులు విసరడం ఎంతో బాధించిందని, అధికారులు కూడా విజ్ఞప్తి చేయడంతో సంయుక్త విజేతలుగా ట్రోఫీని అందుకునేందుకు అంగీకరించామని తెలిపారు. అయితే శాఫ్ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయంపై భారత్‌ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ఒత్తిడికి తలొగ్గి ఎలా నిర్ణయాలుతీసుకుంటారని సోషల్‌మీడియాలో ప్రశ్నలు కురిపిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో జరిగిన మ్యాచ్‌లోభారత్‌జట్టు ఆధిపత్యం చూపించింది.

## అరుదైన రికార్డుసాధించిన డేవిడ్ వార్నర్!



**మెల్‌బోర్న్:** టెస్టు, వన్డే ఫార్మాట్లకు వీడ్కోలుపలికిన ఆస్ట్రేలియా స్టార్‌ప్లేయర్ డేవిడ్ వార్నర్ మరోఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో వందకుపైగా మ్యాచ్‌లు ఆడిన తొలి ఆసీస్‌క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఫీట్‌సాధించిన మూడో ప్లేయర్‌గా నిలిచాడు. ఆసీస్‌పర్యటనలోభాగంగా వెస్టిండీస్ జట్టు ఆతిథ్య జట్టుతో టి20 సిరీస్ ప్రారంభించింది. హోబర్ట్‌న వేదికగా జరిగిన మ్యాచ్ డేవిడ్ వార్నర్‌కు వందో టి20 మ్యాచ్. ఆసీస్ తరుపున 2009లో అరంగేట్రంచేసిన ఈ 37 ఏళ్ల లెఫ్ట్ హ్యాండర్ ఇప్పటివరకు 112 టెస్టులు, 161 వన్డేలు, 100 టి20 మ్యాచ్‌లు ఆడాడు. దీనితో ఈఫీట్‌సాధించిన తొలి ఆసీస్‌ప్లేయర్‌గా నిలిచాడు. ఇలా వందకుపైగా టి20 మ్యాచ్‌లు ఆడిన మూడో ఆసీస్‌ప్లేయర్‌గాకూడా వార్నర్ నిలిచాడు. మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ 103, గ్లెన్‌మాక్స్‌వెల్ 100 మ్యాచ్‌లతో వార్నర్‌కంటేముందున్నారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ చెలరేగిపోయాడు. ఓపెనర్‌గా వచ్చి కేవలం 22 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసాడు. మొత్తంగా 36 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, సిక్సర్‌సాయంతో 70 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఇక రానున్న టి20 ప్రపంచకప్ తర్వాత తాను టి20 ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించాడు. ఈ ఏడాదిజూన్‌లోజరిగే టి20ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కుగుడ్‌బై చెపుతానని చెప్పాడు.

## తన భార్యపై తండ్రి అనిరుధ్ విమర్శలు కొట్టివేసిన జడేజా





**అహ్మదాబాద్:** స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్యపై జడేజా తండ్రి సంచలన ఆరోపణలుచేసాడు. ఆమె వల్లే మా కుటుంబంలో విభేదాలు వచ్చాయని ఆరోపించాడు.జడేజా తండ్రి అనిరుద్‌సింగ్ ఇటీవల ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జడేజా భార్య రివాబాపై తీవ్ర ఆరోపణలుచేసాడు. అయితే స్టార్ జడేజా మాత్రం రివాబాకు మద్దతుగా నిలిచాడు. ఎమ్మెల్యే అయిన భార్య ప్రతిష్టను దెబ్బతీయాలనే తన తండ్రి అసత్య ఆరోపణలు చేసాడని జడేజా అన్నాడు. ఆయన చేసిన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదని మా తండ్రి మాటలను నేను ఖండిస్తున్నానని, ఇదంతా నాభార్య గౌరవం దెబ్బతీసే ప్రయత్నంలో భాగమేనని ఇన్‌స్టాలో జడేజా పోస్టుచేసాడు. జడేజా తండ్రి అనిరుధ్ ఈమధ్య ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ జడేజా నాకొడుకు అయినందుకు నా గుండె మండిపోతోంది. రివాబాను ఆతడు 2016 ఏప్రిల్‌లో పెళ్లిచేసుకున్నాడు. ఆమెను వివాహంచేసుకోడం నాకు అసలు నచ్చలేదు. ఆమె మా ఇంటోలన అడుగుపెట్టినప్పటినుంచి మా కుటుంబంలో విభేదాలువచ్చాయి. రివాబా దృష్టంతా జడేజా డబ్బు మీదనే. పెళ్లి అయిన కొన్నిరోజులకే ఆమె ఆస్థిమొత్తం తనపేరిట రాయాలని మావాడిని ఇబ్బంది పెట్టిందని అనిరుద్ ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలుచేసాడు.

## నాకుమార్తెతో మాట్లాడలేకపోతున్నా -మహ్మద్‌షమీ



**ముంబయి:** తన కుమార్తె ఐరాను కలుసుకోలేక పోతున్నానని పేసర్ మహ్మద్‌షమీ ఆవేదన వ్యక్తంచేసాడు. విభేదాలవల్లకొన్నాళ్లుగా షమీ తన భార్య హసిన్‌జహాన్‌కు దూరంగా ఉంటున్నారు. ఈనేపథ్యంలో కుమార్తెను చూడటానికి మాట్లాడటానికితనను అనుమతించడంలేదని కొన్ని సందర్భాల్లో మాత్రమే మాట్లాడుతున్నానని ఆక్రోశించాడు. మహ్మద్‌షమీ హసిన్‌జహాన్‌కు 2014లో వివాహం కాగా 2015లో ఐరా జన్మించింది. తర్వాత ఇద్దరిమధ్య మనస్పర్థలు రావడంతో వారు విడిపోయారు. ఎవరూ తన కుటుంబాన్ని పిల్లలను కోల్పోవాలనుకోరని, కానీ కొన్ని పరిస్థితులు మనచేతుల్లో ఉండవని, తనను చాలా మిస్ అవుతున్నట్లు షమీ చెప్పాడు. తాను అనుమతిస్తేనే తాను ఐరాతో మాట్లాడగలనని, నా కుమార్తె నాతో మాట్లాడటం అనేది ఆమెపై ఆధారపడిఉందన్నాడు. తానుఆరోగ్యంగా ఉంటూ అన్నింటా విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. హసిన్‌కు నాకుమధ్య జరిగే వివాదం మావరకుమాత్రమే. అక్కడ ఐరా సంతోషంగా ఉంటుందనే భావిస్తున్నట్లు షమీ వెల్లడించాడు.

## అది నిజంకాదు.. డివిలియర్స్ యూటర్న్!

**ముంబయి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్రికెటర్ విరాట్‌కోహ్లీ ఆడటంలేదన్న సంగతి తెలిసిందే. కోహ్లీ రెండో బిడ్డకు తండ్రి కాబోతున్నాడని, అందుకే కుటుంబంతో సమయం గడిపేందుకు కొంత రెస్ట్ తీసుకున్నట్లు సౌతాఫ్రికా మాజీక్రికెటర్ ఎబీ డివిలియర్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనితో కోహ్లీ అందుకే ఇంగ్లండ్‌సిరీస్‌కు రావడంలేదని ఫ్యాన్స్ అంతా భావించారు. అయితే ఇపుడు డివిలియర్స్ ఒక్కసారిగా మాటమార్చాడు. తన స్టేట్‌మెంట్‌పై యూటర్న్ తీసుకున్నాడు. కోహ్లీ విషయంలో ఏంజరుగుతున్నదో తనకు తెలియదన్నాడు. క్రికెట్‌కంటే కుటుంబానికి తొలిప్రాధాన్యం ఉంటుంది.నేను ఇచ్చిన సమాచారం తప్పు ముమ్మాటికీ అది నిజంకాదు.విరాట్ తన ఫ్యామిలీకోసం ఏంచేయాలనుకుంటున్నాడో అదే కరెక్ట్. ఆతడు బాగుండాలనే కోరుతున్నట్లు తెలిపాడు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**ముంబై, ఫిబ్రవరి 9:** గత నెల రోజులుగా బంగారం ధరలు అస్థిరంగా ఉన్నాయి. ఇప్పటి వరకు తగ్గుతూ వచ్చిన బంగారం ధర తాజాగా స్వల్పంగా పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,900గా ఉంది. వెండి కిలో రూ.75 వేలకు చేరింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉండగా, విశాఖపట్నంలలో కూడా రూ.63,160గా ఉంది. కరీంనగర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.63,160గా ఉండగా, ముంబైలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,900లుగా ఉంది. అదే మొత్తంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,050గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,310గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,390గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,710గా ఉంది. ప్రపంచమార్కెట్‌లో కూడా పుత్తడి ధరలు పెరుగుతోన్నాయి. స్పాట్ ఔన్స్ ధర 2032 డాలర్లుగా ఉంది. స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 22.57 డాలర్ల ధర వద్ద



ట్రేడవుతోంది. భారతీయ రూపాయి మారకం విలువ డాలరుతో పోలిస్తే రూ.83.057 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాల స్వచ్ఛత 99.9, 23 క్యారెట్ల 95.8, 22 క్యారెట్ 91.6, 21 క్యారెట్ 87.5, 18 క్యారెట్ 75.0 గ్రాములు అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9శాతం రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలు కలపడం ద్వారా ఆభరణాలు తయారు చేస్తారు.

## ఇపిఎఫ్ఒ వడ్డీరేటు.. ఈ సారి 8 శాతమేనా!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉద్యోగుల భవిష్య నిధి (ఇపిఎఫ్) ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీ రేటుపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 8శాతం వడ్డీ ఇవ్వాలనే ప్రతిపాదనలు వెల్లడైంది. నేటి సిబిటి సమావేశంలో పింఛన్లు, బడ్జెట్ అంచనాలు, ఇతర అంశాలపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. ప్రస్తుతానికి వడ్డీ రేటు అంశం అజెండాలో లేనప్పటికీ, సిబిటి చైర్మన్, కార్మిక శాఖ అనుమతితో దీన్ని చేర్చాలని భావిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును 8శాతంగా ప్రతిపాదించి కేంద్రానికి పంపనున్నట్లు పేర్కొన్నాయి. అయితే అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది తక్కువ కావడం విశేషం. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీని నిర్ణయించగా, 2021-22లో 8.10 శాతం వడ్డీ ఇచ్చారు. సిబిటి ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించిన తర్వాత ఆర్థిక శాఖ దీనిపై తుది నోటిఫికేషన్ ఇస్తుంది. అనంతరం 6 కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో ఈ మొత్తం జమ అవుతుంది. అ సారి 8శాతం రేటు నిర్ణయిస్తే, ఇపిఎఫ్‌పై వడ్డీరేటు నాలుగున్నర దశాబ్దాల కనిష్టానికి పడిపోనుంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం ఇవ్వగా, ఆ తర్వాత కొన్నాళ్ల పాటు క్రమంగా దాన్ని పెంచుతూపోయారు. ఒక దశలో 11యేళ్ల పాటు 12శాతం వడ్డీని చెల్లించారు. ఆ తర్వాత మళ్లీ తగ్గిస్తూ వస్తున్నారు. 20221-23 ఆర్థిక సంవత్సరానికి గానూ స్వల్పంగా పెంచడం విశేషం. ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం జరిగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం




## భారత్ కంపెనీకి విమాన డోర్లు తయారీ కాంట్రాక్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఎయిర్‌బస్‌కు చెందిన ఏ220 విమానాల డోర్లు ఇకపై భారత్‌లోనే తయారవనున్నాయి. ఈ మేరకు దేశీయ సంస్థ డైనమెటిక్ టెక్నాలజీస్‌తో ఒప్పందం జరిగినట్లు యూరప్‌కు చెందిన విమానాల తయారీ దిగ్గజం ఎయిర్‌బస్ ప్రకటించింది. భారతీయ విమానయాన రంగ తయారీ సంస్థకు దక్కిన అతిపెద్ద ఎగుమతి కాంట్రాక్టుల్లో ఇది కూడా ఒకటని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు. విమానాల విడి భాగాలతయారీలో భారత్ కీలకంగా మారుతుందని ఆయన చెప్పారు. రాను న్న రోజుల్లో భారత్ ఎగుమతి చేసే సేవలు, విమాన విడి భాగాల విలువను 1.5 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుతం ఈ మార్కెట్ 750 మిలియన్ డాలర్లుగా ఉందని చెప్పారు. ఈ కాంట్రాక్టులో భాగంగా డైనమెటిక్ టెక్నాలజీస్ ఎయిర్‌బస్ 220 కార్గో, ప్యాసింజర్ విమానాల డోర్లను తయారు చేయనుంది. అందుకు సంబంధించి సర్వీ సింగ్‌ను అందించనుంది. ఒక్కో విమానానికి 8 డోర్లుంటాయి. ఈ డోర్లతో పాటు వాటికి సంబంధించిన అన్ని విడిభాగాలనూ సంస్థ తయారుచేస్తుంది. ఇప్పటికే ఎయిర్‌బస్ కు చెందిన ఏ330, ఏ320 విమానాల ఫ్లాప్ ట్రాక్ బీమ్‌లనూ ఈ సంస్థే తయారు చేస్తుం డడం విశేషం. అలాగే ఏ220 విమానాల్లో కాక్‌పిట్ ఎస్కేప్ హ్యాచ్ డోర్లనూ ఉత్పత్తి చేస్తోంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 167 పాయింట్లు లాభపడి 71,595 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్‌క్యాప్100 0.89శాతం క్షీణించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్100 1.40శాతం దిగువన ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 64పాయింట్లు వృద్ధి చెంది 21,782 వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో ఎస్‌బిఐఎన్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, టైటాన్, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్ సర్వ్ లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. శుక్రవారం నాడు బంగారం ధరలు ఫ్లాట్‌గా ఉన్నాయి. స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,032.70 వద్ద నిలిచింది. వారంలో ఇప్పటి వరకు బులియన్ 0.3శాతం క్షీణించింది. యుఎస్‌లో బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు 2,048.40 వద్ద నిలిచింది. ఇజ్రాయెల్ హమాస్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన తర్వాత మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున చమురు ధరలు శుక్రవారం స్వల్పంగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 6 సెంట్లు లేదా 0.1శాతం పడిపోయి 81.57 డాలర్లకి చేరుకోగా, యుఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 2 సెంట్లు పెరిగి 76.24 డాలర్లకి చేరుకుంది.




## ఎంటరో హెల్త్‌కేర్ ఐపిఒ షురూ

### రూ.1600 కోట్ల సేకరణ లక్ష్యం

**ముంబై, ఫిబ్రవరి 9:** ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)శుక్రవారం ఓపెన్ అయింది. పబ్లిక్ ఇష్యూ బిడ్డర్‌ల కోసం 13 ఫిబ్రవరి 2024 వరకు తెరిచి ఉంటుంది. హెల్త్‌కేర్ ఉత్పత్తుల పంపిణీ సంస్థ ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ఐపిఒ ధర బ్యాండ్‌ను ఒక్కో ఈక్విటీకి రూ.1,195 నుంచి రూ.1,258గా నిర్ణయించింది. ఈ ఇష్యూ ద్వారా 1600 కోట్లను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అందులో రూ.1,000 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా లక్ష్యంగా పెట్టుకుంది. ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభ తేదీకి ముందు ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్లు గ్రే మార్కెట్‌లో ట్రేడ్ చేయడానికి అందుబాటులో ఉన్నాయి. స్టాక్ మార్కెట్ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం శుక్రవారం గ్రే మార్కెట్లో ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్లు రూ.126 ప్రీమియంతో అందుబాటులో ఉన్నాయి. హెల్త్‌కేర్ ఉత్పత్తు ల పంపిణీదారు ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ తన ఐపిఒ ప్రారంభానికి ఒక రోజు ముందు తన యాంకర్ బుక్ ద్వారా రూ.716.4 కోట్లను సమీకరించింది. ఎక్ఛేంజీలకు దాఖలు చేసిన ఫైలింగ్‌లో, ఫరీదా బాద్‌కు చెందిన కంపెనీ 56,94,753 ఈక్విటీ షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరు ధర రూ.1,258 చొప్పున కేటాయించినట్లుతెలిపింది. గ్లోబల్ మార్క్యూ ఇన్వెస్టర్లు స్మాల్‌క్యాప్ వరల్డ్ ఫండ్ ఇంక్, గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, కార్మిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, సిఎల్ఎస్ఎ గ్లోబల్, సొసైటీ జనరల్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ శాక్స్, కోప్తాల్ మారిషన్ ఇన్వెస్ట్‌మెంట్ యాంకర్ బుక్‌లో పాల్గొన్నాయి.




## ఐసిఐసిఐని బ్రేక్‌చేసిన ఎల్ఐసి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఓపెన్ ట్రేడ్‌లో ఐదు శాతం పెరిగింది. ప్రారంభ సమయంలో ఎల్ఐసి షేర్లు క్రితం ముగింపు రూ.1,106తో పోలిస్తే రూ.1,162.25 వద్ద ట్రేడయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యసభలో తన ప్రసంగంలో తన పనితీరును ప్రస్తావించిన కొద్ది రోజులకే బీమా సంస్థ స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. 'ప్రతిపక్షం ఎల్ఐసి గురించి పుకార్లు వ్యాపించింది, కానీ దాని షేర్లు అత్యధిక ధరతో ట్రేడయ్యాయి' అని ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో ప్రధానమంత్రి రాజ్యసభలో అన్నారు. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ ద్వారా ఐసిఐసిఐ బ్యాంకును అధిగమించి ఐదవ అత్యంత విలువైన సంస్థగా అవతరించింది. గత నెలలో బీమా సంస్థ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాని అధిగమించి మార్కెట్ విలువ ద్వారా దేశంలో అత్యంత విలువైన పిఎస్‌యు సంస్థగా అవతరించింది. ఎల్ఐసి స్టాక్ మే 2022లో లిస్ట్ అయింది. ప్రభుత్వం 22.13 కోట్ల షేర్లను లేదా ఎల్ఐసిలో 3.5శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా విక్రయించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఎల్ఐసి నికర లాభం 49శాతం పెరిగి రూ.9,444 కోట్లకు చేరుకుంది. ఎల్ఐసి నికర ప్రీమియం ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 1,11,788 కోట్ల రూపాయల నుంచి రూ.1,17,017 కోట్లకు తగ్గింది. గత డిసెంబర్ త్రైమాసికంలో దాని మొత్తం ఆదాయం రూ.1,96,891 కోట్లతో పోలిస్తే, తాజా డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,12,447 కోట్లకు తగ్గింది.

## ఆన్‌లైన్‌లోనూ ఇక 'ఇ-రూపీ' లావాదేవీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌లైన్‌లోనూ ఇ-రూపీ లావాదేవీలను అందుబాటులోకి తేనున్నట్లు కొన్ని కథనాలద్వారా తెలిసింది. ఇది అందుబాటులోకి వస్తే డిజిటల్ రూపీ వినియోగదారులు ఇంట ర్నెట్ సదుపాయం లేనిచోట కూడా తమ లావాదేవీలు కొనసాగించే అవకాశం ఉంటుంది. ప్రస్తుత సెంట్రల్‌బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) పైలట్ ప్రాజెక్ట్‌లలోనే ఆఫ్‌లైన్ ఇ-రూపీ లావాదేవీలను పరిచయం చేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. 2022 డిసెంబర్‌లో పైలట్ ప్రాజెక్టుగా రిటైల్ సిబిడిసిని ఆర్‌బిఐ ప్రారంభించిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14